





# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు








సంపుటి : 11 సంచిక : 216 పేజీలు :12 సంపాదకులు : గంట్యాడ అప్పారావు ప్రచురణ : ఒంగోలు శనివారం 12 ఏప్రిల్ 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE : 216 PAGES :12 EDITOR : GANTYADA APPARAO PUBLISHED :ONGOLE SAT 12 APRIL 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Ongole, Kakinada, Visakhapatnam, Circulated by Srikakulam, Vizianagaram, Eluru, Vijayawada, Guntur, Nelluru, Chittur, YSR Kadapa, Kurnool, Anantapur




## వచ్చే వారం నుంచి రూపాయి ఖర్చు లేకుండా పట్టా రిజిస్ట్రేషన్

- మంగళగిరిలో మన ఇల్లు-మన లోకేశ్ కార్యక్రమం
- ఇంటి పట్టాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న నారా లోకేశ్
- ఇచ్చిన మాట నిలబెట్టుకున్నానని వెల్లడి

పెన్ పవర్ డెస్క్:వచ్చే వారం నుంచి రూపాయి ఖర్చు లేకుండా ఇంటి పట్టాలను రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని, రెండేళ్లలో ఇంటి పట్టా అమ్ముకునే హక్కు కూడా వస్తుందని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. మన ఇల్లు-మన లోకేశ్ కార్యక్రమంలో భాగంగా నాలుగో రోజు మధ్యాహ్నం మంగళగిరి డాన్ బాస్కో స్కూల్ వద్ద ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన సభలో తాడేపల్లి మహానాడు ప్రాంతానికి చెందిన 430 మంది పేదలకు శాశ్వత ఇంటి పట్టాలు అందజేశారు. నేడు మొత్తం 1030 పేద కుటుంబాలకు శాశ్వత ఇంటి పట్టాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్ మాట్లాడారు.

**గతంలో ఇంటి పట్టాల కోసం చెప్పులరిగేలా తిరిగినా పట్టించుకోలేదు**

దశాబ్దాల కల అయిన శాశ్వత ఇంటి పట్టాలు అందించాలని ఇక్కడి ప్రజలు కోరారు. ఏడాదిలోగా బట్టలు పెట్టి మొదటి దశ ఇంటి పట్టాలు ఇస్తానని చెప్పా. 11 నెలల్లో హామీని నిలబెట్టుకునేందుకే మీ ముందుకు వచ్చా. గతంలో ఇంటి పట్టాల కోసం చెప్పులరిగేలా తిరిగారు. జిరాక్స్ లకు, అర్జీలకే వేలరూపాయలు ఖర్చు చేశారు. కానీ ఎవరూ పట్టించుకోలేదు. కూటమి ప్రభుత్వంలో యుద్ధప్రాతిపదికన కొలతలు తీశాం. ఆ వివరాలన్నీ వచ్చిన వెంటనే కేబినెట్ లో చర్చించి పాలసీ తీసుకువచ్చాం.

వివరాలు 2లో..





# అంగరంగ వైభవంగా స్వామివారి తెప్పోత్సవం

- గౌతమి గోదావరి నదిపై శ్రీవారు తెప్పోత్సవం
- స్వామివారి నదిపై విహరిస్తుంటే సూచిన కన్నులు చల్లనా చూడని కనులు దండగా

ఆత్రేయపురం పెన్ పవర్ ఏప్రియల్ 11: కోనసీమ తిరుమల వాడపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ భూ సమేత శ్రీవేంకటేశ్వర స్వామి వారి కళ్యాణోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుచున్నవి శుక్రవారంస్వామి వారి మేలుకొలుపుసేవ, అలంకరణోత్సవం, సుప్రభాత సేవ ఆలయ అర్చకులు అత్యంత వైభవంగా నిర్వహించారు. గౌతమీ నదీ తీరాన నుంచి తీర్థపు బిందె తీసుకొని వచ్చుట, స్వామి వారికి నిత్యార్చన,జరిపించారు. ఆలయ అర్చకులు ఖండవల్లి రాజేశ్వర వరప్రసాదాచార్యులు ఆధ్వర్యంలో అర్చకులు బృందం నిత్య హెూమములు, దిగ్ దేవతా బలిహారణ, ద్రవిడ వేదపారాయణ, నీరాజన మంత్రపుష్పములతో స్వామివారి పూజా కార్యక్రమం నిర్వహించారు.

వివరాలు 2లో..

## నితీశ్ మరికొన్ని రోజులు మాత్రమే సీఎంగా ఉంటారు

- సీఎం నితీశ్ కుమార్ భవితవ్యంపై ప్రశాంత్ కిశోర్ కీలక వ్యాఖ్యలు
- నితీశ్ ను బీజేపీ మరోసారి సీఎంగా అంగీకరించబోదని వ్యాఖ్య
- ఇండియా కూటమి తరపున గెలిచినా సీఎం కారన్న పీకే




పెన్ పవర్ డెస్క్:బీహార్ సీఎం నితీశ్ కుమార్ గురించి ప్రముఖ రాజకీయ వ్యూహకర్త, జన్ సూరజ్ పార్టీ అధినేత ప్రశాంత్ కిశోర్ కీలక వ్యాఖ్యలు చేశారు. నితీశ్ కుమార్ చివరి రాజకీయ ఇన్నింగ్స్ లో ఉన్నారని చెప్పారు. ఆయన మరికొన్ని రోజులు

వివరాలు 2లో..

## ముదురుతున్న వాణిజ్య యుద్ధం... అమెరికాపై 125 శాతం సుంకాలు విధించిన చైనా

- చైనాపై 145 శాతం సుంకాలు విధించిన అమెరికా
- యూఎస్ పై సుంకాలను 84 శాతం నుంచి 125 శాతానికి పెంచిన చైనా
- ట్రంప్ సుంకాలు ఏకపక్షంగా ఉన్నాయన్న జిన్ పింగ్

పెన్ పవర్ డెస్క్:అమెరికా-చైనా మధ్య వాణిజ్య యుద్ధం తీవ్రతరమవుతోంది. చైనాపై అమెరికా 145 శాతం సుంకాలను విధించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో చైనా కూడా అదే స్థాయిలో ప్రతిస్పందిస్తూ అమెరికాపై సుంకాలను పెంచింది. యూఎస్ పై సుంకాలను 84 శాతం నుంచి 125 శాతానికి

వివరాలు 2లో..



## ఈ సైకోగాళ్లను నడిరోడ్డుపై ఉరితీసిన తప్పులేదు

- వదిన భారతి రెడ్డిపై కిరణ్ చేసిన వ్యాఖ్యల పట్ల షర్మిల ఏమన్నారంటే...!
- వైఎస్ భారతిపై ఐ-టీడీపీ కార్యకర్త కిరణ్ అనుచిత వ్యాఖ్యలు
- ఇలాంటి సైకో గాళ్లను నడిరోడ్డుపై ఉరితీయాలన్న షర్మిల
- ఇటువంటి నీచపు వ్యాఖ్యలు తీవ్రవాదంతో సమానం అని ఆగ్రహం

వివరాలు 2లో..



## ఒంటిమిట్ట సీతారామలక్ష్మణులకు బంగారు కిరీటాలు బహూకరించిన పెన్నా సిమెంట్స్ అధినేత

- ఒంటిమిట్ట రామాలయానికి విలువైన కానుకలు
- కుటుంబ సమేతంగా ఆలయానికి విచ్చేసిన పెన్నా ప్రతాపరెడ్డి
- స్వర్ణ కిరీటాల విలువరూ.6.60 కోట్లు



## నేడు ఏపీ ఇంటర్ ఫలితాలు విడుదల

- వెల్లడించిన విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్
- ఉయదం 11 గంటలకు ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాలు విడుదల
- ఈ ఏడాది పరీక్షలకు ఇంటర్ ఫస్టియర్, సెకండ్ ఇయర్ కలిపి 10 లక్షలకుపైగా విద్యార్థులు హాజరు

వివరాలు 2లో..



## "భారతీయులకు ఇలా జరగాల్సిందే"

### 26/11 దాడుల తర్వాత హెడ్లీతో చెప్పిన రాణా



- తహవ్వుర్ రాణా భారతదేశానికి అప్పగింత
- 2008 ముంబై దాడుల్లో రాణా పాత్రపై విచారణ
- డేవిడ్ హెడ్లీతో కలిసి కుట్ర పన్నినట్లు ఆరోపణలు
- ఎన్ఐఏ కస్టడీకి రాణా, కొనసాగనున్న విచారణ

పెన్ పవర్ డెస్క్:2008 ముంబై దాడుల సూత్రధారుల్లో ఒకడైన తహవ్వుర్ హుస్సేన్ రాణా (64)ను అమెరికా నుంచి భారత్ కు అప్పగించారు. పాకిస్థాన్ మూలాలున్న కెనడా దేశస్థుడైన రాణా, ముంబై దాడుల్లో 166 మంది మృతికి కారణమైన కుట్రలో పాలుపంచుకున్నాడని ఆరోపణలు ఎదుర్కొంటున్నాడు. దాదాపు రెండు దశాబ్దాలపాటు

వివరాలు 2లో..

## ఏడాది తర్వాత రెడ్ బుక్ మడిచి ఎక్కడ పెట్టుకుంటారు?

- సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు సీఐడీ విచారణకు హాజరయ్యానన్న జోగి రమేశ్
- చంద్రబాబు సీటు కోసం సొంత పుత్రుడు, దత్త పుత్రుడు పోటీ పడుతున్నారని ఎద్దేవా
- అక్రమ కేసులతో తనను భయపెట్టలేరని వ్యాఖ్య

పెన్ పవర్ డెస్క్:తనపై అక్రమ కేసులు పెట్టి ఏదో సాధించాలనుకుంటున్నారని మాజీ మంత్రి, వైసీపీ నేత జోగి రమేశ్ విమర్శించారు. ప్రజాస్వామ్యంలో నిరసన వ్యక్తం చేసే హక్కు కూడా తమకు లేదా? అని ప్రశ్నించారు. చంద్రబాబు ఇంటిపై దాడి చేసిన కేసులో సీఐడీ విచారణకు జోగి రమేశ్ ఈరోజు హాజరయ్యారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు సీఐడీ విచారణకు హాజరయ్యానని చెప్పారు.

వివరాలు 2లో..



## బీహార్‌లో అకాల వర్షాల బీభత్సం.. 80 మంది మృతి!

- బీహార్ రాష్ట్రాన్ని అతలాకుతలం చేస్తున్న అకాల వర్షాలు
- మృతుల సంఖ్యపై మంత్రి విజయ్ కుమార్ ప్రకటన
- మృతుల కుటుంబాలకు రూ. 4 లక్షల చొప్పున పరిహారం




పెన్ పవర్ డెస్క్:అకాల వర్షాలు బీహార్ రాష్ట్రాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. ఇప్పటివరకు 80 మంది మృతిచెందినట్లు ఆ రాష్ట్ర మంత్రి విజయ్ కుమార్ మండల్ శుక్రవారం తెలిపారు. అకస్మాత్తుగా వచ్చిన భారీ వర్షాలు, పిడుగుల వల్ల భారీగా ప్రాణనష్టం జరిగిందని చెప్పారు. అలాగే పంటలకు కూడా అపార నష్టం కలిగిందన్నారు. ప్రభుత్వం సహాయక చర్యలు చేపట్టిందని, బాధితులను అన్ని విధాలుగా

వివరాలు 2లో..

## తమిళనాడులో బీజేపీ-అన్నాడీఎంకే పొత్తు

### ప్రకటించిన అమిత్ షా

- అసెంబ్లీ ఎన్నికల్లో కలిసి పోటీ చేస్తామని వెల్లడి
- పళనిస్వామి సారథ్యంలో ఎన్నికలకు వెళతామన్న అమిత్ షా
- పొత్తు కోసం ఎలాంటి షరతులు, డిమాండ్లు పెట్టలేదని స్పష్టీకరణ



పెన్ పవర్ డెస్క్:తమిళనాడులో అన్నాడీఎంకే, బీజేపీ పొత్తు ఖరారు అయింది. వచ్చే ఏడాది జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఈ రెండు పార్టీలు కలిసి పోటీ చేయనున్నాయి. ఈ మేరకు కేంద్ర మంత్రి అమిత్ షా అధికారిక ప్రకటన చేశారు. పళనిస్వామి నాయకత్వంలోనే అన్నాడీఎంకే ఎన్నికలకు వెళుతుందని ఆయన స్పష్టం చేశారు. అన్నాడీఎంకే అధినేత పళనిస్వామి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు అన్నామలైతో కలిసి చెన్నైలో అమిత్ షా విలేకరుల

వివరాలు 2లో..

ఎడిటర్ వ్యూ

# ఆ ముగ్గురి మౌనం... దేనికి సమాధానం

ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా వైసీపీలో ఆ ముగ్గురు అన్నీ తామే అన్నట్లు వ్యవహరించారు. దశాబ్దాల రాజకీయ అనుభవం ఉన్న ఆ ముగ్గురు సీనియర్లు పార్టీ అధికారంలో ఉన్నంత కాలం గట్టిగానే చక్రం తిప్పారు. రాజకీయాల్లో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్న ఆ దిగ్గజాలు గత ఎన్నికల్లో ఓటమి తర్వాత ఇంటి గడప దాటకపోతుండటం చర్చనీయాంశంగా మారింది. సడన్‌గా ధర్మాన సోదరులు, తమ్మినేని సీతారాంకి అంత రాజకీయ వైరాగ్యం ఎందుకొచ్చింది?.ఎన్నికలు వస్తుంటాయి.. పోతుంటాయి. పార్టీలు గెలుస్తాయి, ఓడిపోతాయి. ఒకప్పుడు పరాజయం పాలైన పార్టీల నేతలు పవర్‌లోకి రావడానికి పట్టుదలతో పావులు కదిపేవారు. కానీ ప్రస్తుతం రాజకీయాలు బాగా మారిపోయాయి. రాజకీయనాయకులు అధికారంలో ఉంటే ఒకలాగా.. లేకపోతే మరోలాగా వ్యవహారిస్తున్నారు . అధికారంలో ఉన్నప్పుడు అన్నిభోగాలు అనుభవించిన నాయకులు అధికారం లేకపోయేసరికి ప్రజలకు, పార్టీ శ్రేణులకు ముఖం చాటేసి తిరుగుతున్నారు. శ్రీకాకుళం జిల్లాలో వైసీపీ నేతల పరిస్థితి అదే విధంగా తయారైంది.2019 ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలోని పది నియోజకవర్గాలలో తొమ్మిది నియోజకవర్గాలను వైసీపీ కైవసం చేసుకుంది. అధికారం చెలాయించిన వైసీపీలో ఎక్కడ చూసినా అన్నీ తామే అనేలా వ్యవహరించిన సిక్కోలు జిల్లా బడా నేతలు .. మొన్నటి ఎన్నికలో ఓడిపోయేసరికి ఒక్కసారిగా.. పిన్‌డ్రాప్ సైలెన్స్ మెయిన్‌టెయిన్ చేస్తున్నారు. వైసీపీ అధ్యక్షుడు జగన్ ముఖ్యమంత్రి హోదాలో జిల్లా పర్యటనకు వచ్చినప్పుడు నియోజకవర్గంతో తేడా లేకుండా ఆ బడా నేతలే అయనకి కుడి పక్క.. ఎడమ పక్క దర్శనమిచ్చేవారు. 2024 ఎన్నికల్లో కూటమి ప్రభంజనంలో వైసీపీ ఉమ్మడి శ్రీకాకుళం జిల్లాలో తుడిచి పెట్టుకుపోయింది.అప్పటి దాకా రాజసం వెలగబెట్టిన మాజీ మంత్రులు ధర్మాన ప్రసాదరావు, ధర్మాన కృష్ణదాస్, సిదిరి అప్పలరాజులతో పాటు అప్పట్లో స్పీకర్‌గా పనిచేసిన తమ్మినేని సీతారాంలు ఒక్కాసారిగా సైలెంట్ అయిపోయారు. అసలు రాజకీయాల్లో ఉన్నారా? లేదా ? అన్నట్లు వ్యవహరిస్తున్నారు. దాంతో బలం అనుకున్నవారే బలహీనులుగా మారార%శీ%టూ సొంత పార్టీ వారే పెదవి విరుస్తున్నారు. ఆశలు పెట్టుకున్న నేతలే పార్టీకి భారంగా మారుతున్నారని విమర్శలు గుప్పిస్తున్నారు. పార్టీ కోసం వారు పనిచేయరు ..ఇంకెవరినీ పనిచేయనీయడం లేదని తెగ ఫీల్ అయిపోతున్నారు.నాడు వైసిపి అధికారంలో ఉండగా పదవులు అనుభవించిన నేతలే , నేడు పార్టీ కష్టకాలంలో దూరంగా ఉండటం తీవ్ర విమర్శల పాలవుతోంది. శ్రీకాకుళం జిల్లా రాజకీయాలలో ఉద్దండులుగా పేరున్న ధర్మాన సోదరులు , తమ్మినేని సీతారాం.. ఈ ముగ్గురు వైసిపికి బలం. సామాజికంగా , ఆర్థికంగా బలమైన పునాదులు ఉన్న నేతలు. ఎన్నో దశాబ్దాలుగా రాజకీయాలు నెరుపుతూ వస్తున్నారు. ఎన్నో ఆటుపోట్లు చవి చూసారు. ఐతే 2024 సార్వత్రిక ఎన్నికల తరువాత మాత్రం ఈ ముగ్గురు నేతలు వైసీపీని పట్టించుకోవడమే మానేశారంట.మరీ ముఖ్యంగా మాజీ మంత్రి ధర్మాన ప్రసాధరావు అసలు రాజకీయాలకే దూరంగా ఉంటున్నారు. కనీసం పార్టీ లీడర్స్‌కు కూడా అందుబాటులో ఉండటం లేదంట . ధర్మాన ప్రసాధరావు తిరిగి పొలిటికల్ గా యాక్టివ్ అవుతారో లేదో కూడా తెలియదు అంటున్నారు ఆయన అనుచరులు . తన మనసులో ఏం ఉందో బయటకు చెప్పడం లేదంట ధర్మాన ప్రసాదరావు. గత ప్రభుత్వంలో కీలక రెవెన్యూ శాఖ ను నిర్వహించారు. ఎన్నికల సమయంలో నిర్వేదంతో మాటాడిన ధర్మాన , రాజకీయాలలో కొనసాగాలని లేదని వైరాగ్యం ప్రదర్శించారు. దానికి తగ్గట్లే కూటమి ప్రభుత్వం వచ్చాక పల్లెత్తు మాటాడటం లేదు.మరో వైపు మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం సైతం పొలిటికల్ మీటింగ్స్ కు , కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. కోద్ది రోజుల క్రింతం మీడియా ముందుకు వచ్చిన తమ్మినేని కుటుంబంలో ఆరోగ్యపరమైన ఇష్యూల కారణంగా దూరంగా ఉంటున్నానని తెలిపారు. దీంతో కొంత క్లారిటీ ఇచ్చినట్లు అయినా , ఆయన ప్రాతినిధ్యం వహించిన ఆమదాలవలస నియెజకవర్గం వైసపీ ఇంచార్జ్ పదవి చింతాడ రవికుమార్ కు కట్టబెట్టడంతో తమ్మినేని అధిష్టానం పెద్దలపై కినుక వహించారన్న గుసగుసలు వినిపిస్తున్నాయి.మరో కీలకనేత వైసిపి ఆవిర్భావం నుంచీ పార్టీలో ఉంటూ అధినేత జగన్ కు నమ్మిన బంటుగా పేరుపడ్డ ధర్మాన కృష్ణదాస్ . వైసీపీ అధికారంలో ఉండగా డిప్యూటి సిఎంగా బాధ్యతలు నిర్వర్తించారు. ప్రస్తుతం ఆయన్ని జగన్ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా ప్రకటించారు. అయితే వైసిపి అధినాయకత్వం పిలుపునిచ్చే కార్యక్రమాలను ఏదో చేసాం అంటే చేసాం అన్నట్లు ధర్మాన కృష్ణదాస తూతూ మంత్రంగా కానిచ్చేస్తున్నారంట. జిల్లా కేంద్రంలో పార్టీకి కనీసం నిలువ నీడలేదంట. గతంలో రెండు మూడు చోట్ల ఆఫీసులు నిర్వహించిన వైసిపికి ఇప్పుడు శ్రీకాకుళంలో కార్యాలయమే లేకుండా పోయింది.కూటమి ప్రభుత్వం ఏర్పాడ్డాక వైసీపీ మార్క్ కార్యక్రమం ఒక్కటంటే ఒక్కటి కూడ నిర్వహించలేదంట జిల్లాలో . వైసిసి కార్యకర్తలపై దాడులు జరుగుతున్నా పట్టించుకునే నాధుడు లేడంటూ ఆవేదన చెందుతున్నారు ద్వితీయ శ్రేణి నేతలు. ధర్మాన కృష్ణదాస్ పార్టీకి లాయల్ అంటూ మాటాడటం మినహా , పార్టీ బలోపేతానికి చేసింది శూన్యం అంటున్నారు సొంతపార్టీ నేతలు. ఇలా ఈ ముగ్గురు కీలక నేతలు గడప దాటకపోవడంతో క్యాడర్ నిరుత్సాహానికి గురౌతున్నారటఅధికారంలో ఉన్నప్పుడు అంతా తామే అన్నట్లు వ్యవహరించిన ఈ సీనియర్ నేతలు , నేడు పార్టీ ఇబ్బందులలో ఉండగా సైలెంట్ మోడ్‌లోకి వెళ్లడం ఏంటని కార్యకర్తలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. వయోభారం, ఆరోగ్య సమస్యలతో రాజకీయాలు వద్దనుకుంటే రిటైర్‌మెంట్ ప్రకటించాలని.. అప్పుడు పార్టీకి కొత్త నాయకత్వం దొరుకుతుందని క్యాడర్ అభిప్రాయపడుతోంది. అంతే కాని ఏదీ చెప్పకుండా, సైలెంట్‌గా ఉండిపోతే తమ పరిస్థితి ఏంటని కార్యకర్తలు మండిపడుతున్నారు.

# అంగరంగ వైభవంగా స్వామివారి తెప్పోత్సవం

- మొదటి పేజీ తరువాయి

అనంతరం స్వామివారి కల్యాణ మహోత్సవం తొలగించడానికి వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేస్తారు. సాయంత్రం ప్రధాన హోమములు, దిగ్ దేవతా బలిహారణ, నీరాజన మంత్రపుష్పములు, తీర్థ ప్రసాదాలు భక్తులకు అందించారు. గౌతమీ గోదావరి నదీ పై స్వామి వారి తెప్పోత్సవ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. శ్రీదేవి భూదేవి శ్రీ చందన వెంకటేశ్వర స్వామి గౌతమి గోదావరి నదిపై విహరిస్తూ భక్తులను ఆశీర్వచనాలు అందించారు. స్వామి వారి తెప్పోత్సవంలో కొత్తపేట ఆర్డీవో శ్రీకర్ దంపతులు, ఆత్రేయపురం మండల టిడిపి అధ్యక్షులు ముదునూరి వెంకటరాజు ( గబ్బర్ సింగ్) వాడపల్లి దేవస్థానం మాజీ చైర్మన్ కరుటూరి నరసింహారావు దంపతులు దివ్య హారతి సమర్పించారు.స్వామివారి తెప్పోత్సవాని తిలకించడానికి వచ్చిన భక్తులు భక్తితో స్వామివారి తెప్పోత్సవానికి వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు ఏర్పాటు చేసినట్లు ఆలయ ఉపకమిషనర్ నల్ల సూర్యచక్రధర రావు, తెలిపారు. ఆత్రేయపురం ఎస్సై ఎస్. రాము తన సిబ్బందితో ఆలయ పరిసర ప్రాంతాలలో రక్షణ వలయం ఏర్పాటు చేశారు.



# నేడు ఏపీ ఇంటర్ ఫలితాలు విడుదల

పెన్ పవర్ డెస్క్:ఏపీ ఇంటర్మీడియట్ ఫలితాలు శనివారం నాడు (ఏప్రిల్ 12న) విడుదల చేస్తున్నట్లు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు. ఉయదం 11 గంటలకు ఫలితాలను విడుదల చేస్తున్నట్లు తెలిపారు. ఒకేసారి ఫస్టియర్, సెకండ్ ఇయర్ ఫలితాలు రిలీజ్ చేస్తామన్నారు. ఫలితాల కోసం ప్రభుత్వ అధికారిక వెబ్‌సైట్ https://resultsbie.ap.gov.inతో పాటు మన మిత్ర నంబర్ 9552300009కు హాయ్ అని సందేశం పంపి తెలుసుకోవచ్చని
మంత్రి అన్నారు. కాగా, ఈ ఏడాది ప్రథమ, ద్వితీయ సంవత్సరం కలిపి దాదాపు 10 లక్షలకుపైగా విద్యార్థులు పరీక్షలకు హాజరైన విషయం తెలిసిందే. వీరంతా ఎప్పుడెప్పుడాని ఫలితాల కోసం ఎదురు చూస్తున్నారు.

# “భారతీయులకు ఇలా జరగాల్సిందే”

- మొదటి పేజీ తరువాయి

సాగిన న్యాయ పోరాటం తర్వాత రాణా భారత్‌కు రావడం ప్రాధాన్యత సంతరించుకుంది.పాకిస్తాన్ ఆర్మీలో వైద్య అధికారిగా పనిచేసిన రాణా, ఆ తర్వాత ఇమ్మిగ్రేషన్ కన్సల్టెంట్‌గా మారాడు. బాల్య స్నేహితుడు డేవిడ్ కోల్‌మన్ హెడ్లీకి సహాయం చేయడం ద్వారా ముంబై దాడులకు రాణా సహకరించాడని ఆరోపణలు ఉన్నాయి. దాడుల అనంతరం, రాణా “ భారతీయులు దీనికి అర్హులే... వారికి ఇలా జరగాల్సిందే” అని హెడ్లీతో చెప్పాడని, అంతేకాకుండా దాడిలో మరణించిన లష్కరే తోయిబా ఉగ్రవాదులను పాకిస్తాన్ అత్యున్నత సైనిక పురస్కారమైన నిషాన్-ఏ-హైదర్‌తో సత్కరించాలని రాణా కొనియాడాడని యూఎస్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ జస్టిస్ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ సంభాషణలు రాణా-హెడ్లీ మధ్య జరిగినట్లు గుర్తించారు.
నిందితుడు డేవిడ్ హెడ్లీకి రాణా సహకరించాడని అభియోగాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో రాణా అప్పగింత... 26/11 బాధితులకు న్యాయం చేకూర్చే దిశగా ఒక ముందడుగు అని పలువురు అభిప్రాయపడుతున్నారు. రాణా గురువారం నాడు ప్రత్యేక విమానంలో ఢిల్లీకి చేరుకున్నాడు. నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ (ఎన్ఐఏ), యూఎస్ మార్షల్స్ సర్వీస్ అధికారులు అతన్ని లాస్ ఏంజిల్స్ నుంచి ఢిల్లీకి తీసుకువచ్చారు. రాణా రాకతో, ఎన్ఐఏ అధికారులు అతన్ని అరెస్టు చేసి ప్రత్యేక కోర్టులో హాజరుపరిచారు.
విచారణ కోసం రాణాను 18 రోజుల కస్టడీకి కోర్టు అనుమతించింది.లష్కరే తోయిబా, హర్కత్-ఉల్-జిహాదీ ఇస్లామీ (హుజీ) ఉగ్రవాద సంస్థలతో రాణా కుమ్మక్కై ముంబైలో దాడులకు పాల్పడ్డాడని ఆరోపణలు ఉన్నాయి. ఈ దాడుల్లో 166 మంది మరణించగా, 238 మందికి పైగా గాయపడ్డారు. లష్కరే, హుజీ సంస్థలను భారత ప్రభుత్వం ఉగ్రవాద సంస్థలుగా ప్రకటించింది.తహవ్వుర్ అప్పగింతపై హోం మంత్రి అమిత్ షా స్పందిస్తూ ఇది 26/11 దాడుల బాధితులకు న్యాయం చేకూర్చే దిశగా ఒక పెద్ద ముందడుగు అని అభివర్ణించారు. భారతదేశానికి ఇజ్రాయెల్ మాజీ రాయబారి మార్క్ సోఫర్ భారత ప్రభుత్వం చేసిన ప్రయత్నాలను ప్రశంసించారు. రాణా విచారణలో ముంబై దాడుల వెనుక ఉన్న కుట్రలను వెలికితీయవచ్చని, ఇంకా ఎవరెవరికి సంబంధం ఉందో తెలుసుకోవచ్చని ఎన్ఐఏ భావిస్తోంది.

# బీహార్‌లో అకాల వర్షాల బీభత్సం.. 80 మంది మృతి!

- మొదటి పేజీ తరువాయి

ఆదుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. మృతుల కుటుంబాలకు రూ. 4 లక్షల చొప్పున పరిహారం అందిస్తున్నామని తెలిపారు. సీఎం నితీశ్ కుమార్ కూడా భారీ వర్షాల కారణంగా ప్రాణాలు కోల్పోయిన కుటుంబాల పట్ల విచారం వ్యక్తం చేశారు. అటు రాష్ట్రీయ జనతాదళ్ నాయకుడు, ప్రతిపక్షనేత తేజస్వి యాదవ్ రాష్ట్రంలో అకాల వర్షాలు సృష్టిస్తున్న బీభత్సంపై ‘ఎక్స్’ (ట్విట్టర్) వేదికగా స్పందించారు. ప్రాణాలు కోల్పోయిన వారికి సంతాపం తెలిపారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం సరైన పరిహారం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. భారీ మొత్తంలో ప్రాణ, ఆస్తి నష్టం జరగడం తీవ్రంగా బాధించిందని తేజస్వి యాదవ్ పేర్కొన్నారు. ఆకస్మిక వర్షాల
కారణంగా గోదుమ రైతులు తీవ్రంగా నష్టపోయారని, గోదాములలో దాచిన పంట కూడా నాశనమైందన్నారు. బాధిత రైతులకు ప్రభుత్వం తగిన పరిహారం ఇవ్వాలని, వారిని అన్ని విధాల ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

# ఏడాది తర్వాత రెడ్ బుక్ మడిచి ఎక్కడ పెట్టుకుంటారు?

- మొదటి పేజీ తరువాయి

ప్రస్తుత అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు గతంలో తమ పార్టీ అధ్యక్షుడు జగన్ ను ఉద్దేశించి సభ్య సమాజం తలదించుకునేలా వ్యాఖ్యానించారని... ఆ వ్యాఖ్యలను వ్యతిరేకిస్తూ చంద్రబాబు ఇంటి వద్దకు వెళ్లి నిరసన చేపట్టామని... అప్పుడు తనపైనే టీడీపీ శ్రేణులు దాడి చేశాయని, తన కార్లను ధ్వంసం చేశారని తెలిపారు. అక్రమ కేసులతో తనను భయపెట్టలేరని అన్నారు. సీఐడీ అధికారులు ఎప్పుడు విచారణకు రమ్మన్నా హాజరవుతానని చెప్పారు.
ఎన్నాళ్లు రెడ్ బుక్ పట్టుకుని తిరుగుతారని జోగి ప్రశ్నించారు. ఏడాది తర్వాత రెడ్ బుక్ మడిచి ఎక్కడ పెట్టుకుంటారని అన్నారు. ఎల్లకాలం మీరే అధికారంలో ఉండరనే విషయం గుర్తు పెట్టుకోవాలని చెప్పారు. మంచి పాలన ఇస్తే ప్రజలు జై కొడతారని అన్నారు. ఇటీవల ఒక సర్వే వచ్చిందని... ఇప్పటికిప్పుడు ఎన్నికలు నిర్వహిస్తే కూటమిలోని 75 మందికి డిపాజిట్లు గల్లంతవుతాయని చెప్పారు. కడుపునిండా అన్నం పెట్టిన జగనన్నను వదిలి... పలావు పెడతానని చెప్పిన చంద్రబాబును నమ్మి ఓటేశామని 70 శాతం మంది ప్రజలు బాధపడుతున్నారని అన్నారు. చంద్రబాబు కుర్చీ కోసం సొంత పుత్రుడు, దత్త పుత్రుడు పోటీ పడుతున్నారని చెప్పారు.

# చేబ్రోలు కిరణ్ ను నారా లోకేశ్ పోషిస్తున్నారు

పెన్ పవర్ డెస్క్:మాజీ ముఖ్యమంత్రి జగన్ భార్య భారతిపై దారుణ వ్యాఖ్యలు చేసిన ఐటీడీపీ కార్యకర్త చేబ్రోలు కిరణ్ ను మంత్రి నారా లోకేశ్ పోషిస్తున్నారని మాజీ మంత్రి, వైసీపీ నేత అంబటి రాంబాబు అన్నారు. వైసీపీ నేతలపై సుదీర్ఘ కాలంగా కిరణ్ అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నా ఎందుకు అరెస్ట్ చేయలేదని ప్రశ్నించారు. పోలీసుల అదుపులో ఉన్న మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ ను కలిసేందుకు నల్లపాడు పీఎస్ కు అంబటి వచ్చారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.మాధవ్ ను గత రాత్రి పోలీసులు ఎలా ట్రీట్ చేశారో తెలుసుకునేందుకు వచ్చానని అంబటి తెలిపారు. నల్లపాడు పీఎస్ నుంచి నగరపాలెం పీఎస్ కు మాధవ్ ను తరలిస్తామని పోలీసులు చెప్పారని వెల్లడించారు. కోర్టు ముందు ప్రవేశపెట్టే సమయంలో ఆయనను కలిసేందుకు అవకాశం కల్పిస్తామని చెప్పారని తెలిపారు.

# ముదురుతున్న వాణిజ్య యుద్ధం... అమెరికాపై 125 శాతం సుంకాలు విధించిన చైనా

- మొదటి పేజీ తరువాయి

పెంచుతున్నట్టు చైనా ఆర్థిక మంత్రిత్వ శాఖ ప్రకటించింది. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసింది. తమ ప్రయోజనాలను అమెరికా అణచివేస్తుంటే... తాము చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించింది. తాము కూడా చివరి వరకు పోరాడతామని తెలిపింది. మరోవైపు చైనా అధ్యక్షుడు జిన్ పింగ్ మాట్లాడుతూ... అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సుంకాలు ఏకపక్షంగా ఉన్నాయని విమర్శించారు. ఎవరు ఎన్ని చేసినా తాము భయపడబోమని చెప్పారు. అమెరికాను ప్రతిఘటించడానికి యూరోపియన్ యూనియన్ తమతో కలిసి రావాలని అన్నారు. ప్రపంచ దేశాలకు వ్యతిరేకంగా వెళితే అమెరికా ఒంటరిగా మిగులుతుందని చెప్పారు. ఈ వాణిజ్య యుద్ధంలో చివరకు ఎవరూ గెలవరని అన్నారు.
అమెరికా విధించిన 145 శాతం సుంకాలు బెదిరింపులతో కూడినవని జిన్ పింగ్ విమర్శించారు. చైనా, యూరప్ తమ అంతర్జాతీయ బాధ్యతలను నిర్వహించాల్సి ఉందని చెప్పారు. అమెరికా ఏకపక్ష బెదిరింపులను కలసికట్టుగా ఎదుర్కోవాలని సూచించారు.

# వచ్చే వారం నుంచి రూపాయి ఖర్చు లేకుండా పట్టా రిజిస్ట్రేషన్

- మొదటి పేజీ తరువాయి

రెండేళ్లలో ఇంటి పట్టా అమ్ముకునే హక్కు
వచ్చే వారం నుంచి ఇంటి పట్టాను రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. ఒక్క రూపాయి ఖర్చుపెట్టకుండా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. రెండేళ్లలో పట్టాను అమ్ముకునే హక్కు కూడా మీకు వస్తుంది. దయచేసి ఎవరూ అమ్ముకోవద్దని విజ్ఞప్తి చేస్తున్నా. మన ప్రాంతం అద్భుతంగా అభివృద్ధి చెందుతుంది. అన్ని రంగాల్లో మంగళగిరిని దేశంలోనే నెం.1గా తీర్చిదిద్దుతాం. ఇందుకు మీ అందరి సహకారం కావాలి. మంగళగిరి ప్రజలను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటా. మీ కోసం అహర్నిశలు కష్టపడి పనిచేస్తా.

**రెండో కేబినెట్ లో మీటింగ్ లోనే అది క్లియర్**

మంగళగిరి ప్రజల దశాబ్దాల కల వంద పడకల ఆసుపత్రి. రెండో కేబినెట్ మీటింగ్ లోనే ఇది క్లియర్ అయింది. ఈ నెల 13వ తేదీన ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరుగుతుంది. ఏడాదిలోగా పూర్తి చేస్తాం. భూగర్భ డ్రైనేజీ, భూగర్భ వాటర్ పైప్ లైన్, భూగర్భ గ్యాస్, భూగర్భ కరెంట్ అందిస్తాం. లక్ష్మీ నరసింహస్వామి దేవాలయాన్ని కూడా అభివృద్ధి చేస్తాం. పార్క్ లు, చెరువులు అభివృద్ధి చేస్తాం. పిల్లలు ఆడుకునేందుకు క్రికెట్ టర్ఫ్ లు, బాస్కెట్ బాల్ కోర్టులు ఏర్పాటు చేస్తాం... అని లోకేశ్ వివరించారు.

# నితీశ్ మరికొన్ని రోజులు మాత్రమే సీఎంగా ఉంటారు

- మొదటి పేజీ తరువాయి

మాత్రమే సీఎంగా ఉంటారని అన్నారు. నితీశ్ ను బీజేపీ మరోసారి సీఎంగా అంగీకరించదని చెప్పారు. ఆర్జేడీ, కాంగ్రెస్ లతో కలిసిన ఇండియా కూటమి తరపున గెలిచినా నితీశ్ సీఎం అయ్యే అవకాశం లేదని అన్నారు. నితీశ్ మరో 5 నెలలు మాత్రమే సీఎంగా ఉంటారని చెప్పారు. ఈ ఏడాది చివర్లో బీహార్ అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్నాయి. లోక్ సభ ఎన్నికల్లో బీజేపీతో కలిసి నితీశ్ కుమార్ కు చెందిన ఆర్జేడీ పోటీ చేసింది. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఈ రెండు పార్టీలు కలిసి పోటీ చేసినా... సీఎం పదవిని బీజేపీ వదులుకునేందుకు సిద్ధంగా లేదని చెపుతున్నారు. మరోవైపు వచ్చే ఎన్నికల్లో పోటీ చేయబోతున్నట్టు ప్రశాంత్ కిశోర్ తెలిపారు. రఘోపూర్ నియోజకవర్గం నుంచి పోటీ చేయబోతున్నట్టు వెల్లడించారు.

# తమిళనాడులో బీజేపీ-అన్నాడీఎంకే పొత్తు

- మొదటి పేజీ తరువాయి

సమావేశం నిర్వహించారు. 1998లో అప్పటి ముఖ్యమంత్రి జయలలిత నేతృత్వంలో బీజేపీ, అన్నాడీఎంకే కూటమిగా ఏర్పడి లోకసభ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన విషయాన్నిఆయన గుర్తు చేశారు.ఈ పొత్తు కోసం అన్నాడీఎంకే ఎలాంటి షరతులు, డిమాండ్లు పెట్టలేదని అమిత్ షా తెలిపారు. అన్నాడీఎంకే అంతర్గత వ్యవహారాల్లో బీజేపీ జోక్యం చేసుకోదని స్పష్టం చేశారు. ఈ పొత్తు రెండు పార్టీలకు లాభదాయకమని ఆయన అభిప్రాయపడ్డారు. సీట్ల కేటాయింపు వంటి అంశాలను త్వరలో నిర్ణయిస్తామని వెల్లడించారు. స్టాలిన్ ప్రభుత్వం అన్ని రంగాల్లోనూ విఫలమైందని, ప్రజల దృష్టిని మరల్చేందుకు సనాతన ధర్మం, త్రిభాషా విధానం వంటి అంశాలను తెరపైకి తెస్తోందని అమిత్ షా విమర్శించారు.

# ఈ సైకోగాళ్లను నడిరోడ్డుపై ఉరితీసిన తప్పులేదు

పెన్ పవర్ డెస్క్:వైసీపీ అధినేత జగన్ అర్ధాంగి వైఎస్ భారతి రెడ్డిపై ఐ-టీడీపీ కార్యకర్త చేబ్రోలు కిరణ్ చేసిన అసభ్యకర వ్యాఖ్యల పట్ల ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల స్పందించారు.భారతి రెడ్డిపై సోషల్ మీడియా వేదికగా చేసిన వ్యాఖ్యలు చాలా బాధాకరమని పేర్కొన్నారు. ఇలాంటి నీచపు వ్యాఖ్యలు తీవ్రవాదంతో సమానం... ఈ సైకో గాళ్లను నడిరోడ్డుపై ఉరి తీసినా తప్పులేదు అంటూ నిప్పులు చెరిగారు. తప్పుడు కూతలు కూసిన వెధవలను, రేటింగ్స్ కోసం ప్రోత్సహించే యూట్యూబ్ చానళ్లపై కఠిన చర్యలు ఉండాల్సిందేనని షర్మిల స్పష్టం చేశారు. “కూటమి ప్రభుత్వాన్ని సాటి మహిళగా డిమాండ్ చేస్తున్నాను. సమాజం ఇలాంటి మకిలి చేష్టలను హర్షించదు. ఏ పార్టీకి చెందిన వాళ్లయినా, వాళ్లు ఎంతటి వాళ్లయినా శిక్ష పడాల్సిందే. వ్యక్తిత్వ హననానికి పాల్పడే నీచపు వ్యవస్థ ఒక్క మన రాష్ట్రంలోనే ఉంది. ఈ విష సంస్కృతికి బీజం వేసింది వైసీపీ, టీడీపీలే. సోషల్ మీడియా వేదికగా అసభ్యకర పోస్టులు పెట్టే సైతాన్ సైన్యానికి రెండు పార్టీలే ఆదర్శం. అధికారాన్ని అడ్డం పెట్టుకుని ఉచ్చం, నీచం, మానం, మర్యాద లేకుండా ప్రవర్తించారు. రక్త సంబంధాన్ని మరిచారు... రాజకీయ కక్షతో కుటుంబాలను రోడ్డు మీదికి లాగారు... మనిషి పుట్టుకను అనుమానించి రాక్షసానందం పొందారు... అన్యం పున్యం ఎరుగని పసిపిల్లలను సైతం లాగారు... అక్రమ సంబంధాలు అంటగట్టారు.
మీరు పెంచి పోషించిన కాలకేయులే ఇప్పుడు వ్యవస్థను భ్రష్టుపట్టించారు. ఈ దారుణ సంస్కృతిని వెలివేయడానికి అన్ని పార్టీలు ముందుకు రావాలి” అని షర్మిల పేర్కొన్నారు.

# సముద్ర జలాల్లో చేపల వేట నిషేధం

కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ ఏప్రిల్ 11

రాష్ట్ర ప్రాదేశిక సముద్ర జలాలలో చేపలవేట చేయు యాంత్రిక పడవలు బోట్లు ద్వారా నిర్వహించు అన్ని రకాల చేపలవేట ఈనెల 15 నుండి జూన్ 14 వరకు (61 రోజుల పాటు) వేటను నిషేదిస్తూ రాష్ట్ర ప్రభుత్వము ఉత్తర్వులను జారీచేసినందున సముద్ర జలాల్లో చేపల వేట నిషేధించడమైనదని ప్రకాశంజిల్లా మత్స్య శాఖ సంచాలకులు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ నిషేధం ఉత్తర్వులను అనుసరించి, సముద్ర జలాల్లో యాంత్రిక పడవలు,మోటారు బోట్ల పై మత్స్య కారులు ఎటువంటి చేపలవేట చేయకుండా మత్స్య అభివృద్ధికి సహకరించాలని కోరారు. నిషధ ఉత్తర్వులను ఉల్లంఘించి చేపల వేట చేసిన యెడల ఆయా బోట్ల యజమానులను సముద్ర మత్స్య క్రమబద్ధీకరణ చట్టము అనుసరించి శికారులు అని, అట్టి వారి బోట్లను, బోట్లలో ఉన్న మత్స్య సంపదను స్వాధీన పరుచుకొని, జరిమానా విధిస్తూ, డీజిల్ ఆయిల్ రాయితీ, ప్రభుత్వం అందించే అన్ని రకాల రాయితీ సౌకర్యాలను నిలిపి వేయడం జరుగుతుదన్నారు. ఈ నిషేద్ద కాలాన్ని ఖచ్చితంగా అమలు చేసేందుకు మత్స్య శాఖ, కోస్ట్ గార్ట్, కోస్టల్ సెక్యూరిటీ పోలీసులు, నేవీ, రెవెన్యూ అధికారులతో గస్తీ ఏర్పాటు చేయడమైనదని,కావున మత్స్యకారులు అందరూ సహకరించవలసినదిగా కోరారు.

పెన్ పవర్ ప్రకాశం

- పశువుల మేత భూములను భోంచేసిన అధికార పార్టీ నేతలు



## పశువుల బీడు మీద అధికార పార్టీ

# రాబందుల పంజా

పెన్ పవర్ తర్లపాడు,ఏప్రిల్ 11

విధ్వంసకర, అరాచక, అక్రమ, భూకబ్జాల పరిపాలన నుండి విముక్తి పొందామన్న సంతోషం ఏమాత్రం కలగకుండా.. ఏడాది కూడా పూర్తికాకుండానే కూటమిపాలనలో అధికార పార్టీ నేతలు యదేచ్ఛగ అక్రమాలకు, భూకబ్జాలకు తెరతీస్తున్నారంటే కూటమి నేతల పై ప్రజలు పెట్టుకున్న విశ్వాసానికి.. నమ్మకానికి చెల్లు చీటీ అని అనిపించక మానదు. ఇలాంటి సంఘటనే తర్లుపాడు మండలం బుడ్డపల్లి సర్వే నెంబర్ 294,330,319 లోగల ప్రభుత్వానికి చెందిన పశువుల బీడు భూములను ఆక్రమించుకొని దర్జాగా షెడ్డులు నిర్మించుకున్న నేతల పై ఫిర్యాదు చేసిన పట్టించుకోని అధికారుల తీరుని స్థానిక ప్రజలు ఎండగడుతున్నారు. కాదేదీ కవిత కనర్హం అన్న శ్రీ శ్రీ కవితను కాదేదీ కబ్జాకు అనర్హం అన్న చందంగా నోరులేని పశువుల మేత భూములను భోం చేస్తున్న కొందరు అధికార పార్టీ నేతల తీరును చూస్తుంటే మనిషి కన్నా పశువే నయం కదా అని అనిపించకమానదు. వివరాల్లోకి వెళితే ప్రభుత్వ నిబంధనల ప్రకారం పశువులు బీడు భూమికి పట్టాలు ఇవ్వకూడదు. ఆన్లైన్ చేయరాదు. అయినప్పటికీ ఇవేవీ తెలుగు తమ్ముళ్లకు వర్తించవు. అధికారమే అండగా కొందరు తెలుగు తమ్ముళ్లు అక్రమాలకు తెగబడుతూనే ఉన్నారు. ఖాళీగా భూమి కంటబడితే చాలు దర్జాగా కబ్జా చేస్తున్నారు. ఇప్పటివరకు ప్రభుత్వ పోరంబోకు స్థలాలను ఆక్రమించే నాయకులు ఇప్పుడు ఏకంగా పశువుల మేత బీడు భూమిలో గోకులం షెడ్డు నిర్మాణం చేపట్టారు.

**ఫిర్యాదులన్నీ చెత్త బుట్టలో దాఖలు ..**

అధికార పార్టీ ప్రోత్సాహంతో కొందరు గ్రామస్తులు భూములను ఆక్రమించుకొని గోకుల క్షేత్రాలు, పండ్ల తోటలు వేసుకుంటున్నారని ఆరోపణలు వినవస్తున్నాయి. బుడ్డపల్లి సర్వేనెంబర్ 294, 330, 319 సుమారు 600 ఎకరాల భూమి ఉందని, ఆ భూమిని సదరు గ్రామ ప్రజలు పశువులు మేయటానికి ఉపయోగించుకుంటున్నారని స్థానికులు అంటున్నారు. ఇప్పుడు ఆ భూమిని అదే గ్రామానికి సంబంధించిన కొందరు ఛోటా నేతలు ఆ భూమిని ఆక్రమించుకున్నారని గ్రామ ప్రజలు వాపోతున్నారు. పశువుల మేతకు పనికివచ్చే ప్రభుత్వ భూములను కొందరు గ్రామస్తులు ఆక్రమించుకోవడంతో మూగ జీవాలకు మేత కరువయ్యింది. జీవాలు మేత కోసం అల్లాడిపోతున్నాయని

ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన మండల అధికారులకు చీమకుట్టినట్టు కూడా లేదంటే మతలబు ఏంటని ఫిర్యాది బుడ్డ పల్లె గ్రామానికి చెందిన తమ్మిశెట్టి ఏడుకొండలు ఆరోపిస్తున్నారు. ఇవే కాకుండా తర్లుపాడు మండలంలోని పలు గ్రామాల్లో పశువుల మేత బీడు పోరంబోకు భూమి ఎంతో ఉందని ఆ భూమి అంతా కబ్జాదారుల కోరల్లో నుంచి భూమిని బయటకు తీసుకురావాలని పేదవారికి సహాయ పడాలని మండలంలోని గ్రామస్తులు తహసీల్దారు కు విన్నవించుకుంటున్నారు. భుకబ్జా లపై మండల అధికారుల్లో ఎలాంటి చలనం లేనందున జిల్లా కలెక్టర్ లేదా జాయింట్ కలెక్టర్ స్పందించాలని ప్రజలు కోరుతున్నారు.

## పూలేకు ఘన నివాళులు



కందుకూరు పెన్ పవర్, ఏప్రిల్ 11

సంఘసంస్కర్త ,సామాజిక తత్వవేత్త మహాత్మ జ్యోతిబా పూలే 199వ జయంతి కార్యక్రమం ఎస్ టి యు కందుకూర్ జోన్ కన్వీనర్ జి వెంకటేశ్వర్ల అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ పి. కిష్టయ్య మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలఆశాజ్యోతి ,అంటరానితనాన్ని రూపుమామటానికి తన జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు జ్యోతిబా పూలే అని కొనియాడటం జరిగినది. ఎస్ టి యు సీనియర్ నాయకులు మేకల మోహన్ రావు మాట్లాడుతూ మహిళలకు విద్యను అందించడం కోసం మొట్టమొదటిసారిగా తన భార్య అయిన సావిత్రిబాయి పూలే ను చదివించి, తదుపరి మహిళల కోసం పాఠశాల ను స్థాపించి మహిళా విద్యాభివృద్ధికి తోడ్పడిన గొప్ప వ్యక్తి జ్యోతిబా పూలే అని అలాంటి మహనీయుల ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కంకణబుద్ధులై ముందు ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వివి పాలెం మండల అధ్యక్షుడు కేపీ జాన్సన్, ప్రధాన కార్యదర్శి ఎస్కే బాబు ,లింగసముద్రం అధ్యక్షుడు ఎన్ రామయ్య, ఎస్ టి యు నాయకులు సిహెచ్ వేణు ,టి తిరుపాలు, పి బ్రహ్మయ్య మొదలైన వారు పాల్గొన్నారు. తదుపరి కోవూరు రోడ్డు నందుగల పూలే విగ్రహానికి ఘనమైన నివాళు లర్పించారు.

# మహనీయుల ఆశయాలను కొనసాగించడమే నిజమైన నివాళి

**రాష్ట్ర వైద్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్**

**మహాత్మా జ్యోతిరావు పూలై**

**199 ఏ జయంతి వేడుక**

**పాల్గొన్న మంత్రి డాక్టర్ డోలా, జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియ, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల,టూరిజం కార్పోరేషన్ ఛైర్మన్ డాక్టర్ నూకసాని,నగర మేయర్ సుజాత**

స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ ఏప్రిల్ 11

బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుల ఆశయాలను కొనసాగించడమే వారికి ఇచ్చే నిజమైన నివాళి అని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ దిశగా అనేక కార్యక్రమలను అమలు చేస్తున్నాయని చెప్పారు. మహాత్మా జ్యోతిరావు పూలై 199 ఏ జయంతి సందర్భంగా శుక్రవారం ప్రకాశం భవనంలోని గ్రీవెన్స్ హాలులో బిసి కార్పోరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వెనుకబడిన తరగతులు, ఆర్థికంగా బలహీన వర్గాలు, కాపు లబ్దికారులకు మెగా రుణ మేళా, యూనిట్ల గ్రౌండింగ్ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖమాత్యులు డోలా శ్రీ వీరాంజనేయ స్వామి, జిల్లా కలెక్టరు ఏ.తమీమ్ అన్సారియా, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన రావు, టూరిజం కార్పోరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ, ఒంగోలు నగర మేయర్ గంగాడ సూజాత, డిఆర్ఓ చిన ఓబులేసు లతో కలసి ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి పూలే చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించారు.

ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ మాట్లాడుతూ బలహీన వర్గాలకు ఆవసరమైన రుణాలు పంపిణీ చేయడంతో పాటు అన్ని రంగాలలో వారి అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అండగా ఉన్నాయన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో బడ్జెట్ కేటాయింపులే ఇందుకు నిదర్శనమని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పి-4 కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ముద్ర, పియంఈజిపి, విశ్వకర్మ పథకాలు ఈ దిశగా తెచ్చినవే అని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం 8 మంది బిసీ లకు క్యాబినెట్ లో స్థానం కల్పించిందని మంత్రి అన్నారు. 2047 నాటికి స్వర్ణాంధ్ర ఆవిష్కరణ దిశగా రాష్ట్ర ప్రభుత్వం, వికసిత్ భారత్ దిశగా కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టినట్లు వివరించారు.

మంత్రి స్వామి మాట్లాడుతూ బిసి సాధికారతకు రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట వేస్తున్నట్లు చెప్పారు. ఈ దిశగా అవసరమైన ఆర్థిక సహాయం చేసేలా కార్పోరేషన్ లనుట బలోపేతం చేస్తున్నట్లు తెలిపారు. రుణాల పంపిణీకి పారర్వకంగా లబ్దిదారులను ఎంపిక చేస్తున్నట్లు చెప్పారు. బలహీన వర్గాలకు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, రుణాలను సద్వినియోగం చేసుకొని మెరుగైన జీవనోపాధి పొందాలని లబ్దిదారులకు పిలుపునిచ్చారు. కలెక్టర్ మాట్లాడుతూ జ్యోతిరావు పూలేను స్ఫూర్తిగా తీసుకుని జిల్లా అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. జిల్లాలో అక్షరాస్యత 62 శాతంగా వుందని, మహిళలలో అక్షరాస్యత 53 శాతమేనని చెప్పారు. ఈ పరిస్థితిని మెరుగు పరచడంలో అందరు భాగస్వాములు కావాలని ఆమె కోరారు. జిల్లాలో బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించాల్సి ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా విజన్ డాక్యుమెంట్ లో ఆయా అంశాలకు ప్రాధాన్యత ఇచ్చిన విషయాన్ని ఆమె గుర్తు చేసారు. ఒంగోలు ఎమ్మెల్యే జనార్దన్ మాట్లాడుతూ సమాజ అభివృద్ధి, వ్యక్తిత్వ వికాసానికి విద్య అవసరాన్ని పూలే ఆనాడే గుర్తించారన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం కూడా ఆ దిశగానే పథకాలు, కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు చెప్పారు. బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. నూకసాని బాలాజీ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి ని కాంక్షించిన పూలే, అంబేద్కర్ ల స్ఫూర్తి తో ఆయా వర్గాల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. ఒంగోలు లో బిసి భవన్ నిర్మాణానికి ఒక ఎకరం స్థలం కేటాయించేలా చర్యలు తీసుకోవాలని ఆయన ఈ సందర్భంగా కలెక్టరును కోరారు. మేయర్ మాట్లాడుతూ ఏకంగా గాంధీజీ తోనే 'మహాత్మా' అని పిలిపించుకున్న గొప్ప సామాజిక సంస్కర్త జ్యోతిరావు పూలే అని గుర్తు చేశారు. విద్యతోనే అభివృద్ధి సాధ్యమని విశ్వసించి, తన భార్యను చదివించి, ఇతర మహిళలకు పాఠాలు చెప్పేలా టీచర్ ను చేసిన అభ్యుదయవాది పూలే అని కొనియాడారు. బిసి సంఘ నాయకులు చిరంజీవి, ఇతర లబ్దిదారులు ఈ సందర్భంగా మాట్లాడారు. స్వయం ఉపాధి కోసం 671 మందికి రూ.16.77 కోట్ల విలువైన రుణాల మెగా చెక్కును ఈ కార్యక్రమం లో అందించారు. లబ్ధిదారులకు రుణ మంజూరు పత్రాలను కూడా పంపిణీ చేశారు. అనంతరం జీవనోపాధికి అవసరమైన ట్రాక్టర్లు, కుట్టు మిషన్లు, ఇతర యూనిట్లు పొందిన లబ్ధిదారులతో ఏర్పాటు చేసిన స్టాల్స్ ను మంత్రులు, ఇతర అతిథులు వీక్షించారు. ఈ కార్యక్రమం లో బిసి కార్పోరేషన్ ఈడీ వెంకటేశ్వరరావు, ఆర్డీఓ లక్ష్మి ప్రసన్న, ఒంగోలు మునిసిపల్ కమిషనర్ వేంకటేశ్వరరావు, ఎల్.డి.యం. రమేష్, నాయీ బ్రాహ్మణ కార్పోరేషన్ డైరెక్టర్ రమేష్, గౌడ కార్పోరేషన్ డైరెక్టర్ రామచంద్ర రావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

**జీవనోపాధికి ఊతం**

నేను బట్టల వ్యాపారం చేయడానికి అవసరమైన రుణం కోసం ఆన్ లైన్ లో దరఖాస్తు చేశాను. ప్రభుత్వం నాకు రుణం మంజూరు చేసింది. ఈ విధమైన ఆర్థిక సహాయం నాకు లభించడం ఇదే నాకు మొదటి సారి. మెరుగైన జీవనోపాధి కోసం దీనిని వినియోగించుకుంటాను.

– శ్రీవాణి (లబ్దిదారు), టంగుటూరు.

**వ్యాపార అభివృద్ధికి దోహదం**













నేను కిరాణ షాపు ఏర్పాటు చేసుకున్నాను. రుణం కోసం దరఖాస్తు చేయగా ప్రభుత్వం మంజూరు చేసింది. మొదటిసారి నాకు ఇలాంటి ఋణం లభించినందుకు సంతోషంగా వుంది. ఈ డబ్బులతో షాప్ ను విస్తరించుకుంటాను. ప్రభుత్వానికి కృతజ్ఞతలు.

కంచర్ల చేన్నకేశవ రావు (లబ్దిదారుడు), ఎండ్లూరు

ఈ కార్యక్రమానికి ముందుగా ఒంగోలు కొత్త కూరగాయల మార్కెట్ సెంటర్ లో ఉన్న పూలే విగ్రహానికి మంత్రులు సత్య కుమార్ యాదవ్, డాక్టర్ డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి, జిల్లా కలెక్టరు ఏ. తమీమ్ అన్సారియా, ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన రావు, టూరిజం కార్పోరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, డిఆర్ఓ బి. చిన ఓబులేసు, జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి అంజల, ఎస్సీ సంక్షేమశాఖ అధికారి లక్ష్మా నాయక్, గిరిజన సంక్షేమ శాఖ అధికారి వరలక్ష్మి, దివ్యాంగుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు అర్చన, మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ ఈడి ధనలక్ష్మి, డిఇఓ కిరణ్ కుమార్, ఆర్డీఓ లక్ష్మి ప్రసన్న, ఒంగోలు మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు, ఇతర అధికారులు, పలువురు ప్రజాప్రతినిధులు పూల మాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. తొలుత విద్యుత్ భవన్ వద్ద వున్న పూలే విగ్రహానికి కూడా మంత్రులు,ఇతర ప్రజాప్రతినిధులు,ఇతర ప్రముఖులు పుష్పాంజలి ఘటించారు.

## జ్యోతిరావు పూలే ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి: జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్





**క్రైం రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ ఏప్రిల్ 11**

సంఘసంస్కర్త, సామాజిక తత్వవేత్త మహిళా అభ్యుదయ వాది, నిరంతరం మహిళల విద్యాభివృద్ధికై పాటుపడిన ఆదర్శ ప్రాయుడు మహాత్మా జ్యోతి రావు అని ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరూ ముందుకు వెళ్ళాలని జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ అన్నారు. పూలే జయంతి సందర్భంగా శుక్రవారం ప్రకాశం జిల్లా ఎస్పీ, పోలీస్ అధికారులు జిల్లా ఎస్పీ కార్యాలయంలో మహాత్మా జ్యోతిరావు పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ విద్యతోనే మహిళలు అన్ని రంగాలలో రాణిస్తారని గుర్తించిన మహనీయులు జ్యోతిరావు పూలే అని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు, ఆర్ఐ సీతారామిరెడ్డి, రమణ రెడ్డి, ఎఆర్ ఎస్సైలు రవి కుమార్, ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

## పొదిలి మానవత స్వచ్ఛంద సంస్థకు 5 లక్షల విరాళం అందజేసిన భవాని శ్రీనివాసరావు



**పొదిలి, పెన్ పవర్, ఏప్రిల్ 11**

పొదిలి మానవతా స్వచ్ఛంద సేవా సంస్థకు భవాని గ్రూప్స్ కు చెందిన పి శ్రీనివాసరావు శుక్రవారం నాడు ఐదు లక్షల ఆర్థిక సాయం అందించారు ఈ మేరకు ఆయన మానవతా స్వచ్ఛంద సంస్థ కమిటీ సభ్యులకు నగదు చెక్కును అందజేశారు సమాజంలోని దాతల సహకారంతో సమాజాభివృద్ధి కార్యక్రమాలను నిర్వర్తిస్తూ వివిధ వర్గాల ప్రజల ఆదరాభిమానాలను చూరగొంటు న్న పొదిలి స్వచ్ఛంద సేవా సంస్థ కమిటీకి భవాని గ్రూప్ కు చెందిన సుబ్బారావు గతంలో ఆంబులెన్స్ కొనుగోలు కోసం తమ వంతు సాయంగా ఐదు లక్షల ఆర్థిక సాయం ప్రకటించడం జరిగింది. ఈ మేరకు ఆయన శుక్రవారం నాడు నగదు చెక్కును అందించి, తమ దాతృత్వాన్ని చాటుకున్నారు ఆర్థిక సాయం అందజేసిన భవాని గ్రూప్స్ కు చెందిన శ్రీనివాసరావు ను మానవతా స్వచ్ఛంద సంస్థ కమిటీ సభ్యులు ప్రత్యేకంగా అభినందించారు.

## నేటి నుండి కోవిలంపాడు లో శ్రీరామనవమి వేడుకలు ప్రారంభం



**చంద్రశేఖరపురం, పెన్ పవర్, ఏప్రిల్ 11**

చంద్రశేఖరపురం మండలం కోవిలంపాడు గ్రామంలో శ్రీరామనవమి వేడుకలను శ్రీ కోదండరామస్వామి దేవస్థానం లో నిర్వహించనున్నట్లు శ్రీ కోదండ రామస్వామి దేవస్థాన కమిటీ నిర్వాహకులు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏప్రిల్ 12 న సుప్రభాత సేవ, నాదస్వర కచేరి, అత్యంత వైభవంగా శ్రీ సీతారామస్వామి వారి కళ్యాణ మహోత్సవము అనంతరం అన్నదాన కార్యక్రమం, రాత్రి 8 గంటలకు శ్రీ సీతారామ లక్ష్మణస్వామి వారి గ్రామోత్సవం మరియు గ్రామోత్సవంలో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు, ఏప్రిల్ 13న సుప్రభాతం, స్వామి వార్ల వసంత గ్రామోత్సవం అనంతరం వనభోజనాలు, భక్తులు స్వామి వారికి నైవేద్యం, సాయంత్రం లంకా దహనం, రాత్రి 7 గంటలకు స్వామివారి పట్టాభిషేకం అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించుచున్నామని ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కోదండ సీత రామస్వామి వార్లను దర్శించుకుని పూజ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించగలరని కోరారు గ్రామస్తులందరూ శ్రీరామనవమి వేడుకలను వీక్షించి వేడుకలలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.

# మీసేవ కేంద్రాలలో తప్పనిసరిగా ఫీజుల వివరాలు డిస్ప్లే చేయాలి

**ప్రభుత్వ నిబంధనల మేరకే కేంద్రాల నిర్వహించాలి.**
**ఫీజులు చెల్లించిన వినియోగదారులకు తప్పనిసరిగా రసీదులు ఇవ్వాలి.**
**రైతులు తదితర వినియోగదారుల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించాలి.**
**అధిక ఫీజులు చేస్తే , ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కేంద్రాలను సీజ్ చేస్తాం.**
**గ్రామ సచివాలయాల్లోని డిజిటల్ అసిస్టెంట్లు ప్రభుత్వం నిబంధనలకు లోబడి విధులు నిర్వహించాలి.**
**రెవెన్యూ సమస్యలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి.**
**ఆధార్ అప్డేట్ చేసే సమయంలో కూడా నిబంధనలు పాటించాలి.**
**ఫీజులు చెల్లించిన వినియోగదారులకు రసీదులు ఇవ్వాలి.**
**డిజిటల్ అసిస్టెంట్లు మీసేవ కేంద్రాల నిర్వాహకుల సమావేశంలో సూచనలు, సలహాలు ఇచ్చిన తాసిల్దార్ భాగ్యలక్ష్మి.**





**కొమరోలు పెన్ పవర్ ఏప్రిల్ 11**

మీసేవ కేంద్రాలలో తప్పనిసరిగా ఫీజుల వివరాలు తెలియజేస్తూ డిస్ప్లే బోర్డులు ఏర్పాటు చేయాలని, ప్రభుత్వం నిబంధనల మేరకే ఫీజులు వసూలు చేయాలని కొమరోలు తాసిల్దార్ దేవరశెట్టి భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. శుక్రవారం కొమరోలు తాసిల్దార్ కార్యాలయంలో గ్రామ సచివాలయాలలలో పనిచేస్తున్న డిజిటల్ అసిస్టెంట్లు, మీసేవ కేంద్రాల నిర్వాహకులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఆ సమావేశానికి అధ్యక్షత వహించిన తాసిల్దార్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ మీసేవ కేంద్రాల్లో ప్రభుత్వం నిర్దేశించిన ఫీజుల వివరాలు తెలియజేస్తూ కనీసం నాలుగు చోట్ల డిస్ప్లే బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. వినియోగదారుల నుంచి నిబంధనలకు వ్యతిరేకంగా అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని, రసీదులు ఇవ్వటం లేదని ఫిర్యాదులు అందుతున్నాయని ఆమె తెలిపారు. అందువల్ల మీసేవ కేంద్రాల్లో ఫీజులు వివరాలు తెలియజేస్తూ డిస్ప్లే బోర్డులు ఏర్పాటు చేయాలని, వినియోగదారులకు వారు చెల్లించిన మొత్తానికి రసీదులు ఇవ్వాలని ,కేంద్రాలకు వస్తున్న రైతులు ఇతర వినియోగదారుల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, ప్రభుత్వ నియమ నిబంధనలకు లోబడి కేంద్రాలు నిర్వహించాలని ఆమె సూచనలు సలహాలు ఇచ్చారు. అందుకు విరుద్ధంగా వ్యవహరించే మీ సేవ కేంద్రాలపై ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేసి వారి ఆదేశాల మేరకు కేంద్రాలను సీజ్ చేయవలసి ఉంటుందని ఆయన హెచ్చరించారు. అయితే తాసిల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న కొందరు ఉద్యోగులు వినియోగదారులకు మీ సేవా కేంద్రాలకు వెళ్ళవద్దని సలహాలు ఇస్తున్నారని, దీనితో తమ బిజినెస్ తగ్గుతున్నదని కొందరు మీ సేవ కేంద్రాల నిర్వహకులు తెలుపగా, అందుకు తాసిల్దారు భాగ్యలక్ష్మి ఘాటుగా స్పందిస్తూ ప్రభుత్వము ప్రజలకు మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతో గ్రామ గ్రామాన, గ్రామ సచివాలయాలను ఏర్పాటు చేసి డిజిటల్ అసిస్టెంట్లను నియమించిందని అన్నారు. అందువల్ల తాము గ్రామ సచివాలయాల కే ప్రాధాన్యత ఇస్తామని ఆమె చెప్పారు. నష్టాలు వస్తున్నాయని భావిస్తే మీసేవ కేంద్రాలను రద్దు చేసుకోవచ్చని ఆమె సూచించారు. మరికొందరు మీ సేవ కేంద్రాల నిర్వాహకులు మరికొన్ని విషయాలు చెప్పేందుకు ప్రయత్నించగా ఇక్కడ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మీ సేవ కేంద్రాల నిర్వాహకులకు, గ్రామ సచివాలయంలో పనిచేస్తున్న డిజిటల్ అసిస్టెంట్లకు సూచన సలహాలు ఇచ్చేందుకు మాత్రమే సమావేశం ఏర్పాటు చేశామని, అందువల్ల తాము తెలియజేసే ప్రభుత్వ ఆశయాలను ,నియమ నిబంధనలను విని అవగాహన పెంచుకోవాలని ఆమె పేర్కొన్నారు. గ్రామ సచివాలయాల్లో పనిచేస్తున్న డిజిటల్ అసిస్టెంట్లు కూడా ప్రభుత్వ నియమ నిబంధనకు లోబడి విధులు నిర్వహించాలని, ప్రతి గ్రామ సచివాలయంలో ఫీజుల వివరాలు తెలియజేస్తూ డిస్ప్లే బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. అధిక ఫీజులు వసూలు చేసినా, వినియోగదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించకపోయినా, రసీదులు ఇవ్వకపోయినా అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని ఆమె హెచ్చరించారు. చిల్లరను సాకుగా చూపి లేదా ఇతర కారణాలు చూపి అధిక ఫీజులు తీసుకోవద్దని, వివిధ సమస్యలపై దరఖాస్తులు చేసుకోవడానికి వస్తున్న రైతుల సమస్యలు ఓపికగా, సమగ్రంగా విని వారు దరఖాస్తు చేసుకునేందుకు అర్హులా కాదా అని విషయాన్ని నిర్ధారించుకొని వారికి తెలియజేయాలని కోరారు. దరఖాస్తు చేసుకున్న తరువాత వివిధ కారణాలతో ఆ దరఖాస్తును తిరస్కరించడం లాంటి కార్యక్రమాలు చేయవద్దని ఆమె సూచించారు. ఆధార్ అప్డేట్ కేంద్రాల లో అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారనే ఫిర్యాదులు అనుతున్నాయని ,అలాంటివారు ఇక నుంచి అయినా వారి ఆలోచన విధానాన్ని మార్చుకొని సక్రమ మార్గంలో విధులు నిర్వహించాలని కోరారు . కుల ధ్రువీకరణ సర్టిఫికెట్ల వివరాలు సేకరించడంలో తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. పొలాల సరిహద్దులు ,సబ్ డివిజన్ సమస్యల మధ్య ఉండే వ్యత్యాసాన్ని తెలుసుకొని రైతులకు వివరించాలని ,డిజిటల్ అసిస్టెంట్లు ,మీసేవ కేంద్రాల నిర్వహకులు రెవెన్యూ సమస్యలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలన్నారు .వివిధ సమస్యలపై వస్తున్నాం రైతులను అనేక పర్యాయాలు తిప్పుకోవద్దని వారి ఓపికను అసహనాన్ని పరీక్షించవద్దని ఆమె సూచించారు. ఎఫ్ లైన్, మ్యుటేషన్లు ,ఆన్లైన్ తదితర అంశాలపై బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తాసిల్దార్ భాగ్యలక్ష్మి పేర్కొన్నారు .ఆ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ వెంకటయ్య ,జూనియర్ అసిస్టెంట్ రంగనాయకులు, తాసిల్దార్ కార్యాలయ కంప్యూటర్ ఆపరేటర్ ఉషారాణి ,మండలంలోని 13 గ్రామ సచివాలయాల డిజిటల్ అసిస్టెంట్లు, కొందరు మీ సేవ కేంద్రాల నిర్వహకులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు





**పెన్ పవర్, కంభం ఏప్రిల్ 11:**

మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి సందర్భంగా బీసీ నాయకులు వేముల రాజు తురక శేఖర్ ఆధ్వర్యంలో కంభం లోని కందులాపురం సెంటర్ నందు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు పానుగంటి షాలెం రాజు హాజరైయ్యారు. ఈ సందర్భంగా జ్యోతి రావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఈ సమాజంలో అట్టడుగు వర్గాల వారి కోసం ఆయన చేసిన సేవలు గొప్పవని పూలే బాలికల చదువు కోసం 1848లో పాఠశాలలను ప్రారంభించి పూలే గొప్ప సంఘసంస్కర్త అని అతని భార్య సావిత్రిబాయి పూలే మొట్టమొదటి మహిళా ఉపాధ్యక్షురాలు గా చేశారని తెలిపారు. కుల వ్యవస్థలో బ్రాహ్మణవాదాన్ని విమర్శించడమే కాకుండా బ్రాహ్మణవాదాన్ని ఆధిపత్యాన్ని వ్యతిరేకించిన వ్యక్తి సమాజంలో స్త్రీ పాత్ర గొప్పదని స్త్రీ కి సమాన హక్కు కావాలని బాల్య వివాహాలను రద్దు చేయాలని అనేక పోరాటాలు చేశారు. విద్య అనేది ప్రాధాన్యమైనదని విద్య ద్వారా కుటుంబం బాగుపడుతుందని విద్యాభివృద్ధికి నాంది అని పేర్కొన్నారు. సమానత్వం స్వేచ్ఛ కలిగిన సమాజాన్ని కోరారు అంటరానితనాన్ని వ్యతిరేకించారు అంటరానితనం అసమానతలు విద్యకు దూరంగా ఉంటున్న సమాజంలో అనేకమైన పోరాటాలు చేసిన ఒక గొప్ప సంఘసంస్కర్తగా దేశ చరిత్రలో నిలిచారని ఈ సందర్భంగా వ్యక్తులు కొనియాడారు .ఈ కార్యక్రమంలో బీసీ సంఘ నాయకులు ఉప్పు రంగనాయకులు ఉమామహేశ్వరరావు సుబ్బారావు దస్తగిరి కూరపురాజు ఎంఆర్పిఎస్ నాయకులు నేదరపల్లి జయరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఒంగోలు జాతి గిత్తలను కాపాడుకోవాలి

### మన సాంప్రదాయాలకు ఎడ్ల బలప్రదర్శన
### ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే
### బండలాగుడు పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే ముత్తుముల



**గిద్దలూరు పెన్ పవర్ ఏప్రిల్ 11**

ప్రపంచం లోనే ఒంగోలు గిత్త లకు ఒక ప్రాముఖ్యత ఉందని , ఒంగోలు జాతి గిత్తలను కాపాడుకోవాల్సిన భాద్యత మనందరిపై ఉందని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోకరెడ్డి పేర్కొన్నారు. మన పండుగలు పర్వాలు , జాతరలలో ఎడ్ల బండ లాగుడు పోటీలను నిర్వహించటం అనాదిగా వస్తున్న సంప్రదాయ పోటీలన్నారు, బండలాగుడు పోతేలనిర్వహనకు వౌచ్చా హికులు, ప్రోత్సవాహకులు పెద్దసంఖ్యలో ఉంటారని తెలిపారు. శుక్రవారం గిద్దలూరు పట్టణ శివారు ముండ్లపాడు రోడ్డులోని శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో శ్రీరామనవమి వేడుకలను పురస్కరించుకొని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బండలాగుడు పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమానికి గిద్దలూరు శాసనసభ్యులు శ్రీ ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిథిగాపాల్గొని తల పాగాచుట్టి చర్నకోలా ధరించి ఎడ్ల బండ లాగుడు పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా అశోకరెడ్డి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. వారితో పాటు ఆయన సోదరుడు కృష్ణ కిషోర్ రెడ్డి పట్టణ తెలుగుదేశం నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోకరెడ్డికి , ఆయన సోదరుడు కృష్ణ కిశోరెడ్డికి అలయకమిటీ, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు అపూర్వ స్వాగతం పలికారు.



## రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రిని కలసిన డాక్టర్ గీత



**పొదిలి, పెన్ పవర్, ఏప్రిల్ 11**

రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ను ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ సభ్యురాలు డాక్టర్ స్వర్ణ గీత శుక్రవారం నాడు కలిశారు రాష్ట్ర మంత్రి సత్య కుమార్ ఒంగోలు రిమ్స్ ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన యాంజియోగ్రామ్ మిషన్ ను ప్రారంభించేందుకు విచ్చేశారు ఈ సందర్భంగా డాక్టర్ స్వర్ణ గీత మంత్రిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి సత్య కుమార్ యాదవ్ డాక్టర్ స్వర్ణ గీతతో ఆప్యాయంగా మాట్లాడి పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో పొదిలి పట్టణ తెలుగుదేశం మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఖాసిం, కంచర్ల శ్రీనివాసులు, పివి సురేష్ బాబు, చల్ల హరి తదితరులు పాల్గొన్నారు

## పొగాకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి

**పొగాకు బోర్డు చైర్మన్‌ను విన్నవించిన**
**జిల్లా బిజెపి నాయకులు చంద్రశేఖర్**



**పొదిలి, పెన్ పవర్, ఏప్రిల్ 11**

పొగాకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని పొగాకు బోర్డు చైర్మన్ యశ్వంత్ కుమార్ కు జిల్లా బిజెపి కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ కోరారు శుక్రవారం నాడు పొదిలి పొగాకు బోర్డులో చైర్మన్ యశ్వంత్ కుమార్ ను ఆయన కలసి ఈ మేరకు విన్నవించారు అలాగే రైతుల సమస్యలను చంద్రశేఖర్ పొగాకు బోర్డు చైర్మన్ యశ్వంత్ కుమార్ దృష్టికి తీసుకుని వెళ్లారు జిల్లాలోనే వెనుకబడిన ప్రాంతం అయినా పొదిలి ప్రాంతంలో రైతాంగం కేవలం వర్షాధారంపైనే ఆధారపడి వ్యవసాయం చేస్తుంటారని ఆయన చెప్పారు ఏడాది పొగాకు పంట పండించేందుకు రైతు లు ఎన్నో వయ ప్రయాసలు పడ్డారని చంద్రశేఖర్ బోర్డు చైర్మన్ యశ్వంత్ కుమార్ కు తెలిపారు రైతుల సమస్యలను దృష్టిలో ఉంచుకొని పొగాకు రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించి, వారిని ఆర్థికంగా ఆదుకోవాలని చంద్రశేఖర్ బోర్డు చైర్మన్ యశ్వంత్ కుమార్ కు విజ్ఞప్తి చేశారు.





# ఈ ప్రాంత ఇలవేలుపు

## కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారం నెమలి గుండ్ల రంగ స్వామి


### నలమల్ల ప్రకృతి సోయగాల నడుమ మహిమాన్వితుడు నెమలిగుండ్ల రంగడు శ్రీ నెమలిగుండ్ల రంగడు-దేవేరుల బ్రహ్మోత్సవ సందడి అగ్నితో చెలగాటంతో అబ్బురపరిచే రంగని సేవ

**గిద్దలూరు,పెన్ పవర్ ఏప్రిల్ 11**

ప్రకృతి రమణీయ సోయగాలకు నిలయమైన నల్లమల అభయారణ్యంలో భక్తుల పాలిట కొంగుబంగారంగా అలరారుతున్న పవిత్ర పుణ్యక్షేత్రం శ్రీ నెమలిగుండ్ల రంగనాయకస్వామి క్షేత్రం. జిల్లాలోని ప్రసిద్ధిగాంచిన క్షేత్రాల్లో నెమలిగుండ్ల క్షేత్రం ఒకటి .ఈ క్షేత్రం రాచర్ల మండలం జె.పి చెరువు సమీపంలో ఉంది. శ్రీ రంగనాయకస్వామి వారి పాదాల చెంత ప్రవహిస్తున్న గుండ్లకమ్మ నది ఉమ్మడి ప్రకాశం, గుంటూరు జిల్లాల గుండా ప్రవహించి ఉలిచి వద్ద సాగరంలో కలుస్తుంది.గుండ్లకమ్మ గుండ్లబ్రహ్మేశ్వరం వద్ద ఆవిర్భవించి నల్లమల్ల అడవిలో సుడులు తిరుగుతూ కొండకోనలు దాటి రంగనాయక స్వామి ఆలయం చెంత నెమలిగుండం వద్ద సరికొత్త రూపం దాల్చి వాగులు, వంకలు కలుపుకొని నల్లమల నుండి జనావాసంలో ప్రవేశించి ఒకవైపు దాహార్తిని తీరుస్తూ మరోవైపు పుడమి తల్లిని తడుముతూ నదీమతల్లిగా నీరాజనాలు అందుకుంటుంది. ఈ క్షేత్రంలో ఆహ్లాదకర వాతావరణం, అగాధమైన లోయ, రెండు కొండల మధ్యజాలువారుతున్న గుండ్లకమ్మ జల హోరును కనులారా చూడాల్సిందే...









**క్షేత్ర ఐతిహ్యం:**

నల్లమల అడవిలో మయూర మహర్షి ఆశ్రమాన్ని ఏర్పరచుకొని శ్రీమహావిష్ణువును ప్రసన్నం చేసుకోవడానికి తదేక దీక్షలో తపము ఆచరించి తన ముక్కుపుటముతో ఒక గుండమును తవ్వాడు. మరుసటి ఉదయానికి ఆ గుండం జలమైందని ప్రతీతి. నెమలి ముఖ ఆకారంతో ఉన్న మహర్షి చేత నిర్మితమైనందున నెమలిగుండమనే పేరు సార్ధకమైంది .దాని పక్కనే శ్రీమహావిష్ణువు రంగనాయకస్వామి రూపంలో స్వయంభుగా వెలయుటతో శ్రీ నెమలిగుండ్ల రంగనాయక క్షేత్రం గా వాసికి ఎక్కింది.

**రంగనాయకుని చరితం :**

నల్లమల కొండల్లో ఇసుక గుండమనే చెంచుగూడెంలో బయన్న, బయక్కదంపతులు ఉండేవారు.వారి ఏకైక కుమార్తె రంగ .తన కులాచారాన్ని ధిక్కరించి, కుల పెద్దలతో విభేదించి మహావిష్ణువునే పరిణయమాడాలనే తలంపుతో చెంచుగూడెం వదిలి నెమిలిగుండం చేరుకొని అక్కడ తపమాచరిస్తున్న మయూర మహర్షి ఎదుట తన మనోగతాన్ని వెల్లడించింది. తన మనోభీష్ట సిద్ధి కోసం మహర్షితో కలిసి తపమాచరించింది .ఎట్టకేలకు వారిరువురి తపస్సుకి చలించిన మహావిష్ణువు ప్రసన్నుడై రంగను భార్యగా స్వీకరించి మయూర మహర్షి కోరిక మేరకు నెమలిగుండం పక్కనే శ్రీరంగం పర్వతంపై స్వయంభుగా (పుట్టుశిల) వెలిసి భక్తుల పాలిట ఆరాధ్య దైవంగా, వేలాది కుటుంబాల ఇలవేల్పుగా పూజలు అందుకుంటున్నారు. భూలోకం చేరిన శ్రీమహావిష్ణువును వెతుక్కుంటూ వచ్చిన లక్ష్మీదేవి రంగసమేతుడైన స్వామివారిని చూసి కినుక వహించి కిలోమీటర్ దూరం నడిచి గుండ్లకమ్మ సమీపంలోని సొరంగానికి దగ్గరలో కొండపై తిష్టవేసిందని భక్తుల నమ్మకం, అందుకే స్వామివారిని దర్శించడానికి ముందు ఆదిలక్ష్మి అమ్మవారికి భక్తులు పూజలు చేయడం ఆనవాయితీ.ఈ ప్రదేశాన్ని లక్ష్మమ్మ వనంగా వ్యవహరిస్తారు. స్వామివారి సేవలో మయూర మహర్షితో పాటు అక్కడి కోతులు,తేనెటీగలు కూడా పాలుపంచుకొని పునీతమయ్యాయి.

**క్షేత్ర పవిత్రత:**

ఏ క్షేత్రంలో కనిపించని విధంగా అరుదైన పవిత్రత ,గొప్పదనం నెమలిగుండ్ల రంగనాయక స్వామి క్షేత్రానికి ఉంది. నెమలిగుండంలో మునిగి స్వామివారి సన్నిధిలో అసత్యాలను ఒప్పుగా పలికి ప్రమాణం చేస్తే అట్టివారికి వారి వారసులకు స్వామివారు తిరుగులేని శిక్ష విధిస్తారని ఇక్కడ ప్రజల ప్రగాఢ విశ్వాసం .స్వామివారి శిక్ష విధింపును దాని తీవ్రతను దృష్టిలో పెట్టుకొని ఆలయ అర్చకులు, అధికారులు, ధర్మకర్తలు, సమీప గ్రామాల పెద్దలు ప్రమాణాలకు వచ్చిన ఉభయులకు నచ్చజెప్పి తిరుగు ముఖం పట్టిస్తారు.ప్రతి ఏటా చైత్ర శుద్ధ పౌర్ణమి ,బహుళ పాడ్యమి విదియ తిథుల్లో బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. లక్ష్మమ్మవనంలో స్వామి దేవేరుల ఉత్సవమూర్తులకు ప్రత్యేక కళ్యాణ వేదికపై కళ్యాణోత్సవం నేత్రోత్సవంగా సాగుతుంది. ఈ ఉత్సవాన్ని చూసి తీరాల్సిందే.

**శనివారం ప్రత్యేక పూజలు:**

నల్లమలగిరుల్లో వెలసిన ఈ క్షేత్రంలో ప్రతి శనివారం స్వామివారికి అభిషేకాది ప్రత్యేక పూజలు జరుగుతాయి. వేలాదిమంది భక్తులు రాష్ట్రం నుండే కాక ఇతర రాష్ట్రాల నుండి ఈ క్షేత్రాన్ని సందర్శించి మొక్కులు చెల్లించుకుంటారు. వివిధ ప్రాంతాల నుండి ముడుపులు కట్టుకుని, పుట్టు వెంట్రుకల మొక్కు, పెళ్లి మొక్కు,కోరికలు ఈడేరితే తీర్చుకునే మొక్కులతో వచ్చే భక్తులతో క్షేత్రం ప్రతి శనివారం కిటకిటలాడుతుంది.భక్తుల మొక్కులకు,ముడుపులకు స్వామివారి పాదాల చెంత అర్చక స్వాములు పూజలు చేసి స్వామివారి ఆశీస్సులను అందజేస్తారు.ఆలయ అర్చకుల్లో అన్నవరం పాండురంగాచార్యులు, సత్యనారాయణచార్యులు,వెంకట రంగాచార్యులు,భూమరాజు సాయివంశీ,అన్నవరం మోహనాచార్యులు,కూనపులి రమణయ్యలు ఉన్నారు. ఆలయం జనావాసాలకు పది కిలోమీటర్ల దూరంలో ఉన్నఈ క్షేత్రంలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా వివిధ ఔత్సాహిక సంస్థలు,సంఘాలు,సత్రాల ఆధ్వర్యంలో అన్నదాన సత్రాలు నిర్వహిస్తున్నారు. సత్రాల్లో శ్రీకృష్ణదేవరాయ బలిజ-కాపు అన్న సత్రం, శ్రీ వేమారెడ్డి రెడ్ల సత్రం, శ్రీ కాశినాయన రెడ్ల సత్రం ,శ్రీ గోపాలకృష్ణ యాదవ, శ్రీ ఆర్యవైశ్య, గౌడ, విశ్వ బ్రాహ్మణ,సగర తదితర సత్రాల ఆద్వర్యంలోబ్రహ్మోత్స సందర్భంలో సర్వజన అన్నదానం నిర్వహిస్తారు. ఈ సత్రాలతో పాటు వివిధ గ్రామాలకు చెందిన ధార్మిక సంస్థలు ,ఔత్సాహిక దాతలు అన్నదానంతో పాటు అల్పాహారం,పెరుగన్నం, మజ్జిగ ,మంచినీరు ప్రసాద వితరణ చేస్తూ తమ ధార్మికతను చాటుకుంటున్నారు.

**ఈనెల 12 నుంచి 15 వరకు బ్రహ్మోత్సవాలు ఆలయ కార్య నిర్వహణాధికారి మల్లవరపు నాగయ్య**

శ్రీ నెమలిగుండ్ల రంగనాయక స్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 12వ తేదీ నుండి 15వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి మల్లవరపు నాగయ్య తెలిపారు. 12న అంకురార్పణ, ధ్వజారోహణం, శేష వాహనం, హనుమంత వాహనం,13న స్వామి వారి కళ్యాణం, గరుడ వాహనం, గజవాహనం, 14న తెప్పోత్సవం, దివ్య రథోత్సవం, 15న చక్రస్నానం కార్యక్రమాలు జరుగుతాయని పేర్కొన్నారు. ఈ బ్రహ్మోత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నామన్నారు. వేసవిని దృష్టిలో పెట్టుకొని భక్తులకు అసౌకర్యం లేకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా సందర్శకులకు సౌకర్యాలు కల్పించేందుకు వివిధ సేవా సంస్థలు, ఔత్సాహిక దాతల కార్యకలాపాలకు క్షేత్రంలో అవకాశం కల్పించామన్నారు. గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి, ఉత్సవ నిర్వహణలో వివిధ కమిటీల సభ్యులు, వివిధ గ్రామాల ప్రముఖులు, ఆర్టీసీ, పోలీస్, రెవిన్యూ, వైద్య ఆరోగ్యం, అటవీ, ఫైర్ శాఖ సహకారంతో బ్రహ్మోత్సవాల నిర్వహణకు రంగం సిద్ధం చేశారు.


## వైసిపి కార్యాలయంలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

**పామూరు, పెన్ పవర్,ఏప్రిల్11**

మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలను కొనసాగిద్దాం. జ్యోతిబాపూలే 198వ జయంతి సందర్భంగా పట్టణంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ షేక్ చాంద్ బాషా, కల్లూరి రామిరెడ్డి, గట్ల విజయభాస్కర్ రెడ్డి, కో-ఆప్షన్ నాయబ్ రసూల్, మండలం వైసీపీ నాయకులు కలిసి జ్యోతిరావు పూలే చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జ్యోతిబా పూలే గొప్ప సామాజిక విప్లవ యోధుడు, గొప్ప సంఘసంస్కర్తని, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మరియు సత్యశోధక సమాజ్ వ్యవస్థాపకుడు పూలే అని వారు అన్నారు. నేటి యువత ఆయన ఆశయాలు ప్రతి ఒక్కరు కొనసాగించాలని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో అంబటి కొండారెడ్డి, షేక్ సలీం, తాతపూడి రాము, దండు నారాయణ రెడ్డి, సూరీపోగు మాల్యాద్రి, గజ్జెల శేషి రెడ్డి, షేక్ రసూల్, షేక్ నాగూర్ బాషా, చింతలపూడి మల్లిఖార్జున రెడ్డి, షేక్ రసూల్ ఖాన్, కోడూరి లక్ష్మీనారాయణ రెడ్డి, మితికేల బాలకృష్ణ, షేక్ రసూల్, పాలేటి ప్రేమ్ కుమార్, షేక్ కాలేషా, పోలుబోయిన నరసింహ రావు తదితరులు నివాళులు అర్పించినవారిలో ఉన్నారు.



## పొదిలిలో ఘనంగా జ్యోతి రావు పూలే జయంతి వేడుకలు



**పొదిలి, పెన్ పవర్, ఏప్రిల్ 11**

పొదిలిలో శుక్రవారం నాడు మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి పట్టణంలోని బెల్లంకొండ నగర్ లో గల మండల బిజెపి కార్యాలయంలో వేడుకలను ఎంతో అట్టహాసంగా నిర్వహించారు ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి మాట్లాడుతూ సమాజంలో సమానత్వం, విద్య మానవ హక్కులుగా మహాత్మా జ్యోతిరావు పూలే సందేశం ఇచ్చారని ఆమె కొనియాడారు సమాజంలోని సామాజిక న్యాయం కోసం కులమతాల వర్గాలకు అతీతంగా జ్యోతిరావు పూలే తనదైన శైలిలో సమాజ మార్పుకు గట్టి కృషి చేశారని ఆమె చెప్పారు అటువంటి మహనీయుని ఆశయ సాధనకు అందరూ గట్టి కృషి చేయాలని విజయలక్ష్మి కోరారు ఈ కార్యక్రమంలో పట్టణ బిజెపి అధ్యక్షులు యుద్ధ మహేష్, మండల బిజెపి ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఖాదర్ భాష, ఎస్ కే రఫీ, భార్గవ నాయుడు, దిబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పొదిలిలో డాక్టర్ గీతను కలసిన విజయలక్ష్మి



**పొదిలి, పెన్ పవర్, ఏప్రిల్ 11**

స్థానిక ప్రముఖ మహిళా డాక్టర్ స్వర్ణ గీతను శుక్రవారం నాడు జిల్లా బిజెపి అధికార ప్రతినిధి, బెల్లంకొండ విద్యాసంస్థల అధినేత్రి బెల్లంకొండ విజయలక్ష్మి మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు డాక్టర్ స్వర్ణ గీత ఇటీవల ఆంధ్ర ప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ సభ్యురాలిగా నియమితులయ్యారు ఈ సందర్భాన్ని పునస్కరించుకొని విజయలక్ష్మి, డాక్టర్ గీతను కలసే తమ శుభాకాంక్షలు తెలియజేశారు విజయలక్ష్మి తో పాటు పట్టణ బిజెపి అధ్యక్షులు యుద్ధం మహేష్ కూడా డాక్టర్ గీతను శుభాకాంక్షలు తెలిపారు.

## 17వ జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

### ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి పోతల ప్రభాకర్





**పామూరు, పెన్ పవర్, ఏప్రిల్11**

మే15వ తేదీ నుంచి18వ తేదీ వరకు తిరుపతి లో జరిగే ఏఐవైఎఫ్ 17వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి పోతల ప్రభాకర్ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక గుజ్జల యల్లమందారెడ్డి భవన్లో 17వ జాతీయ మహాసభల గోడ పత్రికను పోతల ప్రభాకర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పోతల ప్రభాకర్ మాట్లాడుతూ దేశ నలుమూలల నుండి జాతీయ మహాసభలో యువత పాల్గొంటారని, 29 రాష్ట్రాల నుండి జాతీయ మహాసభలకు ప్రతినిధులుగా హాజరవుతారని ఆయన తెలిపారు. మే 15వ తేదీ వేలాదిమంది యువతతో ర్యాలీ, అనంతరం బహిరంగ సభ, మే 16వ తేదీ నుండి 18వ తేదీ వరకు ప్రతినిధుల సభ జరుగుతుంది. ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు భర్తీ చేస్తానన్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తన మాటను గాలికి వదిలేసరన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగ సమస్య ను పరిష్కరించడంలో విఫలమయ్యారని ఆయన దుయ్యబట్టారు. ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా ప్రైవేటు పరం చేస్తూ కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతున్నారని అన్నారు. భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ యాక్ట్ ద్వారా దేశంలో యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని ఆయన కోరారు. యువజన హక్కుల సాధనకై ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసే దిశగా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు బి. రామాంజనేయులు, గౌతమ్, ముజాఫ్ , ఇర్ఫాన్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# రిమ్స్‌లో క్యాత్ ల్యాబ్ ప్రారంభం

## - పేదలకు మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు
## - వైద్య ఆరోగ్య శాఖా మంత్రి సత్య కుమార్ యాదవ్








**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ ఏప్రిల్ 11**

రాష్ట్ర ప్రభుత్వం నాణ్యమైన వైద్య విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించేందుకు అన్నీ ప్రభుత్వ ఆసుపత్రుల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు, వైద్య పరికరాలు ఏర్పాటుచేస్తున్నట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖామంత్రి సత్య కుమార్ యాదవ్ తెలిపారు. శుక్రవారం ఒంగోలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో 6.06 కోట్ల రూపాయలతో ఏర్పాటుచేసిన గుండె సంబంధిత పరీక్షా కేంద్రము (క్యాత్ ల్యాబ్) ను రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖామంత్రి సత్య కుమార్ యాదవ్, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన రావు, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, ఎపి టూరిజం డెవెలప్మెంట్ కార్పోరేషన్ చైర్మన్ డా. నూకసాని బాలాజీ, జనసేన ప్రతినిధి రియాజ్ లతో కలసి ప్రారంభించారు. అనంతరం జిజిహెచ్ లో అందిస్తున్న వైద్య సేవలు, మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా చేపడుతున్న పనుల పురోగతిపై రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖామంత్రి సత్య కుమార్ యాదవ్, జిజిహెచ్ అధికారులతో సమీక్షించి పలు సూచనలు ఆదేశాలు ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం నాణ్యమైన వైద్య విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఎన్టిఆర్ వైద్య సేవల ద్వారా పేద ప్రజలకు 25 లక్షల రూపాయల వరకు వైద్య సేవలు అందించడం జరుగుచున్నదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు చేయడం జరుగుచున్నదని, ప్రేవెంటివ్ మెడిసన్ కు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తున్నట్లు మంత్రి తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్నీ నియోజక వర్గాల్లో 100 బెడ్స్ తో అన్నీ మౌలిక సదుపాయాలతో మల్టీ స్పెషాల్టీ ఆసుపత్రుల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. టీచింగ్ హాస్పిటల్స్ పై రాష్ట్ర ప్రభ్భుత్వం ప్రత్యేక దృష్టి సారించడం జరుగుచున్నదన్నారు. ప్రైవేటు ఆసుపత్రుల్లో చేయలేని కొన్ని శస్త్రచికిత్సలు ప్రభుత్వ ఆసుపత్రుల్లో చేస్తున్నట్లు మంత్రి అన్నారు. ప్రైవేటు ఆసుపత్రుల కంటే ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యం అందుతున్నదని ప్రజల్లో భావన కలిగేలా వైద్యులు పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. పవిత్రమైన వైద్య వృత్తిలో ఉండి ప్రజలకు వైద్య సేవలందించడంలో వైద్యులు అంకిత భావంతో పనిచేయాలన్నారు.

ఇటీవల జరిగిన సర్జరీలు జి జి హెచ్ వైద్యుల నైపుణ్య తెలియ చేస్తుందని మంత్రి అన్నారు. క్యాథ్ లాబ్ ప్రారంభం అనంతరం స్పెషల్ సర్జరీ వార్డ్ లో సర్జరీ జరిగిన వారితో మంత్రి గారు ప్రత్యేకంగా మాట్లాడారు. సర్జరి అంకాలజి విభాగం డా కిషన్ బాబు, డెంటల్ విభాగం హెచ్ఓడి డా కిరణ్ కుమార్, ఈఎన్టీ హెచ్ఓడి డా. ప్రభాకర్, లను మంత్రి అభినందించారు. రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఆర్ధిక ఇబ్బందులతో ఉన్నప్పటికినీ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేలా ప్రభుత్వ ఆసుపత్రుల్లో అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్ళితే మెరుగైన వైద్యం అందింది అనే భావన ప్రజల్లో ఏర్పడేలా వైద్యులు పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే పేషెంట్స్ చాలా పేద కుటుంబాల నుండి వస్తుంటారని, వారికి మెరుగైన వైద్య సేవలందిస్తే, ఆయా కుటుంబాలను ఆర్ధికంగా ఆదుకునేవారౌతారన్నారు. రిమ్స్ లో సానిటేషన్, సెక్యూరిటి సేవలు మెరుగుపడాల్సిన అవసరం ఉందన్నారు. దీనికి ఆసుపత్రి సూపరింటెండెంట్ ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన రావు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందిస్తున్న వైద్య సేవలపట్ల ప్రజల్లో భరోసా కల్పించి వారి మెరుగైన వైద్యం అందించాల్సిన బాధ్యత వైద్యులపై వుందని, అందుకనుగుణంగా వైద్యులు పనిచేయాలన్నారు. రిమ్స్ అభివృద్ధికి ఒంగోలు శాసన సభ్యులుగా తన వంతు కృషి చేస్తానన్నారు. మంచి వాతావరణంలో వైద్య సేవలు అందేలా పారిశుధ్య ఏర్పాట్లుపై దృష్టి చారించాల్సిన అవసరం ఉందని ఆయన జిజిహెచ్ సుపరింటెండెంట్ కు సూచించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ఫోటో ఎగ్జిబిషన్ ను మంత్రి తిలకించారు. అనంతరం మంత్రి సత్య కుమార్ యాదవ్ రిమ్స్ ఆవరణంలో వైద్య విద్యార్ధులతో కలసి మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సుపరింటెండెంట్ డా. జమున, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. ఏడుకొండలు, జిజిహేచ్ వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 121 మంది క్విస్ విద్యార్థుల రక్తదానం




**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు ఏప్రిల్ 11**

ఒంగోలులోని క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో మెగా రక్తదాన శిబిరం జరిగినది. రిమ్స్ హాస్పిటల్ బ్లడ్ బ్యాంక్, క్విస్ ఎన్ ఎస్ ఎస్, ఎన్ సీసీ సంయుక్త ఆధ్వర్యంలో దీనిని నిర్వహించారు. ఈ శిబిరంలో 121 మంది క్విస్ విద్యార్థులు, ఫ్యాకల్టీ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను విద్యాసంస్థల అధినేత డాక్టర్ సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ శ్రీ గాయత్రి అభినందించారు. వేసవిలో రక్తం అవసరం చాలా ఎక్కువగా ఉంటుందని, కానీ నిల్వలు మాత్రమే తక్కువగా ఉంటాయని, అలాంటి ఇబ్బందులను అధిగమించేందుకు ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలని ఈ సందర్భంగా కల్యాణ్ చక్రవర్తి పిలుపునిచ్చారు. రక్తదానం ప్రాణదానంతో సమానం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమాన్ని క్విస్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ హనుమంతరావు, హెచ్ వోడీ డాక్టర్ జి. శ్రీనివాసరావు ప్రారంభించారు. కార్యక్రమాన్ని కల్చరల్స్, ఎన్ ఎస్ ఎస్ డీన్ డాక్టర్ నవనీత కృష్ణన్, స్టూడెంట్ అసోసియేట్ డీన్ డాక్టర్ వాసుబాబు పర్యవేక్షించారు. కార్యక్రమంలో రిమ్స్ కి చెందిన డాక్టర్ మానసేశ్, సుధ, మోహన్ రెడ్డి, సుధీర్ బాబు, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# బ్రాహ్మణ సేవా సంక్షేమ ట్రస్ట్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ



కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు ఏప్రిల్ 11

బ్రాహ్మణ సేవా సంక్షేమ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్థానిక లాయర్ పేట, రైతు బజార్ వద్ద ఉన్న శ్రీ చిట్టీ ఆంజనేయ స్వామి దేవస్థానం వద్ద పెరుగుతున్న వేసవిని దృష్టిలో ఉంచుకొని మజ్జిగ పంపిణీ చేశారు. దేవస్థాన ప్రధాన అర్చకులు, దేవస్థానం నిర్వాహకులు అళఘరి శ్రీనివాసాచార్యులు వారి చేతుల మీదుగా ఈ కార్యక్రమం ప్రారంభించారు. ఈసందర్భంగా శ్రీనివాసాచార్యులు మాట్లాడుతూ బ్రాహ్మణ ట్రస్ట్ ద్వారా ఇటువంటి కార్యక్రమాలు చేయటం సంతోషమన్నారు. ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టి రామరాజు మల్లిఖార్జున రావు మాట్లాడుతూ తమ ట్రస్ట్ ద్వారా వివిధ సేవా కార్యక్రమాలు చేస్తున్నామని, వేసవి దృష్ట్యా నగరంలోని పలు ప్రాంతాలలో మజ్జిగ పంపిణీ కార్యక్రమాలు ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. దీనికి దాతల సహకారం కోరుతున్నామన్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు డా. లంకా ప్రసన్న కుమార్, శివదేవుని మురళీధర్, దూపాటి రఘురామ్, సీహెచ్ రామారావు, పి నరసింహా రావు, కె డి వి ప్రసాద్, రాంబాబు లు పాల్గొన్నారు.

# రాష్ట్ర మంత్రి సత్య కుమార్ ను కలసిన బెల్లంకొండ విజయలక్ష్మి

**పొదిలి, పెన్ పవర్, ఏప్రిల్ 11**

రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ను శుక్రవారం నాడు బిజెపి అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి కలిశారు ఒంగోలు పట్టణంలోని రిమ్స్ వైద్యశాల లో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ , పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా కార్యక్రమంలో ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ తో కలిసి బెల్లంకొండ విజయలక్ష్మి పాల్గొన్నారు

# పేద కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు ఆర్థిక సహాయం

**చంద్రశేఖరపురం, పెన్ పవర్ ఏప్రిల్ 11**


కోవిలంపాడు పంచాయతీ లోని మిట్టపాలెం ఎస్సీ కాలనీకి చెందిన డికాల శాంతి కుటుంబానికి కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు 40000 రూపాయలు మరియు కోవిలంపాడు గ్రామానికి చెందిన గోను చంద్రశేఖర్ రెడ్డి 20000 రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. గృహం నిర్మాణానికి శుక్రవారం నగదు మొత్తాన్ని 60000 రూపాయలు శాంతి కుటుంబానికి కదిరి బాబురావు వ్యవసాయ కళాశాల సెక్రటరీ %ఇ%కరస్పాండెంట్ కదిరి పార్థసారథి అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల డీన్ డాక్టర్ పి వీరన్న గౌడ్,ఉప సర్పంచ్ టి బాబురావు, పట్నం తిరుపతయ్య,కళాశాల ఇంజినీర్ శ్రీనివాసులు, డి మాలకొండయ్య, షేక్ నాయబ్ రసూల్, తదితరులు పాల్గొన్నారు.



# అల్లినగరం మండల ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు పంపిణీ

**కొమరోలు చెందిన పోలేపల్లి పెద్ద రంగయ్య సతీమణి జ్ఞాపకార్థం నోటు పుస్తకాలు పెన్నులు పంపిణీ చేసిన పోలేపల్లి పెద్ద రంగయ్య, ఆయన కుటుంబ సభ్యులు.**

**దాతలకు ధన్యవాదాలు తెలిపిన పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విద్యా కుమారి ,ఉపాధ్యాయులు.**




**కొమరోలు పెన్ పవర్ ఏప్రిల్ 10**

కొమరోలు మండలం అల్లినగరం గ్రామంలో గల మండల ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు కొమరోలు చెందిన పోలేపల్లి పెద్ద రంగయ్య తమ సతీమణి స్వర్గీయ పోలేపల్లి లక్ష్మీదేవి జ్ఞాపకార్థం నోటు పుస్తకాలు పెన్నులు పంపిణీ చేశారు. ఆ పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మొదట పోలేపల్లి పెద్ద రంగయ్య సతీమణి స్వర్గీయ పోలేపల్లి లక్ష్మీదేవి చిత్రపటానికి పోలేపల్లి పెద్ద రంగయ్య, ఆయన కుమారుడు పోలేపల్లి రంగస్వామి, కుటుంబ సభ్యులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పూలమాలు వేసి నివాళు లర్పించారు .అనంతరం ఆ పాఠశాల చదువుతున్న 3,4,5 తరగతులు చదువుతున్న 45 మంది విద్యార్థులకు నోటు పుస్తకాలు పెన్నులు పంపిణీ చేశారు. ఆ సందర్భంగా పోలేపల్లి పెద్ద రంగయ్య మాట్లాడుతూ తమ ధర్మపత్ని స్వర్గీయ పోలేపల్లి లక్ష్మీదేవి జ్ఞాపకార్థం పాఠశాలల విద్యార్థులకు అవసరమైన నోటి పుస్తకాలు పంపిణీ చేసే సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లుగా అని చెప్పారు. విద్యార్థులు చక్కగా చదువుకొని గొప్ప విజ్ఞానవంతులై గొప్ప గొప్ప ఉద్యోగాలు పొందాలని ఆయన ఆకాంక్షించారు. తమ పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలు పెన్నులు పంపిణీ చేసిన దాతలు పోలేపల్లి పెద్ద రంగయ్య, ఆయన కుమారుడు రంగస్వామి, తదితర కుటుంబ సభ్యులకు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు జీ విద్యా కుమారి ,ఉపాధ్యాయులు వై వెంకటేశ్వర రెడ్డి ,పి మరియశౌరి, ఏ సురేంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు. ఆ కార్యక్రమంలో కొమరోలు గౌస్ ఆసుపత్రి ఆర్ఎంపీ వైద్యులు మదార్ వలి, పోలేపల్లి పెద్ద రంగయ్య కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అడ్మిషన్లు పెంచేలా డ్రైవ్

**కె.వి.యన్.ఎల్ జడ్.పి.హెచ్.యస్ ప్లస్ టు**

**కళాశాలలో చేర్పించండి -ప్రచారంలో సత్ఫలితాలు**



**చంద్రశేఖరపురం, పెన్ పవర్ ఏప్రిల్ 11**

కదిరి వెంకట నరసయ్య లక్ష్మమ్మ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్ 2 కళాశాల శీలంవారిపల్లి యందు ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో విద్యార్థులను చేర్పించుట కొరకు అడ్మిషన్ డ్రైవ్ లో భాగంగా శుక్రవారం మైలుచర్ల, %జ%. బైలు, చెన్నపనాయునిపల్లి,గణేషునిపల్లి, రేగుల చెలక, అంబవరం, ఏ. కొత్తపల్లి గ్రామంలో ప్రిన్సిపల్ నాగినేని తిరుపతయ్య అధ్యాపకులతో కలిసి పదవ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి అడ్మిషన్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్రభుత్వ అందిస్తున్న రాయితీలు, సౌకర్యాలు గురించి తెలియపరచి మా ప్రభుత్వ కళాశాల లో విద్యార్థులను చేర్చి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని విద్యార్థులు తల్లిదండ్రులను కోరారు.గత మూడుసంవత్సరాలుగా కళాశాల సాధించిన ఫలితాలను బేరీజు వేసుకోవాలని వారు తల్లిదండ్రులకు తెలిపారు.ఈ అడ్మిషన్ డ్రైవ్ లో కళాశాల ప్రిన్సిపాల్ తోపాటు అధ్యాపకులు నారిశెట్టి వెంకటరామయ్య,జి. రవిబాబు,డి. నాగేశ్వరావు, వి. సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో ఘనంగా
# జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

**పెన్ పవర్, కంభం ఏప్రిల్ 11:**

అంటరానితనం కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేసిన మహానీయుడు జ్యోతిబాపూలే అని ప్రధానోపాధ్యాయుడు సిహెచ్. భాస్కర్ నాయుడు అన్నారు. కంభం మండలంలోని ఎన్ఆర్ తురిమెళ్ళ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అణగారిన వర్గాల ఆశాజ్యోతి మహిళా అభ్యుదయం కోసం కృషిచేసిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే సమాజానికి చేసిన సేవలను స్మరించుకుంటూ ఆయన జీవిత విశేషాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు భాస్కర్ నాయుడు . ఉపాధ్యాయుని పివిఎన్ కళ్యాణి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# హై స్కూల్ స్థాయి బాలికలందరూ శక్తి యాప్ తప్పనిసగా డౌన్లోడ్ చేసుకోవాలి

### కొమరోలు లోని సర్వైట్ హైస్కూల్లో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో సూచనలు సలహాలు ఇచ్చిన ఎస్సై నాగరాజు.





**కొమరోలు పెన్ పవర్ ఏప్రిల్ 11**

హై స్కూల్ స్థాయి బాలికలందరూ మొబైల్ ఫోన్లలో శక్తి యాప్ తప్పనిసరిగా డౌన్లోడ్ చేయించుకోవాలని కొమరోలు ఎస్సై జక్కుల నాగరాజు కోరారు. శుక్రవారం కొమరోలులోని సర్వైట్ హైస్కూల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఆ సమావేశంలో ఎస్ఐ నాగరాజు మాట్లాడుతూ, మహిళలు , బాలికలు ఆకతాయిల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. పాఠశాలలకు రాకపోకలు సాగించే సమయంలో క్రమశిక్షణగా ఉంటూ ఆకతాయి నుంచి ఎదురయ్యే సమస్యలను ధైర్యంగా ఎదుర్కోవాలన్నారు .అలాంటి ఇబ్బందికర సమస్యల పాఠశాలల్లో పని చేస్తున్న మహిళా ఉపాధ్యాయులకు తెలియజేసి వారి ద్వారా పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఆపదలో ఉన్న సమయంలో రక్షణ పొందేందుకు శక్తి యాప్ ఎంతగానో దోహదపడుతుందని, అందువల్ల బాలికలు మహిళలు తమ మొబైల్ ఫోన్లలో డౌన్లోడ్ చేసుకోవాలన్నారు. మొబైల్ ఫోన్లు లేని బాలికలు తమ తల్లిదండ్రుల ఫోన్లో శక్తి యాప్ను డౌన్లోడ్ చేసుకోవాలని ఆయన సూచించారు. విద్యార్థులు విద్య తో పాటు వినయం ,క్రమశిక్షణ, సమాజ సేవ, దేశభక్తి ,తల్లిదండ్రులను గౌరవించడం లాంటి మంచి అలవాట్లు అలవర్చుకొని ఉజ్వల భవిష్యత్తు వైపు పయనించాలని ఆయన సూచించారు. ఎలాంటి సమస్య ఉత్పన్నమైన వెంటనే పోలీసులకు తెలియజేసి సమస్య పరిష్కారానికి సహకరించాలని ఆయన కోరారు .ఆ కార్యక్రమంలో సర్వైట్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు ,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## లాల్ ఫౌండేషన్ సేవలు ఎంతో ప్రశంసనీయం

### మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసరెడ్డి



**పొదిలి, పెన్ పవర్, ఏప్రిల్ 11**

లాల్ ఫౌండేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ సమాజాభివృద్ధి కోసం చేస్తున్న సేవలు ఎంతో ప్రశంసనీయమని మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసరెడ్డి అన్నారు శుక్రవారం నాడు స్థానిక పాత బస్టాండ్ సెంటర్లో లాల్ ఫౌండేషన్ సేవా సంస్థ ఆధ్వర్యంలో పేదలకు ఏర్పాటుచేసిన ఆహార ప్యాకెట్లను ఆయన అందజేశారు ఈ సందర్భంగా ఎంఈఓ శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ సమాజాభివృద్ధి కోసం దాతలు ముందుకు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు లాల్ ఫౌండేషన్ సేవా సంస్థ చేస్తున్న సేవలు సమాజాభివృద్ధికి, ముఖ్యంగా పేద వర్గాలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి అన్నారు ఏళ్ల తరబడి పేదలకు ఉచితంగా ఆహార ప్యాకెట్లు అందిస్తూ, ఆల్ ఫౌండేషన్ సంస్థ చేస్తున్న సహాయ కార్యక్రమాలు అందరికీ ఆదర్శం కావాలన్నారు ఈ కార్యక్రమంలో లాల్ ఫౌండేషన్ సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే

### గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల




**గిద్దలూరు పెన్ పవర్ ఏప్రిల్ 11**

అణగారిన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే అని గిద్దలూరు ఎమ్మెల్యే శ్రీముత్తుముల అశోక్ రెడ్డి పేర్కొన్నారు . పూలే జయంతి సందర్భంగా గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఎమ్మెల్యే ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అశోకరెడ్డి మాట్లాడుతూ సమాజంలో ఒక వ్యక్తి అభివృద్ధి చెందాలంటే విద్య ద్వారానే సాధ్యమని, అటువంటి విద్యను వెనుకబడిన వర్గాలకు అందజేసి వారి అభివృద్ధికి కృషి చేసిన మహోన్నత వ్యక్తి పూలే అని వారి ఆశయాలే లక్ష్యంగా నేడు ఎన్డీయే ప్రభుత్వం నాణ్యమైన విద్యను అందించే దిశగా పాలన సాగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు నగర పంచాయతీ చైర్మన్,పాముల వెంకట సుబ్బయ్య, పట్టణ అధ్యక్షులు ప్రజా ప్రతినిధులు మరియు నాయకులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతో మెరుగైన ఆరోగ్యం

### సూపర్వైజర్ ఎం.నాగలక్ష్మి

**గుడ్లూరు, పెన్ పవర్, ఏప్రిల్ 11**

పౌష్టికాహారం తీసుకోవడం వలన మెరుగైన ఆరోగ్యం పొందవచ్చునని గుడ్లూరు-1 సెక్టార్ సూపర్వైజర్ ఎం.నాగలక్ష్మి అన్నారు. మండల కేంద్రంలోని గుడ్లూరు-వన్ అంగన్వాడీ సెంటరు నందు ఏడవ జాతీయ పౌష్టికాహార పక్షోత్సవాల కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సీడీపీఓ టీ.అరుణ పాల్గొని పక్షోత్సవాల ముఖ్య ఉద్దేశ్యాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో పరిశుభ్రతపై అవగాహన కల్పించడంతో పాటు, శిశువుల్లో ఇన్ఫెక్షన్లు నివారించడానికి చేతులు కడుక్కోవడం, హ్యాండ్ వాష్ పద్ధతులు మరియు రక్తహీనత గురించి తల్లులకు వివరించారు. సీడీపీఓ అరుణ మాట్లాడుతూ పిల్లలు ఆరోగ్యకరమైన జీవనశైలి ఆహారపు పద్ధతులను, ఆహారపు అలవాట్లను తెలుసుకునేలా అవగాహన కల్పించాలని అంగనవాడీ కార్యకర్తలకు ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గర్భవతులు, బాలింతలు, మహిళ పోలీస్ విష్ణుప్రియ, ఏ.ఎన్.ఎం శ్రావణి, ఆశాకార్యకర్త, కిశోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.



## మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

### బిజెపి బిసి నాయకులు గుమ్మారాముడు

### బీసీ సంక్షేమ సంఘము గిద్దలూరు నియోజకవర్గ యూత్ అధ్యక్షులు బోధనబోయిన అరుణ్ యాదవ్

**గిద్దలూరు పెన్ పవర్ ఏప్రిల్ 11**

సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి, వారి విద్య అభివృద్ధి కోసం కృషి చేసిన గొప్ప సంఘసంస్కర్త, మానవతావాది మహాత్మ జ్యోతిరావు పూలే యని పలువురు వక్తలు పేర్కొన్నారు మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా గిద్దలూరు పట్టణంలో , పూలే పార్క్ వద్ద గల జ్యోతిరావు పూలే విగ్రహానికి టీడీపీ యూత్ నాయకులు బీసీ సంక్షేమ సంఘము గిద్దలూరు నియోజకవర్గ యూత్ అధ్యక్షులు బోధనబోయిన అరుణ్ యాదవ్,బీసీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా టీడీపీ యూత్ నాయకులు బీసీ సంక్షేమ సంఘము గిద్దలూరు నియోజకవర్గ యూత్ అధ్యక్షులు బోధనబోయిన అరుణ్ యాదవ్ మాట్లాడుతూ ఈ దేశంలో మనుషులంతా అన్ని రంగాలలో సమానత్వంతో జీవించాలని ఆధిపత్య విలువలకు వ్యతిరేకంగా పోరాటం చేస్తూ తన జీవితాన్ని ధారబోసిన గొప్ప భారతీయ సామాజిక తత్వవేత్త అని కొనియాడారు. ఈ దేశంలో కులవివక్షకు వ్యతిరేకంగా కోట్లాది ప్రజానీకం కోసం, పేద అణగారిన అంటరాని ప్రజల హక్కుల కోసం, పోరాడాడని టీడీపీ యూత్ నాయకులు బీసీ సంక్షేమ సంఘము నియోజకవర్గ యూత్ అధ్యక్షులు బోధనబోయిన అరుణ్ యాదవ్ పేర్కొన్నారు బిజెపి నాయకులు గుమ్మారాముడు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలు ఆశా జ్యోతి యని, వీరి చరిత్రను పాఠ్యఅంశంగా చేర్చాలన్నారు. స్త్రీ , బడుగుల విద్యాభివృద్ధికి ఎనలేని కృషి చేశారని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో బీసీ నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ వేములపటి చెన్నయ్య ,బీసీ సంక్షేమ సంఘము పట్టణ అధ్యక్షులు సుండి రమణ ,బీసీ సంక్షేమ సంఘము మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గుమ్మా రాముడు యాదవ్, బీసీ నాయకులు అద్దంకి వంశీ యాదవ్ ,పందిళ్లపల్లె సుబ్బయ్య , శ్రీను, రవితేజ, కృష్ణ తదితరులు ఘనంగా నివాళులు అర్పించారు.



# దేశసమాజ పునర్నిర్మాణానికి జ్యోతిరావు పూలే చేసిన విశేష కృషి చిరస్మరణీయం

### ఉమ్మడిశెట్టి శ్రీను మండల బిజెపి అధ్యక్షులు



**పామూరు, పెన్ పవర్,ఏప్రిల్ 11**

బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి, మహాత్మ జ్యోతిరావు పూలే, దేశసమాజ పునర్నిర్మాణానికి జ్యోతిరావు పూలే చేసిన విశేష కృషి చిరస్మరణీయం అని బిజెపి మండల అధ్యక్షులు ఉమ్మడిశెట్టి శ్రీను అన్నారు. జ్యోతిరావు పూలే198వ జయంతి సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు ఉమ్మడిశెట్టి శ్రీను ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజ్ వద్ద మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి కనిగిరి బిజెపి అసెంబ్లీ కన్వీనర్ కొండశెట్టి వెంకటరమణయ్య , నియోజకవర్గ బిజెపి నాయకులు పెరమన విజయ్ కుమార్ చారి లతో కలిసి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఉమ్మడిశెట్టి శ్రీను మాట్లాడుతూ దేశసమాజ పునర్నిర్మాణానికి జ్యోతిరావు పూలే చేసిన విశేష కృషి చిరస్మరణీయం అని, మనిషిని మహోన్నతుడిగా తీర్చిదిద్దేది విద్య ఒక్కటే అని అక్షరం కొందరిది కాదు, అక్షర జ్ఞానం అందరిది కావాలని ఆకాంక్షించిన, ఆచరించి చూపిన మహనీయుడు భారత దేశ మొట్టమొదటి సామాజిక విప్లవకారుడు మహాత్మా జ్యోతిబాపూలే అని శ్రీను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు జాజం చిన్న సుబ్బయ్య, ఉపాధ్యక్షులు బొంతల హజరత్ కుమార్, మండల బిజెపి ప్రధాన కార్యదర్శి సింగరాజు శివకృష్ణ, మండల కార్యదర్శి పాడే అరవింద్, మండల ఓబీసీ మోర్చా అధ్యక్షులు చరణ్,నాగరాజు, మండల బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 50 శాతం వడ్డీ తగ్గింపు గడువు ఏప్రిల్ 30 వరకు పెంపు కమీషనర్ శ్రీనివాసరావు

**గిద్దలూరు పెన్ పవర్ ఏప్రిల్ 11**



ప్రభుత్వం ఆదేశముల మేరకు ఇంటి పన్నులు ఖాళీ స్థలం పన్నులు ఏక మొత్తంలో ఒకేసారి చెల్లించిన వారికి ఇప్పటి వరకు వున్న వడ్డీ నుండి 50 శాతం వడ్డీ మాఫీ చేసి ఉన్నారు ఇంటి పన్నులు , ఖాళీ స్థలం పన్నులు పాత బకాయిలతో కలిపి 2025 - 26 ఆర్థిక సంవత్సరం వరకు ఏక మొత్తంలో ఒకేసారి చెల్లించిన వారి ఇంటి పన్నులు , ఖాళీ స్థలం పన్నుల పై ఉన్న వడ్డీ నుండి 50 శాతం వడ్డీని తగ్గించబడును అలాగే 2025 26 ఆర్థిక సంవత్సరమునకు గల ఇంటి పన్ను ఏక మొత్తం చెల్లించిన వారికి ఇంటి పన్ను పై ఐదు శాతం రాయితీ కలదని నగరపంచాయతీ కమీషనర్ శ్రీనివాసరావు తెలిపారు. పట్టణ ప్రజలు ఈ సువర్ణ అవకాశమును సద్వినియోగం చేసుకొని మీ మీ ఇంటి పన్నులు ఖాళీ స్థలం పన్నులు ఏక మొత్తంలో ఒకేసారి చెల్లించి 50 శాతం వడ్డీ మినహాయింపు, ఐదు శాతం పన్ను తగ్గింపు పొందాలని కోరారు. ఈ అవకాశం తేదీ 30-04 -2025 వరకు మాత్రమే నన్నారు . పట్టణ ప్రజల సౌకర్యార్థం ఆదివారము పండుగ సెలవు దినములలో కూడా ఇంటి పన్నులు ఖాళీ స్థలం పన్నులు నీటి పన్నులు కట్టించుకొను కౌంటర్ తెరిచి ఉంచబడునన్నారు . పట్టణ ప్రజలు ఈ అవకాశమును సద్వినియోగం చేసుకోవలసినదిగా కమీషనర్ కోరారు.

## ఎంపీడీఓ కార్యాలయంలో ఘనంగా జ్యోతిరావుపూలే జయంతి వేడుకలు

**గుడ్లూరు, పెన్ పవర్, ఏప్రిల్ 11:**

మండల కేంద్రమైన గుడ్లూరు మండల పరిషత్ కార్యాలయంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఎంపీడీవో వై వెంకటేశ్వరా ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు ఆయన బడుగు బలహీన వర్గాలకు చేసిన కృషిని కొనియాడారు. సంఘ సంస్కర్తగా పులే అందించిన సేవలను వివరించారు. ఎంపీడీఓ వెంకటేశ్వరావు మాట్లాడుతూ సామాజిక ఉద్యమ మార్గదర్శి, బహుజన చైతన్య దీప్తి, వివక్షలపై పోరాడి, మహిళా విద్యకు విశేష కృషి చేసిన సంఘసంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే అని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది, మరియు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పౌష్టికాహారం తోనే ఆరోగ్యం




**పీసీపల్లి పెన్ పవర్ ఏప్రిల్ 11**

గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారం తోనే మంచి ఆరోగ్యం లభిస్తుందని ఎంపీడీఓ ప్రభాకర్ శర్మ అన్నారు. శుక్రవారం మండలం లోని గోపవరపు వారి పల్లి అంగన్వాడీ కేంద్రంలో పోషన పక్వాడ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రం ద్వారా ఇవ్వబడిన పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకొని వ్యాధి నిరోధక శక్తి పెంచుకొని జబ్బుల బారిన పడకుండా ఉండాలని తెలియజేశారు. చిరుధాన్యాల వాడకం గురించి కార్యక్రమంలో తెలిపారు . ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ సుమతి అంగన్వాడీ టీచర్స్ పీసీ పల్లి ఎంఎస్ కె పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే



**ఆర్ సి ఇన్ చార్జి యర్రగొండపాలెం పెన్ పవర్ ఏప్రియల్ 11**

వెనుక బడిన కులాల ప్రజలకు సమాన హక్కులు అందించడానికి సత్యశోధక్ సమాజ్ ను ఏర్పాటుచేసిన జ్యోతిరావు పూలే బడుగుబలహిన వర్గాల ఆశాజ్యోతి అని వైయస్సాఆర్ సిపి మండల కన్వీనర్ ఏకుల ముసలారెడ్డి అన్నారు.శుక్రవారం మహాత్మజ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు జ్యోతిరావు పూలే ఓ సామాజిక ఉధ్యమకారుడని సమాజంలోని రుగ్మతలను పారద్రోలేందుకు తనదైన రీతిలో ఉధ్యమం చేసిన గోప్ప సంస్కర్త అని అన్నారు.చదువు మనిషిని సంపూర్ణంగా మార్చగలుజుతుందని బావించి ,విధ్య యొక్క విశిష్టతను చాటిచెప్పిన గోప్ప నాయకుడని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు కార్యకర్తలు పాల్గోన్నారు.

## బుర్రెడ్డి వారి పుష్పాలంకరణ వేడుకలలో పాల్గొన్న వైసిపి ఇన్చార్జి దద్దాల





**చంద్రశేఖరపురం,పెన్ పవర్ ఏప్రిల్ 11**

సియస్ పురం మండలం ముళ్లపాడు గ్రామానికి చెందిన బుర్రెడ్డి వెలుగొండరెడ్డి – లక్ష్మీకుమారి గార్ల కుమార్తె బుర్రెడ్డి అక్షితరెడ్డి పుష్పాలంకరణ వేడుకలలో కనిగిరి వైయస్ఆర్ సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ వేడుకలలో పులి చంద్రశేఖర్ రెడ్డి ,పులి రామిరెడ్డి,పులి వెంకట నారయణ రెడ్డి,తోట శ్రీను యాదవ్,గుడిపాటి శ్రీనివాస్ రెడ్డి ,గుడిపాటి రామి రెడ్డి, వెలుతుర్ల వెంకటరెడ్డి, ఎంపీటీసీ బైరెడ్డి తిరుపతిరెడ్డి, వైసీపీ జిల్లా టీయూసీ అధ్యక్షులు మితికల గురవయ్య ,గౌస్,చిమకుర్తి మస్తాన్, మాదిరెడ్డి కోటిరెడ్డి, సర్పంచ్ బొట్ల చిరంజీవి, సర్పంచ్ సూరి పోగు ఆంటోనీ, ఎంపీటీసీ మన్నేపల్లి పెద్దన్న, బండారు దేవరాజు, యువజన విభాగం అధ్యక్షులు వాకమళ్ల రాజశేఖర్ రెడ్డి,డాక్టర్స్ విభాగం అధ్యక్షులు డాక్టర్ ఆవుల కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ గోబ్బిళ్ల శ్రీనివాస్ యాదవ్, మాజీ సేవాదళ్ అధ్యక్షులు ముల్లంగి శ్రీహరి రెడ్డి,విద్యార్థి విభాగం అధ్యక్షులు సంగటి మహేంద్ర రెడ్డి తదితరులు పాల్గొని ఆశీర్వదించారు.

## పొదిలిలో మోటారు సైకిళ్ళ దొంగ అరెస్టు

### చోరీ చేసిన మోటారు సైకిళ్లను స్వాధీన పరుచుకున్న పోలీసులు





**పొదిలి, పెన్ పవర్, ఏప్రిల్ 11**

పొదిలి పోలీసులు శుక్రవారం నాడు ఒక మోటారు సైకిళ్ల దొంగను అరెస్టు చేశారు అతని వద్ద నుండి చోరీ చేసిన ఏడు మోటార్ సైకిల్ ను కూడా స్వాధీనపరుచుకున్నారు పొదిలికి చెందిన జి మణికంఠ అనే వ్యక్తి రెస్టారెంట్లలో వంట మాస్టర్ గా పనిచేసేవాడు అయితే అతను త్రాగుడు, గంజాయి లాంటి వ్యసనాలకు అలవాటు పడి దొంగతనాలకు పాల్పడుతున్నాడని పొదిలి పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ వివేమన చెప్పారు కొంతకాలం నుండి మణికంఠ దొంగతనాలకు పాల్పడుతూ పోలీసుల కళ్ళు కప్పి తప్పించుకు తిరుగుతున్నాడని ఎస్సై తెలిపారు కాగా శుక్రవారం నాడు పట్టణంలోని పొగాకు బోర్డు కార్యాలయం సమీపంలో నిందితుడిని పట్టుకొని అతని వద్ద నుండి ఏడు మోటర్ సైకిల్ కూడా స్వాధీన పరుచుకోవడం జరిగిందని ఎస్ ఐ వేమన చెప్పారు అరెస్టు చేసిన నిందితుడిని స్థానిక కోర్టుకు హాజరు పరుస్తున్నామని ఎస్ ఐ చెప్పారు నిందితుడు మణికంఠ చోరీకి పాల్పడ్డ మోటార్ సైకిల్ విలువ సుమారు నాలుగు లక్షల 30 వేల వరకు ఉంటుందని ఎస్ ఐ వేమన చెప్పారు

## ఏరియా వైద్యశాలను సందర్శించిన భాజపా నాయకులు



**కందుకూరు పెన్ పవర్, ఏప్రిల్ 11**

అర్బన్ ఏరియా వైద్యశాలని కందుకూరు పట్టణ భాజపా నాయకులు సందర్శించి ప్రజల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తదనంతరం వైద్యాధికారి డాక్టర్ ఇంద్రాణి ని హాస్పిటల్లో కావలసిన పరికరాలు అడిగి తెలుసుకున్నారు. సింగరాయకొండ కి రాష్ట్ర వైద్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ వస్తున్న సందర్భంగా వినతిపత్రం ఇవ్వటానికి భాజపా నాయకులు తరలి వెళ్ళనున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు మన్నేపల్లి వరప్రసాద్, సీనియర్ నాయకులు ఏరియా ఆసుపత్రి కమిటీ మెంబర్ మువ్వల భూషయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి చుండి మురళీధర్, పట్టణ కార్యదర్శి యద్దనపూడి శ్రీధర్, వలేటివారిపాలెం మండల మాజీ అధ్యక్షుడు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## పోషకాహారలపై తల్లిదండ్రులకు అవగాహనా

**పొన్నలూరు పెన్ పవర్ ఏప్రిల్ 11**

మండలంలోని పాత సింగర్ బొట్లపాలెం గ్రామంలో శుక్రవారం అంగన్వాడి సూపర్వైజర్ రమాదేవి అధ్యక్షతన పోషణ పక్వాడ పోషకాహారాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రమాదేవి మాట్లాడుతూ పోషణ పక్వాడ మరియు న్యూట్రి గార్డెన్ కార్యక్రమాలు పోషకార లోపాన్ని తగ్గించడానికి ప్రజలకు పోషకాహారం గురించి అవగాహన కల్పించడం ముఖ్య ఉద్దేశం అని అన్నారు. పోషకాహారానికి సంబంధించిన పండ్లు, కూరగాయలు ఔషధ మొక్కలను సాగు చేయటం, పోషణ పక్వాడ మరియు న్యూట్రి గార్డెన్ కార్యక్రమాల ద్వారా అంగన్వాడి కేంద్రాలలో పోషకాహార పక్షం నిర్వహించడం పోషకాహార తోటలను ఏర్పాటు చేయటం తదితర అంశాలను పిల్లల తల్లులకు తెలిపారు. అనంతరం గర్భిణీ స్త్రీలను పరీక్షలు నిర్వహించి వారికి తగుచూచనలు సలహాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ సుబ్బారావు, ఎం ఎల్ హెచ్ పి రాణి,ప్రసాదు, పి ,సునీత, పి అరుణ, గౌతమి, రామలక్ష్మి, ఆశా వర్కర్లు ఏఎన్ఎంలు పిల్లల తల్లులు పాల్గొన్నారు.





# నేటి నుంచి నెమలిగుండ్ల రంగన్న బ్రహ్మోత్సవాలు

## బ్రహ్మోత్సవాలకు కట్టుదిట్టమైన భద్రత: సిఐ రామకోటయ్య







**గిద్దలూరు పెన్ పవర్ ఏప్రిల్ 11**

రాచర్ల మండలం జేపీచెరువు గ్రామ సమీపంలోని పురాతన పవిత్ర ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ నెమలిగుండ్ల రంగనాయక స్వామి బ్రహ్మోత్సవాలు ఏప్రిల్ 12వ తేదీ నుంచి 15వ తేదీ వరకు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఏర్పాట్లు వేగంగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాల కార్యక్రమాలను ఉద్దేశించి రాచర్ల పోలీస్ స్టేషన్ లో గిద్దలూరు రూరల్ సీఐ రామకోటయ్య ఎస్సై కోటేశ్వరరావు మీడియా సమావేశం నిర్వహించారు. సమావేశంలో బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై సిఐ రామకోటయ్య వివరాలు వెల్లడించారు. మొత్తం 200 మందికి పైగా పోలీసు సిబ్బందితో భద్రత ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇటు రాచర్ల మీదుగా అటు అంబవరం మీదుగా వచ్చే వాహనాలకు ఆలయ సమీపంలో ప్రత్యేక పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అక్కడి నుంచి భక్తులను ఆటోలలో ఉచితంగా ఆలయం వద్దకు చేర్చడం జరుగుతుందని దర్శనం అనంతరం తిరిగి పార్కింగ్ స్థానాల వద్దకు చేర్చడం జరుగుతుందని అన్నారు. అలానే శ్రీ నెమలిగుండ్ల రంగనాయక స్వామి కళ్యాణం రోజున ప్రత్యేకంగా భద్రత ఏర్పాటు చేసినట్లు చెప్పారు. గతంలో అక్షింతల కోసం భక్తులు ఎగబడే వారని ఇకమీదట అటువంటి పరిస్థితులు లేకుండా బారికేడ్లు, క్యూ పద్ధతిని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అలానే నెమలి గుండంలో స్నానమాచరించేందుకు నిబంధనలు మేరకు మాత్రమే అనుమతి ఉంటుందని అన్నారు. బ్రహ్మోత్సవాలు విజయవంతంగా ముగిసేందుకు ప్రజలు స్వచ్ఛందంగా పోలీసులకు సహకరించాలని సిఐ రామకోటయ్య కోరారు కాకుండా నల్లమల లోని ఆలయ ప్రాంగణాన్ని , ఏర్పాటు చేసిన పార్కింగ్, బస్ స్టేషన్ , సీఐ రామకోటయ్య పరిశీలించి పోలీసుకు తగిన సూచనలు చేశారు . భక్తులకు ఎలాంటి అసౌకర్యం కగకుండా చూడాలని ఆదేశించారు.

## సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా పూలే జయంతి కార్యక్రమం

### పూలే విగ్రహానికి నివాళులర్పించిన సిపిఐ నాయకులు



**కందుకూరు పెన్ పవర్, ఏప్రిల్ 11:**

భారత సమాజంలో అణగారిన వర్గాలకు విద్యతోపాటు స్వేచ్ఛ స్వాతంత్రం హక్కుల స్వాలంబన కోసం తుది శ్వాస వరకు శ్రమించిన మహనీయుడు జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమం సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ నియోజవర్గ కార్యదర్శి బి సురేష్ బాబు ఆధ్వర్యంలో సిపిఐ నాయకులు కార్యకర్తలు పట్టణ పరిధిలో కోవూరు రహదారిలో గల పూలే విగ్రహానికి పూలమాలు వేసి ఘన నివాళు లర్పించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పోకూరి మాల కొండయ్య మాట్లాడుతూ ఆధునిక భారత సమాజంలో అణగారిన వర్గాల కు ఆ వర్గాల ప్రజలకు అండగా నిలబడిన బలహీనవర్గాల ముద్దుబిడ్డ పూలే అని కొనియాడారు. రెండు శతాబ్దాల క్రితం అంబేద్కర్ కన్నా ముందు భారత సమాజంలో బలహీన వర్గాలకు విద్య అందనంత దూరంలో ఉన్న నేపథ్యంలో పాఠశాలలు ఏర్పాటు చేసే అక్షర విజ్ఞానం అందించిన అపరా మేధావి పూలే అని కొనియాడారు. స్వయంగా తన భార్యతో మహిళలకు పాఠశాలలు పెట్టించి వంటింటికే పరిమితమైన మహిళల జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు పూలే అని అన్నారు. అలాంటి పూలే ఆశయాలను కొనసాగించాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఆనందమోహన్, దుర్గాప్రసాద్, బాల బ్రహ్మచారి, ఉప్పుటూరి మాధవరావు,అల్లూరి చంద్ర, పెయింట్ వర్కర్స్ యూనియన్ నాయకులు బిట్రా శీను, మద్దాల రాముడు, దమ్ము వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## యం.యల్.ఏ దామచర్ల కు శ్రీకృష్ణదేవరాయ సాహిత్య సమితి సత్కారం



**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు ఏప్రిల్ 11**

తెలుగు నూతన సంవత్సరాది శ్రీ విశ్వావసు నామ ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీకృష్ణదేవరాయ సాహిత్య సాంస్కృతిక సేవా సమితి కార్యవర్గం ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ ను శుక్రవారం నాడు ఆయన కార్యాలయంలో కలిసి శాలువా, జ్ఞాపిక ను అందజేసి పుష్పమాలతో ఘనంగా సత్కరించి, శుభాకాంక్షలు తెలిపింది. ఈ సందర్భంగా ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ మాట్లాడుతూ గత రెండు దశాబ్దాలుగా మన సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా ఉగాది కవితా మహోత్సవాలను నిర్వహిస్తున్న శ్రీకృష్ణదేవరాయ సాహిత్య సాంస్కృతిక సేవాసమితి బృందాన్ని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణదేవరాయ సాహిత్య సేవాసమితి అధ్యక్షులు కుర్రా ప్రసాద్ బాబు, నాగభైరవ కళా పీఠం అధ్యక్షులు డాక్టర్ ఆదినారాయణ, సింహాద్రి జ్యోతిర్మయి, నాళం నర్సమ్మ, బీరం అరుణ, తూము రాజేష్ పసుపులేటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు పాటించాలి







**పొన్నలూరు,పెన్ పవర్ ఏప్రిల్ 11**

స్థానిక పశువైద్యశాలను మరియు చౌటపాలెం పశు వైద్యశాలను శుక్రవారం జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి కె బేబీ రాణి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె పాడి రైతులతో మాట్లాడుతూ వేసకాలంలో పశువులను వేడి నుంచి కాపాడటానికి తగినంత నీరు అందించడం, నీడ గల ప్రదేశాల్లో ఉంచడం, పచ్చి మేత వేయటం మధ్యాహ్నం వేడిని నివారించడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలని, పశువులకు వడదెబ్బ తగలకుండా తగ సూచనలు సలహాలు తెలియపరిచారు. అనంతరం వెంకుపాలెంలో నూతనంగా నిర్మించబోతున్న పశువుల నీటి తొట్టెలను పరిశీలించి, చౌటపాలెంలో పశువుల మేతకు సంబంధించిన విత్తనాలను పాడి రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారులు పి కోటేశ్వరరావు , శివరామకృష్ణ,వెటర్నరీ అసిస్టెంట్ పి. మాల్యాద్రి పశు వైద్య సహాయకురాలు షేక్. ముబీనా తదితరులు పాల్గొన్నారు.

## అల్లినగరం హైస్కూల్లో ఘనంగా జ్యోతిరావు పూలే జయంతోత్సవ వేడుకలు

***జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన ప్రధానోపాధ్యాయులు దాసరి గురుస్వామి ఉపాధ్యాయులు. భరతమాత ముద్దుబిడ్డ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహిళల విద్యాభివృద్ధికి ఎనలేని కృషి చేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే. -జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు అందరు కృషి చేయాలి.***





**కొమరోలు పెన్ పవర్ ఏప్రిల్ 11.**

భరతమాత ముద్దుబిడ్డ ,బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, గొప్ప సామాజిక సంస్కర్త గా పేరు పొందిన జ్యోతిరావు పూలే ఆశయాలు ఆదర్శాలు మరువరానివని, ఆచరణ యోగ్యమైనవని కొమరోలు మండలం అల్లినగరం హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు దాసరి గురుస్వామి పేర్కొన్నారు.జ్యోతిరావు పూలే జయంతోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం అల్లినగరంలోని మునగనూరి వెంకటసుబ్బయ్య అండ్ సన్స్ హై స్కూల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఆ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి అధ్యక్షత వహించిన హెడ్మాస్టర్ గురుస్వామి జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు .అనంతరం ఆయన మాట్లాడుతూ, జ్యోతిరావు పూలే భరతమాత ముద్దుబిడ్డ, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ,గొప్ప సామాజిక సంస్కర్త ,మహిళా విద్యాభివృద్ధికి ఎనలేని కృషి చేసిన మహనీయుడని కొనియాడారు. సతీసహగమనం నిర్మూలనపై సంఘసంస్కర్త కందుకూరి వీరేశలింగంతో పాటు పోరాటం చేసిన మహనీయుడని తెలిపారు. జ్యోతిరావు పూలే ఆశయాలు ఆదర్శాలు నేటితరానికి ఆదర్శప్రాయమని, అందువల్ల ప్రతి ఒక్కరూ జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు కృషి చేయాలని పేర్కొన్నారు .ఆ కార్యక్రమంలో ఆ పాఠశాల ఉపాధ్యాయులు ఎన్ వి నారాయణ, కోటేశ్వరరావు, సుజాత ,చంద్రమోహన్, ప్రకాశరావు ,శివరాం ,గురువయ్య పాఠశాల సిబ్బంది పకీరయ్య, అశ్విని దేవి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం వాహనం లో సరుకులు పంపిణీ

### ఆనందం వ్యక్తం చేసిన గ్రామస్తులు

**చంద్రశేఖరపురం, పెన్ పవర్ ఏప్రిల్ 12**

చంద్రశేఖరపురం మండలం చింతపూడు పంచాయతీలోని కోమటిగుంట్ల గ్రామస్తులు రేషన్ బియ్యం వాహనం రావడంతో ఆనందం వ్యక్తం చేశారు. చింతపూడు పంచాయతీలోని కోమటిగుంట్ల, సి నాగులవరం గ్రామాలకు సుమారు 10 నెలల నుండి రేషన్ వాహనం రాక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఎం డి యు ఆపరేటర్ వాహనాన్ని నిలిపివేసి సరుకులు పంపిణీ చేయలేదు. కోమటిగుంట్ల , సి నాగులవరం గ్రామస్తులు చింతపూడు వెళ్లి రేషన్ బియ్యం తెచ్చుకుంటూ తీవ్ర ఇబ్బందులు పడేవారు. ఈ విషయాన్ని తెలుసుకున్న మాజీ సర్పంచ్





ముప్పాళ్ళ అనంతరాజు ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేయడంతో జీతం చెల్లించడం ఆపేశారు. వాహనం ద్వారా రేషన్ సరుకులు పంపిణీ చేసే ఏర్పాటు మాత్రం చేయలేదు. చింతపూడు మాజీ సర్పంచ్ అనంతరాజు సమస్యను కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కి తెలియపరిచారు. ఎమ్మెల్యే ఆదేశాలతో మరొక ఎండి యు ఆపరేటర్ ను ఏర్పాటు చేసి రేషన్ వాహనం పై సరుకులు పంపిణీ చేశారు.వాహనం ద్వారా రేషన్ బియ్యం పంపిణీ చేయడంతో ఆ గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# త్రాగునీటి చలివేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే ముత్తుముల

### పట్టణంలో శాశ్వత నీటి పరిస్కారానికి కృషి -పట్టణం సుందరికాకరణ చేస్తాం

### ప్రజాసమస్యల పరిస్కారమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

### ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి ఆశీస్సులు మెండుగా ఉన్నాయి !!!





**గిద్దలూరు పెన్ పవర్ ఏప్రిల్ 11**

గిద్దలూరు నగర పంచాయతీ ఆధ్వర్యంలో పట్టణంలోని నగర పంచాయతీ కార్యాలయం వద్ద, కుమ్మరాంకట్ట, రైల్వేస్టేషన్, ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఏర్పాటు చేసిన త్రాగునీటి చలివేంద్రాలను గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ప్రారంభించారు. వేసవి కాలం కావడంతో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఎమ్మెల్యే ఆదేశాల మేరకు నగర పంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్రాలను ఏర్పాటు చేశారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వేసవి కాలం కావడంతో గిద్దలూరు నియోజకవర్గంలో అధిక ఉష్ణోగ్రతల నమోదు అవుతున్నాయని ప్రజలు తప్పనిసరిగా త్రాగునీరు ఎక్కువగా త్రాగాలని, ప్రయాణికులు, ప్రజలు చలివేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలు ఆరోగ్యం పట్ల తగిన జాగ్రత్తలు తీసుకుంటూ ముఖ్యంగా వృద్దులు ఈ వేసవిలో సాయంత్రం వేళా బయటకు రావాలని సూచించారు. గిద్దలూరు లో శాశ్విత పరిస్కారానికి కృషి చేస్తామని, కాకుండా పట్టణ సుందరీ కరణ. పార్కుల ఏర్పాటుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని అందుకు , ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ ల ఆశీస్సులు మెండుగా ఉన్నాయన్నారు. దశల వారిగా అన్ని అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేస్తామన్నారు. ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. మంచి చేస్తున్న ప్రభుత్వాన్ని ఆదరించేయాలన్నారు. గత వైకాపా పాలన అంతా ఆరాచకాలతో సాగిందే తప్ప , అభివృద్ధి శూన్యం అన్నారు. కూటమి ప్రభుత్వం ఒకప్రక్క సంక్షేమం. మరోవైపు అభివృద్ధి రెండు రెండు కళ్ళుగా పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకటసుబ్బయ్య, మార్కెట్ యార్డ్ చైర్మన్ బాలయ్య పట్టణ అధ్యక్షులు, నగర పంచాయతీ కమిషనర్ శ్రీనివాసరావు పట్టణ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు, మహిళా కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## పొగాకు రైతులకు కనీస మద్దతు ధర ఇవ్వాల్సిందే



**పొన్నలూరు పెన్ పవర్ ఏప్రిల్ 11**

కొండేపి నియోజకవర్గంలోని టంగుటూరు మర్రిపూడి పొన్నలూరు కొండేపి మండలాల్లో పొగాకు రైతులకు కనీసం మద్దతు ధర దొరకక తీవ్ర నష్టాల్లో గురవుతున్నారని కొండేపి అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వినతి పత్రం కొండేపి ఎమ్మార్వో కార్యాలయంలో ఎమ్మార్వో మురళి కొండేపి అసెంబ్లీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి అరక కుమార్ కు శుక్రవారం నాడు సమర్పించారు. పొగాకు బోర్డు వేలం అధికారులు ఆర్భాటంగా క్వింటాకు 28 వేల రూపాయలు మొదటి రెండు రోజుల్లో ఇచ్చి వారం తిరగకముందే 24 వేల రూపాయలకు పడిపోయిందని ఇది కేవలం దళారులకు లబ్ధి చేకూర్చే కార్యక్రమం తప్ప వేరొకటి కాదు అని సతీష్ విన్నవించారు. పొగాకు కొనుగోలుదారులు వేరే రాష్ట్రంలో కొనుగోలు చేస్తున్నారని అందువలన ఇక్కడ రేట్లు తగ్గాయని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని ఈ వ్యవహారం మీద కలెక్టర్ జోక్యం చేసుకొని పొగాకు రైతులకు క్వింటాకు 28 వేల రూపాయలు వచ్చే విధంగా చొరవ చూపాలని పొగాకు రైతులను ఆదుకోవాలని సతీష్ కోరారు. ఈ కార్యక్రమంలో వామపక్ష నాయకులు సిపిఐ ఎంఎల్ వై చంద్రశేఖర్ సిపిఐ మండల కార్యదర్శి ఆర్ లక్ష్మి,సిపిఎం జిల్లా నాయకులు కేజీ మస్తాన్,కొండేపి మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుంటపల్లి శ్రీనివాసరావు,కొండేపి కాంగ్రెస్ ఎస్సీ సెల్ నాయకులు జి పోలయ్య తదితరులు పాల్గొన్నారు.

## గిద్దలూరుకు శాశ్విత నీటి పరిస్కారానికి రు.153.24 కోట్లు





**గిద్దలూరు పెన్ పవర్ ఏప్రిల్ 11**

గిద్దలూరు పట్టణానికి శాశ్వత నీటి సరఫరా కల్పించేందుకు ఏ ఐ ఐ బి ప్రాజెక్ట్ ద్వారా రూ.153.24 కోట్లు ప్రభుత్వం %స్త్ర. ం. ష్ట్రశి%. నెంబర్192, తేదీ 17.03.2025 ద్వారా విడుదల చేసింది. ఈ సందర్భంగా శాసన సభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి, పబ్లిక్ హెల్త్ డిపార్ట్మెంట్ ఎస్సి మోహన్ ఈ ఈ సంజయ్ ,డి ఈ ఆదాం షఫీ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు లతో సమావేశమై, నీటి వనరుల లభ్యత , నీటిని సరఫరా చేయుటకు అవసరమైన రూట్ మ్యాప్ పై సమీక్ష నిర్వహించారు. ఈ ప్రాజెక్ట్ పూర్తయిన అనంతరం గిద్దలూరు పట్టణ ప్రజలకు ఏడాది పొడవునా నిరంతరంగా మంచినీటి సరఫరా అందించనున్నదని తెలిపారు. ఎమ్మెల్యే ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడమే తమ ప్రధాన లక్ష్యమని, అభివృద్ధి పనులలో ఎలాంటి రాజీ లేదని తెలియజేశారు.

## వధూ వరులకు శిద్దా సుధీర్ ఆశీస్సులు



**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ ఏప్రిల్ 11**

ఒంగోలు పట్టణంలోని , గుంటూరు రోడ్ లో గల ఏ1 కన్వెన్షన్ కల్యాణ మండపం నందు ఉండవల్లి హరి చంద్రశేఖర్ మాధవి లత దంపతుల కుమార్తె వివాహ వేడుకలో శిద్దా సుధీర్ పాల్గొని నూతన వధూవరులను లక్ష్మీ శ్రావణి..అజయ్ వంశీ కృష్ణలకు శుభాశీస్సులు అంద జేశారు.

# జమిలి ఎన్నికలతో దేశానికి మేలు

### - ఒంగోలులోని ఎన్టీఆర్ కళాక్షేత్రంలో వన్ నేషన్

### - వన్ ఎలక్షన్' కార్యక్రమంలో వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ కామెంట్స్









**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ ఏప్రిల్ 11**

రాష్ట్రాల అసెంబ్లీలతోపాటు పార్లమెంటుకూ ఒకేసారి ఎన్నికలు జరగాల్సిన ఆవశ్యకత, ప్రయోజనాలు, పరిణామాల గురించి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖా మంత్రి సత్య కుమార్ యాదవ్ తన అభిప్రాయాలను వ్యక్తం చేసారు. 'ఒకే దేశం - ఒకే ఎన్నిక' ఈనాటిది కాదు. స్వాతంత్ర్యం వచ్చాక చాలా ఏళ్లపాటు దేశమంతా ఒకేసారి ఎన్నికలు జరిగాయి. ఆ తర్వాత రాజకీయ అస్థిరత వల్ల దేశంలో ఎక్కడో ఒకచోట ఏవో ఎన్నికలు జరుగుతూనే వచ్చే పరిస్థితి ఏర్పడింది. దీని ప్రభావం దేశాభివృద్ధిపై పడింది. ఈ క్రమంలోనే మళ్ళీ 'ఒకే దేశం- ఒకే ఎన్నిక'పై నలభై ఏళ్ల కిందటే చర్చ మొదలైంది. జీవన్ రెడ్డి కమిటీ నుంచి తాజాగా మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ కమిటీ వరకు నివేదికలు ఇచ్చాయి. 'జమిలి' ఎన్నికల నిర్వహణ వల్ల ఎదురయ్యే ప్రశ్నల్లో మొదటిది వ్యయం. 2019 సార్వత్రిక ఎన్నికలకు అయిన ఖర్చు రూ.60 వేల కోట్లు. గత ఎన్నికలకు అయిన ఖర్చు రూ.లక్షా 30 వేల కోట్లు. అంటే రూ.65 వేల కోట్లు పెరిగింది. అలాగే రాజకీయ పార్టీలకు అయ్యే లక్షల కోట్ల ఖర్చు అదనం. ఒకేసారి ఎన్నికలు నిర్వహించడం వల్ల అనవసర వ్యయం తగ్గించొచ్చు. ఆ డబ్బును ప్రజా సంక్షేమం కోసం వాడొచ్చు. మరోవైపు తరచూ ఎన్నికల నిర్వహణ వల్ల ఎలక్షన్ కోడ్ తో అభివృద్ధి కార్యక్రమాలకు అంతరాయం ఏర్పడుతోంది. అధికారులు ఎన్నికల ప్రక్రియలో భాగమవడం వల్ల పాలన కుంటుపడుతోంది. జమిలి ద్వారా ఈ సమస్యలు తగ్గించవచ్చు. జమిలి ఎన్నికల ద్వారా రాష్ట్రాల హక్కులకు, ఆధిపత్యానికి గండి పడుతుందనేది మరో వాదన. నిజానికి రెండో సార్వత్రిక ఎన్నికల సమయంలోనే కేరళలో కమ్యూనిస్టు ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ఆ తర్వాతి ఎలక్షన్లలో తమిళనాడులో అన్నాదురై పార్టీ అధికారంలోకి వచ్చింది, దీని వల్ల ఆయా రాష్ట్రాల హక్కులకు ఎలాంటి ఇబ్బందీ రాలేదు. సమాఖ్య స్ఫూర్తి దెబ్బతినలేదని స్పష్టం చేసారు. 'వన్ నేషన్ వన్ ఎలక్షన్'పై అనుమానాల్ని, అపోహల్ని తొలగించి ప్రజలందరి సమ్మతితోనే జమిలి ఎన్నికలు నిర్వహించాలనేది గౌరవ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ ప్రయత్నం. అందులో భాగంగానే 'ఒకే దేశం- ఒకే ఎన్నిక' గురించి ప్రజలందరికీ అవగాహన కల్పించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. 2034 నాటికి జమిలి ఎన్నికలు నిర్వహించాలనే ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు. ఒకవేళ ఏదైనా కారణం వల్ల ఏ రాష్ట్రంలో అయినా మధ్యలోనే ఎన్నికలు జరపాల్సి వస్తే మిగిలిన కాలానికి మాత్రమే ఎన్నికలు జరుగుతాయి. దీనివల్ల ప్రజాస్వామ్యానికి ఎలాంటి నష్టం లేదని మంత్రి సత్య కుమార్ యాదవ్ అభిప్రాయం వ్యక్తం చేసారు.

## అకాల వర్షంతో అన్నదాతకు భారీగా నష్టం

### కష్టాల్లో ఉన్న రైతుకు అండగా ఉంటాం సోమిరెడ్డి



**బ్యూరో రిపోటర్ పెన్ పవర్ నెల్లూరు - ఏప్రిల్ 11**

వెంకటాచలం మండలం ఇస్కపాళెం, ఈదగాలి, తాటిపర్తిపాళెం, పూడిపర్తి గ్రామాల్లో తడిచిన ధాన్యాన్ని శుక్రవారం సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పరిశీలించి రైతులకు ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిన్న రాత్రి కురిసిన అకాల వర్షానికి కళ్లాల్లో ఆరబెట్టిన ధాన్యం తడిచిపోవడానికి భాదాకరం అన్నారు. ఒక్కో గ్రామంలో వేలాది పుట్లు తడిచిపోయాయి అని ఇప్పుడు ఆ ధాన్యాన్ని ఆరబెట్టుకోవడానికి రైతులకు ఖర్చులు రెట్టింపవుతున్నాయి అని ధాన్యం కూడా రంగుమారి తక్కువ ధరకు అడిగే అవకాశం ఉంది అన్నారు. ఈ క్రమంలో సమస్యను ప్రభుత్వం దష్టికి తీసుకెళ్లి రైతులకు న్యాయం జరిగేలా చూస్తాం అన్నారు.

## పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించిన తహసిల్దార్



**కావలి రూరల్- పెన్ పవర్ ఏప్రిల్ 11**

మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి సందర్భంగా తహసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం జ్యోతిరావు పూలే చిత్రపటానికి తాహసిల్దార్ పి. శ్రవణ్ కుమార్ పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజానికి, మహిళ అభ్యున్నతికి, అంటరానితనం రూపుమాపేందుకు నిరంతరం పోరాడిన యోధుడు జ్యోతిరావు పూలే అన్నారు. ఆయన ఆశయాలు కొనసాగిద్దామని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది ఉద్యోగులు పాల్గొన్నారు.

## జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించిన సోమిరెడ్డి



**బ్యూరో రిపోర్టర్ పెన్ పవర్ నెల్లూరు- ఏప్రిల్ 11**

జ్యోతిరావు పూలే 198 వ జయంతి సందర్భంగా నెల్లూరు మినీ బైపాసురోడ్డులోని ఆయన విగ్రహానికి శుక్రవారం సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్ణ, కుల, లింగ వివక్షపై పోరాటం చేపట్టి ప్రజలను చైతన్యవంతం చేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే అన్నారు. ఆయన జయంతి సందర్భంగా సమాజానికి జ్యోతిరావు పూలే అందించిన సేవలను అందరం స్మరించుకుందాం అన్నారు.

# మహాత్మ జ్యోతిరావు పూలే కు ఘనమైన నివాళులర్పించిన తెదేపా నాయకులు




**పామూరు, పెన్ పవర్,ఏప్రిల్11.**

నిమ్న కులాలకు మార్గదర్శకులు జ్యోతిబా పూలే జయంతి సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వం ఉన్నత పాఠశాల దగ్గర ఉన్న విగ్రహానికి తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు, తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి జ్యోతిబా పూలే విగ్రహానికి పూలమాలలతో ఘనమైన నివాళు లర్పించారు .ఈ సందర్భంగా పువ్వాడి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే అసలు పేరు గోవిందా రావు పూలే అని మానవజాతికి అదేవిధంగా మహిళా జాతికి పేరు ప్రఖ్యాలు తెచ్చిన వ్యక్తి, జ్యోతిబాపూలే అని కొనియాడారు. మహిళలు ప్రతి ఉద్యోగాలలో ముందడుగు లో ఉన్నారంటే ఆయన ఇచ్చిన నీ నాదమే ఆయన అన్నారు. ఆయన పుట్టింది మహారాష్ట్రలో ఏప్రిల్ 11వ తేదీ 18 27వ సంవత్సరం జన్మించడం జరిగింది. అదే విధంగా సోషల్ సర్వీస్ ఆక్టివిటీస్,అడుగంటిన కులాలను ముందు నడిపించే ఆలోచనతో, ముందుకు తెచ్చిన వ్యక్తి జ్యోతిబా గోవిందరావు పోలే ఇప్పుడు యువకులు, ఆయన ఆశయాలతో ముందుకు నడవాలని భారతదేశాన్ని అగ్రరాజ్యంగా నిలబెట్టాలని నేటి యువతకు హూ ఆర్ యు వెంకటేశ్వర్లు కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా హరిహర క్షేత్రం

# వార్షికోత్సవ వేడుకలు

- వేద పండితుల మంగళ శాసనాలలో వార్షికోత్సవ వేడుకలకు అంకురార్పణ
- ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీమంత్రి శిద్దా రాఘవరావు దంపతులు,శిద్దా పాండురంగారావు దంపతులు, శిద్దా సుధాకర్ దంపతులు, శిద్దా సుధీర్ కుమార్ దంపతులు, శిద్దా, శిద్దా బాలాజీ దంపతులు, శిద్దా సురేష్ దంపతులు
- భక్తి శ్రద్ధలతో శ్రీ అయ్యప్పస్వామి మహా పడి భజన



**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ ఏప్రిల్ 11**

శ్రీ హరిహర క్షేత్రం ప్రతిష్ఠించి 18 సంవత్సరాలు పూర్తి చేసుకొని 19 వ వార్షికోత్సవంలోకి అడుగుపెట్టిన సందర్భంగా ఆగమ విశారద కృష్ణ శర్మ బృందం ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం వార్షికోత్సవ వేడుకలు తొలి రోజు ఘనంగా నిర్వహించారు. వేద పండితుల నిర్వహణలో గోపూజ,బ్రాహ్మణ అనుజ్ఞ జ్యోతి ప్రజ్వలన, మహా గణపతి పూజ, క్షేత్ర ప్రతిష్టిత దేవతామూర్తులకు పంచ వింశతి కలశ స్నపన అనంతరము తత్త దేవతా మూల మంత్ర హవన పూర్వకముగా ప్రాయశ్చిత్త హోమములు నిర్వహించారు. మహాగణపతి,విష్వక్సేన ఆరాధనలు, పుణ్యాహవాచన, పంచగవ్యప్రాసన మార్జనలు,రక్ష సూత్రధారణ,ఆచార్య రుత్విజవరణలు,విహిత మంటపార్చన, మృత్సంగ్రహణము, అంకురారోహణ, ప్రధాన దేవతా వాహనాదులు, సర్వతో భద్ర మండప ఆవాహన, ప్రధాన కలశ స్థాపన,అగ్నిమధన, అగ్ని ప్రతిష్ఠ,శ్రీ చక్ర నవర్చన,మహా విద్యా పారాయణ, చండి సప్త సతి పారాయణ హవనాదులు, శ్రీ సుదర్శన మన్యు సూక్త హవనాదులు నిర్వహించారు.

తొలుత ఆలయ అర్చకులు, వేద పండితులు శిద్దా రాఘవరావు దంపతులకు మంగళ వాయిద్యాలు,వేద మంత్రాలతో పూర్ణ కుంభ స్వాగతం పలికారు. అనంతరం శిద్దా రాఘవ రావు దంపతులు కుటుంబ సభ్యులతో కలసి క్షేత్రంలో కొలువైఉన్న సర్వ దేవతా మూల విరాట్టులకు విశేష పూజలు నిర్వహించారు. 19 వ వార్షికోత్సవం సందర్భంగా శ్రీ హరిహర క్షేత్రం సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఆధ్యాత్మిక వాతావరణం ఉట్టిపడేలా మూల విరాట్టులకు విశేషపూల అలంకారాలు,విద్యుత్ దీపాలు, మామిడి తోరణాలతో శోభాయమానంగా తీర్చి దిద్దారు. ఆధ్యాత్మిక వాతావరణ శోభతో శ్రీ హరిహర క్షేత్రం నెలకొంది.

వైభవంగా శ్రీ హరిహర సుత అయ్యప్పస్వామి వారి అష్టాదశ సోపాన పడి పూజ కార్యక్రమం.

హరిహర క్షేత్రం 19 వ వార్షికోత్సవం సందర్భంగా మాజీమంత్రి శిద్దా రాఘవరావు దంపతులు, శిద్దా పాండురంగారావు దంపతులు ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి ప్రముఖ వేద పండితులు ఆగమ విశారద కృష్ణ శర్మ నిర్వహణలో అయ్యప్పస్వామి మహా పడి పూజ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు .సాక్ష్యాత్తూ శబరిమల సన్నిదానం తలపించె రీతిలో అయ్యప్పస్వామి మహా పడి పూజ కార్యక్రమంలో అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. స్వామి శరణం అయ్యప్ప స్వామి శరణ ఘోషతో శ్రీ హరిహర క్షేత్రం శబరిమలను తలపించింది.

మహా పడి భజన అనంతరం మాజీమంత్రి శిద్దా రాఘవరావు మాట్లాడుతూ శ్రీ హరిహర క్షేత్రం 19 వ వార్షికోత్సవం . దేవ దేవుని ఆశీస్సులతో వార్షికోత్సవ వేడుకలు శనివారం నాడు అనేక విశేష పూజా కార్యక్రమాలు నిర్వహిస్తూన్నట్లు తెలిపారు.దేవ దేవుని అనుగ్రహముతో విశేష పూజా కార్యక్రమాలకు అంకురార్పణ చేసినట్లు తెలిపారు. శివ కేశవులు కొలువై ఉన్న శ్రీ హరి హర క్షేత్రం 19 వ వార్షికోత్సవం సందర్భంగా వేద పండితులు, రుత్వికులు ఆధ్వర్యంలో శనివారం మహా పూర్ణాహుతి, మహా కుంభాబిషేకం, క్షేత్ర దేవతలకు అభిషేకాలు, ఉత్సవ మూర్తుల నగరోత్సవం, రాత్రి కి శివ పార్వతుల శాంతి కల్యాణం వేద పండితుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు అందరూ పాల్గొని క్షేత్ర దర్శనం చేసుకుని స్వామి వారి దర్శనం, ఆశీస్సులు తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామి వారి కృపకు పాత్రులు కావలసినదిగా కోరారు. శ్రీ హరిహర క్షేత్రం అర్చకులు భక్తులకు తీర్థప్రసాదాలు అందచేశారు.శిద్దా వెంకటేశ్వర్లు, వెంకట సుబ్బమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో వార్షికోత్సవానికి విచ్చేసిన భక్తులకు, ఉచిత బస్, అన్నదాన సంతర్పణ కార్యక్రమం నిర్వహించారు.













# వేంపాడు గ్రామంలో హెూం మంత్రి అనిత మార్నింగ్ వాక్

**అనకాపల్లి: పెన్ పవర్:** నక్కపల్లి మండలం వేంపాడులో హెం మంత్రి అనిత శుక్రవారం ఉదయం మార్నింగ్ వాక్ చేసారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి,నివాళులు అర్పించారు. వాకింగ్ చేస్తూ ప్రజల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. మార్నింగ్ వాక్ లో అన్ని వర్గాల ప్రజలను ఆప్యాయంగా పలకరించారు. వేంపాడు ప్రజలుఅడుగడుగున మంత్రికి హారతులతో స్వాగతం పలికారు. వేంపాడులో సీసీ రోడ్డు అవసరమని మంత్రి గుర్తించారు. వేంపాడు రామాలయం వీధిలో సీసీ రోడ్డు వేయాలని అధికారులను ఆదేశించారు.

# చెన్నై డైరక్టర్లకు ఏమైంది

**చెన్నై, ఏప్రిల్ 11, పెన్ పవర్:** ఇండియన్ సినిమా ఇండస్ట్రీలో తెలుగు హీరోల హవా ఎక్కువైపోయింది. బాలీవుడ్ హీరోలను డామినేట్ చేస్తూ మన హీరోలు వరుస సక్సెస్ లను సాధించడమే కాకుండా వాళ్లకంటు ఒక సపరేట్ ఇమేజ్ ను కూడా క్రియేట్ చేసి పెట్టారు. ఇక రాజమౌళి ప్రభాస్ చేసిన బాహుబలి( సినిమాతో తెలుగు సినిమా స్థాయి అనేది అమాంతం పెరిగింది. ఇప్పటివరకు ఏ ఒక్క పాన్ ఇండియా సినిమా వచ్చినా కూడా తెలుగు సినిమాలు క్రియేట్ చేస్తున్న రికార్డులను బ్రేక్ చేయలేకపోతున్నాయి. ఇక ఇలాంటి క్రమంలోనే ఇండియాలో ఉన్న ప్రతి ఒక్క దర్శకుడు కూడా మన హీరోలతో సినిమాలు చేయడానికి ఆసక్తి చూపిస్తూ ముందుకు సాగుతున్నారు. మరి మన హీరోలు వాళ్ళ కథలు నచ్చితే ఇతర భాషల్లో ఉన్న దర్శకులకు అవకాశాలను ఇస్తున్నారు. ముఖ్యంగా తమిళ్ దర్శకులకు ఎక్కువగా అవకాశాలను ఇస్తూ ముందుకు సాగుతున్నారు%ెూ% ఇక ఈ మధ్యకాలంలో మన హీరోలతో తమిళ్ దర్శకులు చేసిన సినిమాలేవి కూడా పెద్దగా సక్సెస్ అయితే సాధించలేకపోతున్నాయి%ెూ% పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా వచ్చిన బ్రో సినిమాని తమిళ్ డైరెక్టర్ అయిన సముద్ర ఖనిడైరెక్ట్ చేశాడు.ఈ సినిమా ఆశించిన మేరకు విజయాన్ని సాధించలేదు. ఇక దాంతోపాటుగా రీసెంట్ గా శంకర్ డైరెక్షన్ లో రామ్ చరణ్ హీరోగా వచ్చిన 'గేమ్ చేంజర్' సినిమా కూడా ఈ సంవత్సరం సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చి ఆశించిన మేరకు విజయాన్ని సాధించకపోవడమే కాకుండా రామ్ చరణ్ కు బ్యాడ్ నేమ్ కూడా తీసుకొచ్చింది%ెూ%మరి ఇలాంటి క్రమంలో ప్రస్తుతం అల్లు అర్జున్ అట్లీ తో సినిమా చేస్తున్నాడు. మరి ఈ సినిమా ఎంతవరకు సక్సెస్ సాధిస్తుంది. అల్లు అర్జున్ కెరీయర్ ను ఎంతవరకు ముందుకు తీసుకెళ్తుంది. ఆయనకి ఇండియా సినిమా ఇండస్ట్రీ లో ఒక స్టాండర్డ్ అయితే ఉంది. మరి ఆ స్టాండర్డ్ ని అందుకొని ఈ సినిమా ముందుకు సాగుతుందా లేదంటే బాక్సాఫీస్ వద్ద భారీగా బోల్తా కొడుతుందా అనేది కూడా ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది%ెూ%ఇక రీసెంట్ గా అల్లు అర్జున్ బర్త్ డే సందర్భంగా ఈ సినిమాకు సంబంధించిన ఒక వీడియోని రిలీజ్ చేశారు. మొత్తానికైతే ఈ సినిమా తొందర్లోనే రెగ్యులర్ షూట్ జరుపుకోబోతుంది అనే హింటు కూడా ఇచ్చారు. మరి ఏది ఏమైనా కూడా ఈ సినిమాతో అల్లు అర్జున్ ఎలాంటి సక్సెస్ ని సాధిస్తాడు. పుష్ప 2 సినిమాను మించి భారీ విజయాన్ని అందుకుంటాడా? లేదా అనేది తెలియాలంటే మాత్రం ఈ సినిమా రిలీజ్ అయ్యేంతవరకు వెయిట్ చేయాల్సిందే.

# 2026 తెలుగు హీరోలదే హవా



**హైదరాబాద, ఏప్రిల్ 11, పెన్ పవర్:** ఇప్పటివరకు తెలుగు సినిమా ఇండస్ట్రీలో ఉన్న చాలామంది నటులు వాళ్ళను వాళ్ళు స్టార్లుగా ఎస్టాబ్లిష్ చేసుకోవడానికి అహర్నిశలు ప్రయత్నమైతే చేస్తున్నారు. ఇక పాన్ ఇండియాలో తెలుగు సినిమా ఇండస్ట్రీ నెంబర్ వన్ పొజిషన్ కి చేరుకుంటుంది అంటూ మన హీరోలు చాలా కాన్ఫిడెంట్ ను వ్యక్తం చేస్తున్నారు. రాబోయే వరుస సినిమాలతో భారీ విజయాలను అందుకోవాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లుగా తెలుస్తోంది%ెూ%సినిమా ఇండస్ట్రీలో ఉన్న ప్రతి హీరో కూడా ప్రస్తుతం చాలా బిజీగా ఉన్నారు. ఒక్కో హీరో చేతిలో రెండు మూడు ప్రాజెక్టులు ఉండడమే కాకుండా మరికొన్ని కథలను వింటూ వాళ్ళందరిని లైన్ లో పెట్టే ప్రయత్నమైతే చేస్తున్నారు. ఇక దాదాపు రెండు నుంచి మూడు సంవత్సరాల వరకు మన స్టార్ హీరోలందరు బిజీగా ఉన్నారు. ఇక వరుసగా వాళ్ళు కమిట్ అయిన సినిమాలను చేసుకుంటూ ముందుకు సాగుతూ తమదైన రీతిలో సత్తా చాటుకోవాలనే ప్రయత్నం చేస్తున్నారు. ఇక 2026వ సంవత్సరంలో తెలుగు సినిమా ఇండస్ట్రీ నుంచి వచ్చే సినిమాలు పాన్ ఇండియాను షేక్ చేయబోతున్నాయి అంటూ కొంతమంది సినిమా మేధావులు సైతం వాళ్ళ అభిప్రాయాలను తెలియజేస్తున్నారు. నిజానికి 2026 వ సంవత్సరంలో ఏ సినిమాలు వస్తున్నాయి అనేది మనం ఒకసారి తెలుసుకునే ప్రయత్నం చేద్దాం.2026 సంవత్సరం ప్రారంభం లో సంక్రాంతి కానుకగా మెగాస్టార్ చిరంజీవి హీరోగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో వస్తున్న సినిమాను రిలీజ్ చేస్తున్నారు. కాబట్టి ఈ సినిమాతో స్టార్టింగ్ లోనే భారీ విజయాన్ని దక్కించుకొని సినిమా ఇండస్ట్రీకి మంచి బూస్టప్ ని ఇవ్వాలనే ఉద్దేశ్యంలో దర్శకుడు అనిల్ రావిపూడి, చిరంజీవి ఉన్నట్టుగా తెలుస్తోంది%ెూ%ఇక ఎన్టీఆర్ ప్రశాంత్ నీల్ కాంబినేషన్ లో వస్తున్న సినిమాను కూడా సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు. ఈ సినిమా ఇండియన్ సినిమా ఇండస్ట్రీలో పెను రికార్డులను క్రియేట్ చేస్తూ ముందుకు సాగుతుందని సినిమా మేకర్స్ మంచి కాన్ఫిడెంట్ తో ఉన్నారు%ెూ%ఇక మార్చి లో రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు డైరెక్షన్ లో వస్తున్న 'పెద్ది' సినిమాను రిలీజ్ చేస్తున్నారు. ఇక దాంతోపాటుగా నాని హీరోగా శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో వస్తున్న 'ప్యారడైజ్' సినిమాని కూడా రిలీజ్ చేస్తుండడం విశేషం%ెూ%ఇక ఈ రెండు సినిమాల మీద భారీ బజ్ అయితే ఉంది%ెూ%2026 సమ్మర్ కానుకగా ప్రభాస్ హీరోగా హను రాఘవపూడి దర్శకత్వంలో వస్తున్న 'ఫౌజీ ' సినిమాని తీసుకొస్తున్నారు. ఇక ఇయర్ ఎండింగ్ లో అల్లు అర్జున్ హీరోగా అట్లీ డైరెక్షన్ లో సినిమాని ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఇక మొత్తానికైతే 2026వ సంవత్సరంలో మన స్టార్ హీరోలందరు భారీ విజయాలను సాధించి పాన్ ఇండియాని షేక్ చేయాలని చూస్తున్నారు.ఇక ఒకరి తర్వాత ఒకరు కలెక్షన్ల సునామీని సృష్టించి తెలుగు సినిమా స్థాయి ఏంటో ప్రపంచవ్యాప్తంగా తెలియజేయడానికి సన్నద్ధమవుతున్నట్టుగా తెలుస్తోంది%ెూ% మొత్తానికైతే మూవీ లవర్స్ కి 2026వ సంవత్సరం మంచి ఎంటర్ టైన్ మెంట్ ను ఇవ్వబోతుందనేది మాత్రం చాలా స్పష్టంగా తెలుస్తోంది.

# పట్టణాల్లో పెరిగిన ఆస్తి పన్ను




**కాకినాడ, ఏప్రిల్ 11, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ పట్టణాలలో ఆస్తి (ఇంటి) పన్నులు పెరగడం వల్ల ప్రజలపై రూ. 320 కోట్లకు పైగా భారం పడుతోందని పట్టణ పౌర సమాఖ్య ఆరోపించింది. గత ఐదు సంవత్సరాలలో 100% పన్ను భారం పెరిగిందన్నారు. మోడీ ప్రభుత్వం ఆదేశాల మేరకు ఆస్తి విలువ ఆధారిత ఇంటి పన్ను విధానాన్ని వైసీపీ సర్కార్ ప్రవేశపెట్టిందని, పన్ను విధానాన్ని సమీక్షిస్తామని, పన్ను పెంచబోమని మాట ఇచ్చి, కూటమి ప్రభుత్వం తప్పిందని ఆరోపించారు.ఏపీలో మరోసారి గుట్టు చప్పుడు కాకుండా పన్ను పెంచారని, ఎన్నికలకు ముందు హామీ ఇచ్చిన విధంగా పన్ను పెంపు రద్దు చేయాలని, ఆస్తి విలువ ఆధారిత పన్ను విధానం చట్టం, జీవో రద్దు చేయాలని, ఆస్తి పన్ను పెంపుపై రాష్ట్ర వ్యాప్త ఆందోళన చేపడతామని పట్టణ పౌర సమాఖ్య హెచ్చరించింది.2025బి 26 సంవత్సరాలకు సంబంధించి రాష్ట్రంలోని అన్ని నగరపాలక సంస్థలు, మున్సిపాలిటీలలో ఆస్తి( ఇంటి) పన్నును గుట్టు చప్పుడు కాకుండా ప్రభుత్వం పెంచిందని, గత సంవత్సరంతో పోల్చితే 15%, 2020బి21 సంవత్సరంతో పోలిస్తే 30% ఇంటి పన్ను పెరిగిందని పౌర సమాఖ్య కన్వీనర్ బాబురావు వివరించారు. దీనివలన 320 కోట్ల రూపాయల భారం గృహ యజమానులపై పడుతుందని, 2020వ సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వ ఆదేశాలకు లొంగిపోయి నాటి వైసిపి ప్రభుత్వం అద్దె విలువ ఆధారిత పన్ను విధానం స్థానంలో ఆస్తి విలువ ఆధారిత ఇంటి పన్ను విధానాన్ని ప్రవేశపెట్టిందని ఆరోపించారుప్రజలు వ్యతిరేకించినా చట్ట సవరణ చేసిందని, దానికనుగుణంగా జీవో 198 విడుదల చేసిందని ప్రతి సంవత్సరం 15% పన్ను పెంచే విధంగా ఆదేశాలు ఇచ్చారని ఆరోపించారు. 2021-22 ఆర్థిక సంవత్సరం నుండి ప్రతి సంవత్సరం 15% పన్ను పెంచుతూ వచ్చారని, దానిపై పౌర సంఘాలు ఎన్నో ఆందోళనలు చేసినా గత ప్రభుత్వం లెక్క చేయలేదన్నారు.ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి ఆస్తి విలువ ఆధారిత పన్ను విధానాన్ని సమీక్షిస్తామని, పన్నులు పెంచబోమని హామీ ఇచ్చారు. మేనిఫెస్టోలో పేర్కొన్నారని, 2024-25 సంవత్సరంలో కూడా పన్ను పెంపు కొనసాగిందని, 2024 ఏప్రిల్ నుండే పన్నులు పెరిగినందున, ఆ సంవత్సరం తగ్గించలేకపోయామని కూటమి ప్రజాప్రతినిధులు ప్రకటించారని గుర్తు చేశారు. ఈ సంవత్సరం పన్నుల పెంపుదల ఉండదని ప్రజలందరూ భావించారని, కానీ 2025 బి26 ఆర్థిక సంవత్సరానికి గుట్టు చప్పుడు కాకుండా పన్నులు పెంచడం శోచనీయమన్నారు.ఆన్ లైన్ లో పన్ను పెంచుతూ డిమాండ్ రూపొందించారని కూటమి ప్రభుత్వం మాట తప్పిందని, ప్రజలకు నమ్మకద్రోహం చేసిందని ఆరోపించారు. రాష్ట్రంలో ప్రజలు భారాలు మోయలేని స్థితిలో ఉన్నారని, భారాలు వేయబోమని ముఖ్యమంత్రి చంద్రబాబు పదేపదే ప్రకటించారు. కానీ దానికి భిన్నంగా ఒకేసారి 320 కోట్ల రూపాయల భారం వేయటం గర్హనీయమన్నారు.2020-21 సంవత్సరంతో పోలిస్తే ఇప్పటికీ 100% పన్నులు పెరిగాయి. గతంలో ఐదు సంవత్సరాలకు ఒకసారి మాత్రమే పన్ను పెంపుదల ఉండేది. కానీ 5 సంవత్సరాల నుండి ప్రతి సంవత్సరం పన్నులు పెంచడం దుర్మార్గమన్నారు. ప్రతి సంవత్సరం స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ విలువల కొరకు భూముల విలువలను ప్రభుత్వం పెంచుతున్నది. దీని ఆధారంగా ఇంటి పన్నులు నిరంతరం పెరుగుతూనే ఉంటాయి. ఈ పన్నుల పెంపు భారం గృహ యజమానులపైనే కాకుండా పరోక్షంగా అద్దెదారులపై కూడా పడుతుందన్నారు.మరోవైపు కొత్తగా ఇళ్ళు, భవనాలు నిర్మించుకునేవారు, గదులు అదనంగా కట్టుకునే వారిపై పూర్తి ఆస్తి విలువ ఆధారంగా ఇంటి పన్ను వేస్తున్నారు. సవరిస్తున్నారు. దీంతో మరింత భారం పడుతున్నదన్నారు.ప్లాన్ ప్రకారం ఇళ్ల నిర్మాణాలు జరగలేదని, అదనపు కట్టడాలు నిర్మాణం జరిగాయని పేరు చెప్పి,%దీ=రా% లో రెగ్యులరైజ్ అయిన వాటిని అక్రమ కట్టడాలుగా గుర్తించి ఇంకా అదనంగా 50% పన్ను వేస్తున్నారు. ఈ రూపంలో 100 % నుండి 500% వరకు కొన్ని పట్టణాల్లో కొంతమందికి పన్నులు పెరిగాయన్నారు.పన్ను చెల్లింపు ఒక నెల ఆలస్యమైనా 24 శాతం వడ్డీ.. పెనాల్టీ రూపంలో వసూలు చేయటం అన్యాయమని 30 శాతం వరకు ఇంటి పన్ను పెంచి ఈ నెలాఖరు లోపల పన్ను చెల్లిస్తే ఐదు శాతం రాయితీ ఇస్తామని ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వటం మోసపూరితమని ఆరోపించారు. పన్ను పెంచిన విషయం మరుగుపరిచి ,ఐదు శాతం రాయితీ గురించి చెప్పటం వంచించటమేనని పన్నులు పెరిగాయని గుర్తించాలన్నారు.తక్షణమే ముఖ్యమంత్రి జోక్యం చేసుకొని పెంచిన పన్ను రద్దు చేయాలి. విలువ ఆధారిత ఇంటి పన్ను విధానం పూర్తిగా చట్టం 44/2020, జీవో 198 రద్దు చేయాలి. హామీ నిలబెట్టుకోవాలని, పలు పట్టణాల్లో గత నాలుగైదు ఏళ్లలో అడ్డగోలుగా పెంచిన పన్నులపై సమీక్ష చేయాలి. గతంలో జరిగిన తప్పులను సవరించాలని డిమాండ్ చేశారు.

# ఎన్ ఐఏ అధికారుల అదుపులో రాణా

**ముంబై, ఏప్రిల్ 11, పెన్ పవర్:** ముంబైలో జరిగిన 26/11 ఉగ్రవాద దాడులకు ప్రధాన సూత్రధారి, ఉగ్రవాది తహవ్వూర్ హుస్సేన్ రాణా ఎట్టకేలకు భారతదేశానికి తిరిగి వచ్చాడు. భారతదేశానికి చేరుకున్న తర్వాత అతన్ని కోర్టులో హాజరుపరిచారు. పాటియాలా హౌస్ కోర్టు రాణాను 18 రోజుల రిమాండ్‌కు పంపింది. ఐఎస్ఐలో పనిచేసి, లష్కరే తోయిబా, హర్కత్-ఉల్-జిహాదీ ఇస్లామీ వంటి ఉగ్రవాద సంస్థలతో సంబంధం కలిగి ఉన్న తహవ్వూర్ రాణాను ప్రత్యేక విమానంలో భారతదేశానికి తీసుకువచ్చారు. గురువారం రాత్రి 7 గంటల ప్రాంతంలో భారతదేశానికి చేరుకున్న రాణాను.. అధికారికంగా అరెస్టు చేసింది.రాణాను పాటియాలా హౌస్ కోర్టులో హాజరుపరిచింది. ఈ సమయంలో, ముంబై దాడులలో అతని ప్రమేయానికి సంబంధించిన ఆధారాలను కోర్టులో సమర్పించారు. 26/11 ముంబై దాడులకు సంబంధించి రాణా పంపిన ఈమెయిల్స్ సహా కేసుతో సంబంధం ఉన్న బలమైన ఆధారాలను పాటియాలా హౌస్ కోర్టుకు సమర్పించింది. ఉగ్ర కుట్రను వెలికితీయడానికి కస్టోడియల్ విచారణ చాలా కీలకమని కోర్టుకు తెలిపింది. ఉగ్రవాద దాడులను నిర్వహించడంలో రాణా పాత్రపై అధికారులు మరింత లోతుగా దర్యాప్తు జరపనున్నారు.పాకిస్తాన్‌లో జన్మించిన కెనడియన్ పౌరుడు తహవ్వూర్ హుస్సేన్ రాణా 26/11 ముంబై ఉగ్రవాద దాడుల్లో కీలక నిందితుడు గురువారం(ఏప్రిల్ 10) అమెరికా నుండి రహస్యంగా చార్టర్డ్ బిజినెస్ జెట్‌లో న్యూఢిల్లీకి తీసుకువచ్చారు. మీడియా కథనాల ప్రకారం, ఈ అప్పగింత ఆపరేషన్ గల్ఫ్‌స్ట్రీమ్ %+%550 ఉపయోగించి జరిగింది. ఈ విమానాన్ని వియన్నాకు చెందిన చార్టర్ సర్వీస్ నుండి అద్దెకు తీసుకున్నారు.

ఈ జెట్ బుధవారం స్థానిక కాలమానం ప్రకారం తెల్లవారుజామున 2.15 గంటలకు (భారతీయ కాలమానం ప్రకారం ఉదయం 11.45 గంటలకు) ఫ్లోరిడాలోని మయామి నుండి బయలుదేరింది. అదే రోజు స్థానిక కాలమానం ప్రకారం రాత్రి 7 గంటలకు (భారతీయ కాలమానం ప్రకారం రాత్రి 9.30 గంటలకు) రొమేనియాలోని బుకారెస్ట్‌లో అది ల్యాండ్ అయింది. దాదాపు 11 గంటల పాటు రొమేనియన్ రాజధానిలో నిలిపివేశారు. గల్ఫ్‌స్ట్రీమ్ గురువారం స్థానిక కాలమానం ప్రకారం ఉదయం 6.15 గంటలకు (భారతీయ కాలమానం ప్రకారం ఉదయం 8.45) బుకారెస్ట్ నుండి బయలుదేరి నేరుగా న్యూఢిల్లీకి బయలుదేరింది. అక్కడ గట్టి భద్రత మధ్య ల్యాండ్ అయింది. రాణా ఢిల్లీలో అడుగుపెట్టిన వెంటనే, జాతీయ దర్యాప్తు సంస్థ అతన్ని అధికారికంగా అరెస్టు చేసింది.భారత దర్యాప్తు సంస్థ ఎన్ ఐ ఏ 2011 సంవత్సరంలో తహవ్వూర్ రాణాపై తన చార్జిషీట్ దాఖలు చేసింది. దీని తరువాత, 2019 డిసెంబర్ 4న మొదటిసారిగా, దౌత్య మార్గాల ద్వారా రాణాను అప్పగించాలని భారతదేశం డిమాండ్ చేసింది. జూన్ 10, 2020న రాణాను తాత్కాలికంగా అరెస్టు చేయాలని డిమాండ్ చేయగా, జూన్ 22, 2021న అమెరికా ఫెడరల్ కోర్టులో తహవ్వూర్ రాణాను అప్పగించడంపై విచారణ సందర్భంగా భారతదేశం ఆధారాలను సమర్పించింది.రెండు సంవత్సరాల క్రితం, మే 16, 2023న, కాలిఫోర్నియా జిల్లా కోర్టు అతన్ని అప్పగించాలని ఆదేశించింది. దీని తరువాత, తహవ్వూర్ అమెరికాలోని అనేక కోర్టులలో అప్పీల్ దాఖలు చేశాడు. కానీ అతని పిటిషన్లన్నీ తిరస్కరించారు. రెండు దేశాల మధ్య ఉన్న అప్పగింత ఒప్పందం ప్రకారం అతన్ని భారతదేశానికి పంపవచ్చని కోర్టు తన నిర్ణయంలో పేర్కొంది.

గత సంవత్సరం, రాణాను అప్పగించాలన్న భారతదేశం చేసిన అభ్యర్థనకు అమెరికా ప్రభుత్వం మద్దతు ఇచ్చింది. నవంబర్ 13న, రానా సుప్రీంకోర్టులో రిట్ ఆఫ్ సర్టియోరారీ కోసం పిటిషన్ దాఖలు చేశాడు. కానీ అది తిరస్కరణకు గురైంది. ఫిబ్రవరి 27న, అతను అప్పగించడాన్ని వ్యతిరేకిస్తూ

పిటిషన్ దాఖలు చేశాడు. దీనిని సుప్రీంకోర్టు న్యాయమూర్తి ఎలెనా కగన్ మార్చి 6న తిరస్కరించారు. ఈ తుది నిర్ణయం తర్వాత, రాణాను భారతదేశానికి తీసుకువచ్చారు.తహవ్వూర్ రాణా భారతదేశానికి చేరుకున్న వెంటనే, అతన్ని అరెస్టు చేశారు. ఆ తర్వాత అతన్ని కోర్టులో హాజరుపరిచింది. ఈ సమయంలో, ముంబై దాడులలో అతని ప్రమేయానికి సంబంధించిన ఆధారాలను కోర్టులో సమర్పించారు. రాణా తరపు న్యాయవాది పీయూష్ సచ్‌దేవా కోర్టులో వాదనలు వినిపించారు. కోర్టును 20 రోజుల రిమాండ్ కోరింది. గంటల తరబడి మూసి తలుపుల మధ్య జరిగిన చర్చల తర్వాత, తెల్లవారుజామున 2:10 గంటలకు కోర్టు 18 రోజుల రిమాండ్ మంజూరు చేస్తూ తన నిర్ణయాన్ని ప్రకటించింది. ఆ వెంటనే రాణాను ప్రధాన కార్యాలయానికి తరలించారు

# రజతోత్సవ సభకు 3వేల బస్సులు



**వరంగల్, ఏప్రిల్ 11, పెన్ పవర్:** ఈనెల 27న వరంగల్ సమీపంలోని ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ రజతోత్సవ సభ జరగాల్సి ఉంది. ఈ సభ ద్వారా మరోసారి గులాబి శ్రేణుల్లో ఉత్సాహం తేవాలి చూస్తున్నారు కేసీఆర్. కానీ అది అసాధ్యం అనిపిస్తోంది. సభకు రోజులు దగ్గగరపడినా పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం లేదు. కేవలం బీఆర్ఎస్ హడావిడి మాత్రం కనపడుతోంది. రోజుకి ఒక జిల్లా నేతలతో ఫామ్ హౌస్ లో కేసీఆర్ సమావేశం అవుతున్నారు. పార్టీ సభను విజయవంతం చేయాలని పిలుపునిస్తున్నారు. నేతలు వెళు తున్నారు, వస్తున్నారు, కేసీఆర్ మాటలు వింటున్నారు కానీ.. సభపై ఎవరికీ ఉత్సాహం లేదని మాత్రం తెలుస్తోంది.అధికారంలో ఉన్నప్పుడు బీఆర్ఎస్ సభలకోసం విచ్చలవిడిగా ప్రభుత్వ సొమ్ము ఖర్చు చేసిందని కాంగ్రెస్ తీవ్రంగా విమర్శించింది. బీఆర్ఎస్ ని పొరుగు రాష్ట్రాల్లో విస్తరించేందుకు, అప్పట్లో బస్సు యాత్రలు చేసిన కేసీఆర్.. సీఎం హోదాలో ఆ యాత్రలను చేపట్టారు. ప్రభుత్వ ఖజానా నుంచే సొమ్ము చెల్లించి పార్టీకి సోకులు చేసుకున్నారని తెలుస్తోంది. తాజాగా బీఆర్ఎస్ సభకోసం చేస్తున్న ఖర్చుపై కూడా సోషల్ మీడియాలో సెటైర్లు పడుతున్నాయి. పార్టీ సభ కోసం తెలంగాణ ఆర్టీసీ నుంచి 3 వేల బస్సులకోసం 8 కోట్ల రూపాయలు బీఆర్ఎస్ అడ్వాన్స్ గా ఇచ్చిందనే వార్త సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. ఇదంతా ఎవడబ్బ సొమ్మంటూ కాంగ్రెస్ అనుకూల సోషల్ మీడియా అకౌంట్ల నుంచి కౌంటర్లు పడుతున్నాయి. అధికారంలో ఉన్నప్పుడు దోచుకున్న సొమ్ముని ఇప్పుడిలా విచ్చలవిడిగా ఖర్చు చేస్తున్నారని అంటున్నారు.

పింక్ పార్టీ సభ కోసం 8 కోట్ల రూపాయలతో బస్సులా?

ఏం కష్టం చేసి ఇన్ని కోట్లు సంపాదించిన్రురా పింకీస్?

బీఆర్ఎస్ రజతోత్సవ సభకోసం ఇటీవల వెరైటీ ప్రచారం మొదలు పెట్టారు. కీలక నేతలంతా గోడలపై వాల్ పెయింట్స్ వేస్తూ ప్రచారం మొదలు పెట్టారు. బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కూడా గోడలపై కుంచె పట్టి కేసీఆర్ పేరు రాశారు. దీనిపై సోషల్ మీడియాలో విపరీతమైన ట్రోలింగ్ నడుస్తోంది. దొరల వద్ద తన ఆత్మాభిమానాన్ని ఆర్ఎస్ ప్రవీణ్ తాకట్టు పెట్టారని, ఒక జాతీయ పార్టీకి తెలంగాణ రాష్ట్ర అధినేతగా ఉన్న ఆయన, చివరకు కేసీఆర్ తో చేతులు కలిపి ఆయన భజన చేస్తున్నారని ఎద్దేవా చేశారు నెటిజన్లు.బీఆర్ఎస్ అధికారంలో ఉంటే రజతోత్సవ సభ పెద్ద ఎత్తున జరిగేది. అయితే ఇప్పుడు పార్టీ ప్రతిపక్షంలో ఉంది. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ని దూరం పెట్టిన ప్రజలు, లోక్ సభ ఎన్నికల్లో అసలు పట్టించుకోలేదు. దీంతో ఆ పార్టీకి ప్రజల్లో ఉన్న క్రెడిబిలిటీ ఏంటో స్పష్టమైపోయిందని అంటున్నారు కాంగ్రెస్ నేతలు. రజతోత్సవ సభ అంటూ జనంలోకి వచ్చినా, సభా వేదికపై కేసీఆర్ రెచ్చిపోయినా ఎవరూ నమ్మే పరిస్థితి లేదంటున్నారు. 2023 ఎన్నికల సందర్భంగా కేసీఆర్ సభలకు జనాల్ని పోగు చేశారు, సభలు విజయవంతం అయ్యాయని చెప్పుకున్నారు, కానీ సభలకు వచ్చిన జనం బీఆర్ఎస్ కి మాత్రం ఓట్లు వేయలేదు. సభలకు హాజరైన వారిని చూసి, ఫలానా అభ్యర్థి విజయం ఖాయం అని అక్కడికక్కడే చెప్పేసిన కేసీఆర్, తాను పోటీ చేసిన స్థానంలోనే ఓడిపోవడంతో షాకయ్యారు. చాన్నాళ్లుగా ఆయన ప్రజలకు దూరంగా ఫామ్ హౌస్ లోనే ఉంటున్నారు. అసెంబ్లీకి వచ్చినా మొక్కుబడిగా మాట్లాడి వెళ్లిపోయారు. కనీసం ఈ సభలో అయినా నిజాలు మాట్లాడతారా..? గతంలో చేసిన తప్పుల్ని ఒప్పుకుంటారా..? ప్రజలు తమని ఎందుకు దూరం పెట్టారనే విషయాన్ని పరిగణలోకి తీసుకుంటారా..? వేచి చూడాలి.

# ఇది నా అడ్డా... కేఎల్ రాహుల్ 'కాంతార' సెలబ్రేషన్ వైరల్!

## చిన్నస్వామి స్టేడియంలో ఢిల్లీ విజయం

## కేఎల్ రాహుల్ అజేయంగా 93 పరుగులు

## కాంతార సినిమా స్ఫూర్తితో సంబరాలు

## పాయింట్ల పట్టికలో ఢిల్లీ అగ్రస్థానం



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ లో గత రాత్రి జరిగిన మ్యాచ్ లో కేఎల్ రాహుల్ అద్భుతమైన బ్యాటింగ్‌తో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుపై ఢిల్లీ క్యాపిటల్స్ ఆరు వికెట్ల తేడాతో విజయం సాధించింది. చిన్నస్వామి స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో రాహుల్ బ్యాట్ తో విరుచుకుపడ్డాడు. 93 పరుగులతో అజేయంగా నిలిచి జట్టును గెలిపించాడు. తనకు ఇష్టమైన చిన్నస్వామి మైదానంలో రాహుల్ చెలరేగి ఆడాడు. ఇది నా అడ్డా అనే అర్థం వచ్చేలా కాంతార సినిమాలోని సంజ్ఞతో గెలుపు సంబరాలు చేసుకున్నాడు. తద్వారా ఈ స్టేడియం తన సొంత మైదానమని రాహుల్ గర్వంగా ప్రకటించాడు. 164 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఢిల్లీ క్యాపిటల్స్ ఆదిలోనే కొన్ని వికెట్లు కోల్పోయినా, రాహుల్ తన అద్భుతమైన ఆటతో జట్టును గెలిపించాడు. 53 బంతుల్లో 9 ఫోర్లు, 5 సిక్సర్లతో 93 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. యష్ దయాల్ బౌలింగ్‌లో భారీ సిక్సర్ కొట్టి రాహుల్ విజయాన్ని పూర్తి చేశాడు. అనంతరం రాహుల్ చేసిన సెలబ్రేషన్ అందరి దృష్టిని ఆకర్షించింది.

మ్యాచ్ అనంతరం రాహుల్ మాట్లాడుతూ ఇది తన సొంత మైదానమని, ఇక్కడ ఆడటం తనకు ఎంతో అనుభూతినిస్తుందని చెప్పాడు. మ్యాచ్ తర్వాత తన సెలబ్రేషన్ కు కాంతార సినిమా కూడా ఓ స్ఫూర్తి అని తెలిపాడు. పిచ్ కొంచెం కష్టంగా ఉన్నప్పటికీ, వికెట్ల వెనుక 20 ఓవర్లు ఉండటం వల్ల పిచ్ ఎలా స్పందిస్తుందో తనకు అర్థమైందని రాహుల్ చెప్పాడు. మంచి ప్రారంభం లభిస్తే భారీ ఇన్నింగ్స్ సాధ్యమే అనుకున్నానని తెలిపాడు. కాగా, ఢిల్లీ క్యాపిటల్స్ ఈ టోర్నమెంట్‌లో ఓటమి లేకుండా పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో ఉంది.

# కెప్టెన్‌గా తన రికార్డును తానే బద్దలు కొట్టనున్న ధోనీ

## మోచేతికి గాయం కారణంగా టోర్నీకి దూరమైన చెన్నై కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్

## అతడి స్థానంలో జట్టును నడిపించనున్న ధోనీ

## ఐపీఎల్‌లో అత్యధిక వయసు కలిగిన కెప్టెన్‌గా ఘనత



**హైదరాబాద్ పెన్ పవర్:** చెన్నై సూపర్ కింగ్స్ ఆటగాడు ఎంఎస్ ధోనీ నేడు మరో రికార్డును తన పేరున రాసుకోనున్నాడు. మోచేయి గాయంతో ఐపీఎల్ మిగతా మ్యాచ్‌లకు సీఎస్కే కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ దూరమయ్యాడు. దీంతో మిగిలిన మ్యాచ్‌లకు ధోనీ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. నేడు కోల్‌కతా నైట్ రైడర్స్‌తో జరగనున్న మ్యాచ్‌కు ధోనీ స్కిప్పర్‌గా వ్యవహరిస్తాడని కోచ్ స్టీఫెన్ ఫ్లెమింగ్ ధ్రువీకరించాడు. రుతురాజ్ జట్టుకు దూరం కావడం చెన్నైకి పెద్ద ఎదురు దెబ్బే. ఇప్పటికే ఆ జట్టు 5 మ్యాచుల్లో నాలుగింటిలో ఓడింది. పాయింట్ల పట్టికలో ప్రస్తుతం 9వ స్థానంలో నిలిచింది. గువాహటిలో గత నెల 30న రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో గైక్వాడ్ గాయపడ్డాడు. గైక్వాడ్ మోచేతిలో చిన్న ఫ్రాక్చర్ ఉన్నట్టు ఫ్లెమింగ్ తెలిపాడు. మిగతా మ్యాచుల్లో ఆడేందుకు గైక్వాడ్ ప్రయత్నించినా దురదృష్టవశాత్తు వీలు కాలేదన్నాడు. ఇప్పటి వరకైతే అతడు టోర్నీకి దూరమైనట్టేనని పేర్కొన్నాడు. కాబట్టి మిగతా మ్యాచ్‌లకు ధోనీ సారథ్యం వహిస్తాడని చెప్పాడు. నేటి మ్యాచ్‌కు ధోనీ సారథ్యం వహిస్తే అతడి ఖాతాలో మరో రికార్డు వచ్చి చేరుతుంది. ఐపీఎల్‌లో అత్యంత పెద్ద వయస్కుడైన కెప్టెన్‌గా రికార్డులకెక్కుతాడు. ధోనీ వయసు నేటికి 43 సంవత్సరాల 278 రోజులు. 2023లో గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన ఫైనల్ మ్యాచ్‌కు ధోనీ 41 సంవత్సరాల 325 రోజుల వయసులో కెప్టెన్‌గా వ్యవహరించాడు. ఇప్పటి వరకు ఇదే రికార్డు కాగా, ఇప్పుడు 43 ఏళ్ల వయసులో జట్టుకు సారథ్యం వహిస్తున్న తొలి కెప్టెన్‌గా రికార్డును సొంతం చేసుకోబోతున్నాడు.

# సెంచరీ కొట్టినా.. ధోనీతో మాట్లాడలేకపోయా: ప్రియాంశ్ ఆర్య



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ లో ఆడిన నాలుగో మ్యాచ్‌లోనే సెంచరీ బాదేసీ అందరి దృష్టిని ఆకర్షించాడు యువ బ్యాటర్ ప్రియాంశ్ ఆర్య ఇటీవల చెన్నైతో జరిగిన మ్యాచ్‌లో ఈ పంజాబ్ ఆటగాడు శతకంతో పరుగుల మోత మోగించిన సంగతి తెలిసిందే. అయితే, ఆ మ్యాచ్ తర్వాత ధోనీ తో మాట్లాడాలని అనుకున్నప్పటికీ.. తనకు ఆ అవకాశం దొరకలేదని చెప్పాడు. అదొక్కటే తనను బాధిస్తోందని అన్నాడు. "ధోనీ లాంటి గొప్ప ఆటగాళ్లపై ఆడే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నా. ఇలాంటి అవకాశం చాలా కొద్ది మందికి మాత్రమే వస్తుంది. వికెట్ల వెనుక ధోనీ సర్ ఉన్నప్పుడు ఒత్తిడి సహజమే. ఇక, అశ్విన్ లాంటి లెజండరీ బౌలర్లను ఎదుర్కొన్నప్పుడు టెన్షన్ ఉంటుంది. అలాంటి పరిస్థితుల్లో సెంచరీ సాధించడం చాలా ఆనందంగా ఉంది. మ్యాచ్ తర్వాత ధోనీ సర్‌ని కలిసి మాట్లాడాలనుకున్నా. కానీ, నేను ఇంటర్వ్యూ ముగించుకునేసరికి ఆయన వెళ్లిపోయారు. ఆయనతో మాట్లాడలేకపోయా" అని ప్రియాంశ్ ఆర్య చెప్పాడు. ఈ సందర్భంగా పంజాబ్ కోచ్ రికీ పాంటింగ్, కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ గురించి మాట్లాడుతూ.. "చెన్నైతో మ్యాచ్ కంటే ముందు రాజస్థాన్‌తో ఆడుతున్నప్పుడు తొలి బంతికే ఔట్ అయ్యా. దానికి చాలా బాధపడ్డా. కానీ పాంటింగ్ సర్, అయ్యర్ దాని గురించి ఒక్కసారి కూడా విమర్శించలేదు. బ్యాటింగ్ ఎలా మెరుగుపర్చుకోవాలో చెప్పి నాలో స్ఫూర్తి నింపారు" అని తెలిపాడు. ఏప్రిల్ 8న జరిగిన మ్యాచ్‌లో ఈ పంజాబ్ యువ ఓపెనర్.. చెన్నై బౌలర్లకు చుక్కలు చూపించాడు. ఎనిమిది ఓవర్లలోనే ఐదు వికెట్లు పడిపోయినా.. ఏ మాత్రం భయపడకుండా క్రీజులో పాతుకుపోయాడు. కేవలం 39 బంతుల్లోనే శతకం సాధించి.. జట్టుకు అనూహ్య విజయాన్ని అందించాడు. దీంతో అతడి పేరు నెట్టింట మార్మోగింది.

# ఎటూ తేల్చుకోలేకపోతున్న ఐశ్వర్య



అలియా భట్ అద్భుతమైన లుక్స్

సక్సెస్, ఫెయిల్యూర్ రెండూ ఆర్టిస్టులకు నిద్ర పట్టనీయవు. ఒకవేళ సక్సెస్ వస్తే ఆ సక్సెస్ ను ఎలా నిలుపుకోవాలా అని ఆలోచిస్తూ తర్వాతి సినిమాల విషయంలో జాగ్రత్తలు తీసుకుంటూ ఉంటారు. అదే ఫ్లాప్ అయితే తర్వాతి సినిమా అయినా ఇంకా బెటర్ గా ఉండాలని ఆ కోణంలో జాగ్రత్తలు తీసుకుంటూ ఉంటారు. అందుకే ఆర్టిస్టుని హిట్టూ, ఫ్లాపూ ఊపరాడనీయకుండా చేస్తాయంటారు. ఇప్పుడు తెలుగమ్మాయి ఐశ్వర్యా రాజేష్ కూడా అలాంటి పరిస్థితే ఎదుర్కొంటుంది. ఐశ్వర్యా రాజేష్ పేరుకే తెలుగమ్మాయి కానీ అమ్మడు తమిళంలోనే బాగా పాపులరైంది. తమిళంలో ఐశ్వర్య రాజేష్ ఎన్నో సినిమాలు చేసింది. వెంకటేష్ హీరోగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కిన బ్లాక్ బస్టర్ మూవీ సంక్రాంతికి వస్తున్నాంతో ఐశ్వర్యా రాజేష్ ఈ ఏడాది మంచి హిట్ అందుకున్న విషయం తెలిసిందే. ఆ సినిమాలో భాగ్యం పాత్రలో ఐశ్వర్యా రాజేష్ నటనకు అందరూ ఫిదా అయ్యారు. వెంకటేష్ తో పోటీ పడి మరీ ఐశ్వర్య ఆ సినిమాలో నటించింది. అయితే సంక్రాంతికి వస్తున్నాం సినిమా బ్లాక్ బస్టర్ అవడంతో పాటూ అమ్మడి పాత్రకు కూడా మంచి ప్రశంసలు రావడంతో ఐశ్వర్యకు వరుస ఆఫర్లు వస్తాయని, ఆమె కూడా వరుస పెట్టి సినిమాలు చేస్తుందని అందరూ అనుకున్నారు. కానీ ఇప్పటివరకు ఐశ్వర్య తన నెక్ట్స్ తెలుగు సినిమాను ఇంకా అనౌన్స్ చేయలేదు. సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో అందుకున్న సక్సెస్ ను కంటిన్యూ చేయాలని ఐశ్వర్యా రాజేష్ ఎంతో జాగ్రత్తగా ఉంటూ తర్వాతి సినిమాల ఎంపికలో ఎన్నో జాగ్రత్తలు తీసుకుంటూ ఎటూ తేల్చుకోలేకపోతుంది. కాస్త లేటైనా సరే మంచి కథ వచ్చే వరకు సినిమాను ఒప్పుకోకూడదని డిసైడింది ఐశ్వర్యా. ఆల్రెడీ రెండు స్క్రిప్ట్స్ ను పూర్తి చేసిన ఐశ్వర్య ఈ ఏడాది తర్వాత వాటిని అనౌన్స్ చేసే ఛాన్సుంది. తమిళంలో కరుప్పర్ నగరం, మోహన్ దాస్ మరియు తీయావర్ కులైగల్ నడుంగ సినిమాలకు కమిట్ అయిన ఐశ్వర్యా ఆల్రెడీ షూటింగ్ లో ఉన్న కన్నడ సినిమా ఉత్తరాకాండలో కూడా నటిస్తోంది.





శ్రీలీల ఎప్పుడూ నెయిల్స్ చీర లుక్స్

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com